వాసిలి
గత నాగరికతల పై వెలుగులు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 60 పేజీలు : 10+4 వెల : 6.50



కేజ్రీవాల్ చెప్తే బిఆర్‌ఎస్‌కు రూ. 75 కోట్లు ఇచ్చా: సుఖేష్ 2లో
మెట్లబావి దుర్ఘటనలో 36కు చేరిన మృతులు 5లో


# ఇక చైర్మన్, సభ్యులపై విచారణ




● 'లీకేజ' కేసులో సిట్ సంచలన నిర్ణయం ● తొలుత లింగారెడ్డి, ఆయన పిఎ రమేష్‌కు నోటీసులు ● పిఎస్‌సి చైర్మన్, కార్యదర్శి సహా మరికొందరికి తాఖీదులు ● ముగిసిన షమీం, రమేష్, సురేష్‌ల మూడోరోజు కస్టడీ ● నిందితుల పెన్‌డ్రైవ్‌లో 15 ప్రశ్న పత్రాలు

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో శుక్రవారం నాడు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ స్కాంలో ఇప్పటి వరకు టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగులతో పాటు బయటి వ్యక్తులను అరెస్టు చేయడంతో పాటు వారిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్న సిట్ ఈ సందర్భంగా వెలుగు చూస్తున్న సంచలన విషయాల నేపథ్యంలో టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్ సహా ఏడుగురు సభ్యులను విచారించేందుకు నిర్ణయించింది. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ప్రశ్నా పత్రం లీకేజిలో అరెస్టయిన టిఎస్‌పిఎస్‌సి డాటా ఎంట్రీ ఆపరేటర్ రమేష్ కమిషన్ బోర్డు సభ్యుడు లింగారెడ్డికి పిఏ కూడా కావడంతో మొదటగా ఆయనకు సిట్ తాఖీదులు జారీ చేసింది. లింగారెడ్డితో పాటు ఛైర్మన్, కార్యదర్శి సహా ఇతర సభ్యులకు కూడా సిట్ తాఖీ దులు ఇవ్వడం సంచలనం రేపింది. ఈ స్కాంలో అందరి వాంగ్మూలం నమోదు చేయాలని నిర్ణయించిన సిట్ శనివారం నుంచి ఈ ప్రక్రియ నిర్వహించనుంది. మరో వైపు ఈ కేసులో కీలక నిందితులుగా వున్న టిఎస్‌పిఎస్‌సి సెక్షన్ ఆఫీసర్ షమీం, డాటా ఎంట్రీ ఆపరేటర్ రమేష్, మాజీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సురేష్‌ల మూడవ రోజు కస్టడీ శుక్రవారం సాయంత్రం ముగిసింది. వీరి విచారణ సందర్భంగా సిట్ అధికారులు పేపర్ లీక్ స్కాంకు సంబంధించి మరిన్ని వివరాలు వెలికితీశారు. ఈ ము గ్గురి పెన్ డ్రైవ్‌లో ఏకంగా 15 ప్రశ్నా పత్రాలు వుండడం సిట్ అధికారులు గమనించి వాటిని జప్తు చేశారు. లక్షలాది మంది నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిన టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో తవ్వుతున్నకొద్దీ అక్రమాలు వెలుగు చూస్తూనే వున్నాయి. మొదట ఈ స్కాంలో బోర్డు కార్యదర్శి అనితా రామచంద్రన్ పిఎ ప్రవీణ్, సిస్టం అడ్మినిస్ట్రేటర్‌గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్, మహబూబ్‌నగర్ జిల్లాలో గురుకుల పాఠశాలలో హిందీ టీచర్ రేణుక, డిఆర్‌డిఎలో ఉద్యోగిగా వున్న ఆమె భర్త డాక్యా నాయక్ వారి బంధువులు ఐదుగురు నిందితులుగా తేలగా ఆ తరువాత వరుసగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పేపర్ లీక్‌లో నిందితులుగా తేలిన టిఎస్ పిఎస్‌సి సెక్షన్ ఆఫీసర్ ≫2


శుక్రవారం భద్రాద్రిలో రామయ్యకు పుష్కరపట్టాభిషేకం నిర్వహిస్తున్న అర్చక స్వాములు

## జగత్కల్యాణ కారకునికి పుష్కర పట్టాభిషేకం

### పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్ తమిళిసై, మంత్రి సత్యవతి రాథోడ్

3లో



## సిసోడియాకు బెయిలు తిరస్కృతి

### లిక్కర్ కుంభకోణం కేసు

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు రౌస్ అవెన్యూ కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. నెల రోజుల క్రితం ఇడి సిసోడియాను మనీ లాండరింగ్ చట్టం కింద అరెస్టు చేయడం తెలిసిందే. ఇదే సమయంలో సిబిఐకూడా సిసోడియాపై అభియోగాలు మోపడం విదితమే. తన అరెస్టును వ్యతిరేకించిన సిసోడియా ఇదే సమయంలో తనకు బెయిలు మంజూరు చేయాలని రౌస్ అవెన్యూ కోర్టులో పదిహేను రోజుల క్రితమే ఆయన పిటిషన్ దాఖలు చేసుకోగా దీనిపై శుక్రవారం విచారణ జరిగింది. ఈ ≫2

## ఎంసెట్ ఇంజనీరింగ్ పరీక్ష తేదీల్లో మార్పులు

### మే 12 నుంచి 14 వరకు నిర్వహణ

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న ఎంసెట్-2023 పరీక్షల్లో మార్పులు జరిగాయి. మే 7 నుంచి 9 వరకు జరగాల్సిన ఇంజ నీరింగ్ పరీక్షల తేదీలను మార్చుతూ తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్ణయం తీసుకుంది. ఇంజనీరింగ్ పరీక్షలను మే 7 నుంచి 9 వరకు కాకుండా.. మే 12 నుంచి 14 వరకు నిర్వహించనున్నారు. మొదట జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఎంసెట్-2023 పరీక్షల్లో ఇంజనీరింగ్ పరీక్షలను మే 7 నుంచి 9 వరకు.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదిల్లో నిర్వహించనున్నట్టు ≫2

## ఒక్కరోజులో 3095 కరోనా కేసులు

### ఐదుగురు మృతి

**న్యూఢిల్లీ, మార్చి 31:** భారత్‌లో కరోనా కొత్త కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన పది రోజులుగా వెయ్యి నుంచి ప్రారంభం అయిన కొత్తకేసులు గడచిన 24 గంటల్లో 3095కి పెరిగాయి. దేశవ్యాప్త కరోనా మరణాలు కూడా 5,30,867కి పెరిగాయి. తాజాగా ఐదుగురు చనిపోయారు. గోవా, గుజరాత్‌లలో ఒక్కొక్కరు, ముగ్గురు కేరళలోను చనిపోయినట్లుకేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. భారత్‌లో ప్రస్తుతం క్రియాశీల కేసులు 15, 208కి పెరిగాయి.రోజువారి పాజి ≫2


శుక్రవారం సంగారెడ్డి బిజెపి కార్యాలయం ప్రారంభం సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి చీఫ్ సంజయ్, లక్ష్మణ్ తదితరులు

## దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బిజెపి కార్యాలయాలు

### తెలంగాణలో 5, ఎపిలో 2 వర్చువల్‌గా ప్రారంభించిన జెపి నడ్డా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి31:** భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ అని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి జిల్లాలో బిజెపి కార్యాలయాలు నిర్మిస్తున్నామని చెప్పారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో బిజెపి పార్టీ కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 108 బిజెపి కార్యాలయాల నిర్మాణం జరుగుతోందని నడ్డా తెలిపారు. రాష్ట్రాల్లో సంస్థాగతంగా పార్టీని విస్తరింప జేస్తున్నామని, దేశంలో ఇప్పటి వరకు 500 బిజెపి కార్యాలయాలు నిర్మించామని తెలిపారు. ఇది కార్యాలయాలు కాదు, సంస్కార్ కేంద్రాలని నడ్డా పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఐదు బిజెపి జిల్లా కార్యాలయాలను ప్రారంభించినట్లు తెలిపారు. పటిష్టమైన సిద్ధాంతాలను కలిగిన పార్టీ బిజెపి అని నడ్డా తెలిపారు. దేశం మొత్తంలో పటిష్టమైన క్యాడర్ కలిగి ఉన్న పార్టీ బిజెపి అని చెప్పారు. 18 కోట్ల సభ్యత్వం కలిగి ఉండటమే కాదు, 973 జిల్లా కమిటీలతో పనిచేస్తున్న పార్టీ బిజెపి అని వ్యాఖ్యానించారు. దేశం మొత్తం కూడా ≫2

## బిఆర్‌ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు?

### ప్రజలే నిర్ణయిస్తారన్న జానారెడ్డి

### అధిష్ఠానం నిర్ణయిస్తేనే జరుగుతుందని వెల్లడి



**హైదరాబాద్, మార్చి 31 ప్రభాతవార్త:** బిజెపిని ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలతో కలిసి పని చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కె.జానారెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు బిజెపికి వ్యతిరేకంగా 17 రాజకీయ పార్టీలు కాంగ్రెస్‌తో కలిసి పోరాటం చేస్తున్నాయని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై వేటును బిఆర్‌ఎస్‌తో పాటు అన్ని పార్టీలు వ్యతిరేకించాయని, ఈ అంశాన్ని స్వాగతిస్తున్నానని తెలిపారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

అసెంబ్లీ ఎన్నికలసమయంలో బిఆర్‌ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు అనేది ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలే నిర్ణయిస్తారని జోస్యం చెప్పారు. పొత్తుల విషయంలో అధిష్టానం నిర్ణయం మేరకు ఉంటుందని, అధిష్టానం నిర్ణయమే మాకు శిరోధార్యం అన్నారు. దేశంలో పెట్టుబడిదారులకు బిజెపి కొమ్ముకాస్తుందని, అదానీ కంపెనీలలో పెట్టుబడి పెట్టిన వారు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారని మాజీ మంత్రి జానారెడ్డి మండిపడ్డారు. పార్లమెంటులో జరుగుతున్న వ్యవహారంతో దేశం అట్టుడుకుతుందన్నారు. అదానీ, మోడీ సంబంధాలపై రాహుల్ గాంధీ నిలదీశారన్నారు. రాహుల్‌ను ప్రశ్నించకుండా ఉండేందుకు గొంతు నొక్కుతున్నారన్నారు. అదానీ వ్యవహారం బయటపడొద్దని రాహుల్‌ను పార్లమెంటు నుంచి బయటకు పంపించారన్నారు. అక్రమాలకు, అప్రజాస్వామిక విధానాలకు, మోడీ ఆరాచకాలకు వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతున్నారన్నారు.

మోడీ అధికార యంత్రాంగాన్ని వాడుకుని రాజకీయ కక్ష సాధింపులకు దిగుతున్నారన్నారు. ప్రజలు గొంతు విప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. దేశ వ్యాప్తంగా మోడి పరిపాలనకు వ్యతిరేకంగా 17 పార్టీలు ఆందోళన చేస్తున్నాయన్నారు. బిజెపి వ్యతిరేక పార్టీలు అన్ని కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు.

ప్రజాస్వామ్య విలువలు కాపాడింది, కాపాడేది కాంగ్రెస్ మాత్రమే అన్నారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించి ఉంటే దేశంలో ఇన్ని పార్టీలు ఉండేవా అన్నారు.

అధికారం కోసం బిజెపి అరాచకం సృష్టిస్తుందన్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చే పార్టీలలో చీలక తెచ్చే కుట్ర చేస్తుందన్నారు.

అదానీ కుంభకోణంపై ప్రశ్నించి తరువాత సూరత్ కోర్టులో వేగంగా కేసు విచారణ ప్రారంభమైందన్నారు. దేశంలో ఏ కోర్టులో కూడా ఇంత వేగంగా శిక్ష ఖరారు కాలేదన్నారు. హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు 30 రోజులు సమయం ఇచ్చినా, ఇంత వేగంగా ఎందుకు అనర్హత వేటు వేసారని ప్రశ్నించారు.

రాహుల్‌ను అవమానించాలనే అనర్హత వేటు వేశారన్నారు. లలిత్ మోడి, నీరవ్ మోడిలు అగ్రకులాల వారేనని, ఓబిసిల మీద దండయాత్ర అని అసత్యప్రచారం చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీని దేశద్రోహి అనడం తగునా? దీనిని మోడీ ఖండించారా అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే బిజెపికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు.



## రాష్ట్రమంతా భానుడి భగభగలు

### ఏడు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి31:** రాష్ట్రంలో 4 రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదై ఎండలు మండిపోనున్నాయి. శుక్రవారంతో పాటు వచ్చే నెల మూడో తేదీ వరకు వివిధ జిల్లాల్లో ఎండలు మండనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. సోమవారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో భానుడి భగభగలకు జనాలు విలవిలలాడిపోతున్నారు. కొన్ని జిల్లాల్లో సాధారణం కంటే రెండు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్, కుమ్రం భీం అసిఫాబాద్, మంచిర్యాల, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎండలు మండిపోయే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు ఏడు జిల్లాల ప్రజలు,అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ఈ జిల్లాలకు అరెంజ్ అలర్డ్ జారీ చేసింది. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అయితే ఈ ఏడు జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరోసారి సూచించింది. గురువారం కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలో రాష్ట్రంలోనే గరిష్టంగా 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, సిద్దిపేట,నల్లగొండ,జగిత్యాల,ఆదిలాబాద్,మహబూబ్‌నగర్, గద్వాల, వికారాబాద్, యాదాద్రి,ఆసిఫాబాద్,జనగాం,రంగారెడ్డి జిల్లాల్లో 40 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

**ఏ రంగుకు.... ఏ హెచ్చరిక?**

ఉష్ణోగ్రతలు 35.9 డిగ్రీలు దాటితే వాతావరణ శాఖ మూడు రకాల అలర్ట్‌లను జారీ చేస్తుంది. ప్రజలు,అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండేందుకు ఈ సూచనలను ప్రసార మాధ్యమాలద్వారా ప్రచారం చేస్తుంది. నగరాలు,పట్టణాల్లో ఉండే డిజిటల్ బోర్డులపైనా ప్రదర్శిస్తుంది. 36 నుంచి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంటే ఎల్లో అలర్ట్(పరిశీలన),41 నుంచి 45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు పెరిగితే అరెంజ్ అలర్ట్(అప్రమత్తం), 45 డిగ్రీల పైన నమోదైతే రెడ్ అలర్ట్(హెచ్చరిక)లను వాతావరణశాఖ జారీ చేస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరెంజ్ రంగు హెచ్చరికల స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అందుకే.. ఆరు బయట పని చేసే వారు,ప్రయాణాలు చేసే వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండనున్న దృష్ట్యా నీడలో ఉంటే మేలు అని వాతావరణ శాఖ సూచించింది.


దేశపతి శ్రీనివాస్


ఎవిఎన్ రెడ్డి


నవీన్ కుమార్


వెంకట్రాంరెడ్డి

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలు నలుగురు ప్రమాణం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి31:** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన దేశపతి శ్రీనివాస్, కుర్మయ్యగారి నవీన్‌కుమార్, చల్లా వెంకట్రాంరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం ఉదయం శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన ఛాంబర్‌లో నూతన ఎమ్మెల్సీలతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాశ్, మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీ కవిత,పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు హాజరయ్యారు. కొత్త ఎమ్మెల్సీలను అభినందించారు. అంతకు ముందు టీచర్ల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన బిజెపి నేత ఏవిఎన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో మండలి ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నేతలు మర్రి శశిధర్‌రెడ్డి, రామచంద్రరావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు. కొత్త ఎమ్మెల్సీలందరికీ అసెంబ్లీ, మండలి రూల్స్ బుక్స్‌ను, రాజ్యాంగ ప్రతులను అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు అందజేశారు.

## కేజ్రీవాల్‌కు గుజరాత్ హైకోర్టు జరిమానా

### ప్రధాని మోడీ విద్యార్హతలు అడిగిన కేసు



**అహ్మదాబాద్,మార్చి 31:** ప్రధాని నరేంద్రమోడీ విద్యార్హతలను బహిర్గతం చేయాలన్న కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదురైంది. ఈ అంశంలో గుజరాత్ హైకోర్టు శుక్రవారం తీర్పు వెల్లడించింది. ప్రధాని డిగ్రీ పత్రాలను ప్రధానమంత్రి కార్యాలయం(పిఎంఒ) చూపించాల్సిన అవసరంలేదని తేల్చి చెప్పింది. ఏడేళ్ల క్రితం కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు కొట్టివేసింది. కేజ్రీవాల్‌కు రూ.25 వేల జరిమానా విధించింది.

ప్రధాని మోడీ విద్యార్హతలపై ఆరోపణలు చేస్తున్న కేజ్రీవాల్..ఆయన డిగ్రీ, పిజి సర్టిఫికెట్ల కోసం 2016లో సమాచార హక్కు చట్టం కింద కేంద్ర సమాచార కమిషన్‌కు దరఖాస్తు చేశారు. ఆ దరఖాస్తును పరిశీలించిన సిఐసి..మోడీ డిగ్రీ, పిజి పత్రాలను చూపించాలంటూ పిఎంఒ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్(పిఐఒ), గుజరాత్, ఢిల్లీ యూనివర్సిటీల పిఐఒలను ≫2



శుక్రవారం న్యూఢిల్లీలోని 'అమృత్ ఉద్యాన్'లో స్వయం సహాయక బృందాల వారితో మాట్లాడుతున్న రాష్ట్రపతి ముర్ము

# కేజ్రీవాల్ చెప్తే బిఆర్ఎస్‌కు రూ.75కోట్లు ఇచ్చా

## తీహార్ జైల్లో ఉన్న సుఖేశ్ చంద్రశేఖర్ సంచలన లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి31:** మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్న సుఖేశ్ చంద్రశేఖర్ సంచలన లేఖ విడుదల చేశారు. బిఆర్ఎస్,ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీ వాల్‌పై బాంబు పేల్చాడు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ చెబితే 2020లో బిఆర్ఎస్ ఆఫీస్‌లో రూ.75 కోట్లు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఆపరేషన్ కోడ్ వర్డ్ 15 కిలోల నెయ్యి అని సుశేశ్ చంద్రశేఖర్ తెలిపారు. రూ.15 కోట్లచొప్పున ఐదుసార్లు బిఆర్ఎస్ నేతలకు రూ. 75 కోట్లు ఇచ్చినట్లు ఓ లేఖలో వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తికే ఈమొత్తాన్ని అందజేశానన్నాడు. కేజ్రీవాల్‌తో జరిపిన వాట్సాప్,టెలీగ్రాఫ్ చాట్‌లు 700 పేజీలు తన వద్ద ఉన్నాయని చెప్పారు.కేజ్రీవాల్ అవినీతి అక్రమాలు అన్నీ బయటపెడతానని సుఖేశ్ అన్నారు.

సిబిఐ,ఈడీ కేసుల నుంచి విముక్తి కలిగిస్తామంటూ పలువురి వ్యాపారవేత్తల్ని మోసం చేసిన కేసులో సుఖేశ్ చంద్రశేఖర్ తీహార్ జైలులో ఉన్నాడు. కేజ్రీవాల్,బిఆర్ఎస్‌పై ఆరోపణలతో కూడిన లేఖను తన లాయర్ అనంత్ మాలిక్‌ద్వారా సుఖేశ్ బయట పెట్టాడు. బిఆర్ఎస్ కార్యాలయం లోపల పార్క్ చేసిన రేంజ్ రోవర్‌లో ఉన్న 'ఏపీ' అనే వ్యక్తికి రూ.75 కోట్లు అందించినట్లు లేఖలో పేర్కొన్నాడు. 'ఏపీ' కూర్చున రేంజ్ రోవర్ కారు నెంబర్ 6060గా లేఖలో పేర్కొనాడు. కేజ్రీవాల్ చెబితే 2020లో హైదరాబాద్ బిఆర్ఎస్ ఆఫీస్ వద్దకు తాను వచ్చినట్లు సుఖేశ్ చంద్రశేఖర్ వెల్లడించారు. కేజ్రీవాల్, సత్యేంద్రజైన్ చెప్పినట్లు ఏపీ అనే వ్యక్తికి డబ్బులు ఇచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో రేంజ్ రోవర్ కారులో ఏపీ అనే వ్యక్తికి రూ.15 కోట్లు ఇచ్చినట్లు సుఖేశ్ లేఖలో పేర్కొన్నాడు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సుఖేశ్ చంద్రశేఖర్ రాసిన లేఖ కలకలం రేపుతోంది. కేజ్రీవాల్‌ను త్వరలో తీహార్ క్లబ్‌కు ఆహ్వానిస్తానంటూ ఇటీవల కోర్టులో హాజరైనప్పుడు సుఖేశ్ చంద్రశేఖర్ విలేకరులతో చెప్పాడు. సుఖేశ్ చంద్రశేఖర్ లేఖ రాజధాని ఢిల్లీతో పాటు తెలంగాణలో సంచలనం రేపుతోంది.

రూ.200 కోట్ల హవాలా కేసులో సుఖేశ్ చంద్రశేఖర్ నిందితుడు. వందల కోట్ల రూపాయల మోసాలకు పాల్పడి జైలు ఊసలు లెక్కిస్తున్నాడు. జైలు బయట ఎంత విలాసవంతంగా బతికాడో... జైల్లో కూడా అదే అనుసరించాడు. అకస్మాత్తుగా అతడి జైలు గదిని తనిఖీ చేసిన అధికారులు అక్కడ దొరికిన ఖరీదైన వస్తువులను చూసి విస్మయానికి గురయ్యారు. ఎందుకంటే అతడు వాడే బ్రాండెడ్ గుస్సీ చెప్పుల విలువ రూ.లక్షన్నర కాగా, అతడి 3 జీన్స్ ప్లాంట్ల విలువ రూ.80వేలు.

# ఇక చైర్మన్, సభ్యులపై విచారణ

≫ షమీం, డాటా ఎంట్రీ ఆపరేటర్ రమేష్, మాజీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సురేష్‌లను అరెస్టు చేశారు. (ఈ ముగ్గురు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రాసి మంచి మార్కులు సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించారు) అనంతరం మరో ముగ్గురు ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం లీక్‌లో పట్టుబడ్డారు.

ఇలా ఇప్పటి వరకు ఈ స్కాంలో 15 మంది అరెస్టవగా పట్టుబడ్డ నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్న క్రమంలో నిత్యం ఏదో ఒక సంచలన విషయం వెలుగు చూడసాగింది. ఇవన్నీ టిఎస్‌పిఎస్‌సిలో వున్న లోపాలు, బోర్డు సభ్యులు, ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్లేనని ఈ కేసును విచారిస్తున్న సిట్ తేల్చింది. ఇదే సమయంలో వారం రోజుల క్రితం గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ప్రశ్నా పత్రం లీకేజి కేసులో అరెస్టయిన డాటా ఎంట్రీ ఆపరేటర్ రమేష్ (ఇతను అవుట్ సోర్సింగ్ ఉద్యోగి) అరెస్టు మరింత సంచలనం రేపింది. ఇతను అవుట్ సోర్సింగ్ ఉద్యోగి కాకుండా బోర్డు సభ్యుడు లింగారెడ్డికి పిఎగా కూడా వుండడం గమనార్హం. ఇలా టి ఎస్‌పిఎస్‌సి స్కాంను విచారిస్తున్న సిట్ అధికారులకు బోర్డులో వున్న వ్యవస్థాపరమైన లోపాలు, వైఫల్యాలు వెలుగు చూశాయి. కటు దిట్టంగా నిర్వహించాల్సిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు, పరీక్షల కోసం తయారు చేసే ప్రశ్నా పత్రాలకు భద్రత లేకపోవడం వంటి పరిణామాలు ప్రభుత్వానికి మచ్చతెచ్చేలా వుండడంతో బోర్డు చైర్మన్ జనార్ధన్ రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్ సహా ఏడుగురు సభ్యులను విచారించాలని సిట్ నిర్ణయించింది. ఇందులో మొదట బోర్డు సభ్యుడు లింగారెడ్డికి తాఖీదులు జారీ చేసింది. లింగారెడ్డి వద్ద పిఎగా వున్న రమేష్ గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష ప్రశ్నా పత్రం స్కాంలో అరెస్టవడం తెలిసిందే.

రాజశేఖర్ నుంచి ఇతను ప్రశ్నా పత్రాన్ని ఖరీదు చేసి దాన్ని బాగా చదివి మంచి మార్కులు సాధించడంతో పాటు మెయిన్స్‌కు అర్హత సాధించాడు. బోర్డులో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా వున్న వ్యక్తి బోర్డు సభ్యుడి వద్ద పిఎగా ఎలా వున్నాడనే దానిపై సిట్ అధికారులు ఆరా తీస్తున్నారు. ఇలా వుండడం నిబంధనలకు విరుద్ధం కాకపోయినా వ్యక్తిగతంగా మంచి నడవడిక కలిగిన వ్యక్తులకు బదులు ఇలాంటి వ్యక్తిని ఎలా నియమించుకున్నారనే దానిపై సిట్ అధికారులు ఆరా తీయసాగారు. ఇక బోర్డు నిర్వహించే అన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాల తయారీ, వాటి భద్రత అంతా చైర్మన్ చూడాల్సి వుంది. ఇదే సమయంలో బోర్డు కార్యదర్శిగా వున్న అధికారి పరీక్షల నిర్వహణ చూడాల్సి వుంది. వీటి నిర్వహణ సవ్యంగా లేదని సిట్ విచారణలో తేలింది. దీంతో చైర్మన్ జనార్ధన్ రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్‌లను విచారించాలని సిట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా వీరిద్దరికి సిట్ తాఖీదులు జారీ చేసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగ నియామక పరీక్షల్లో సభ్యుల సలహాలు, సూచనలు ఎలా వుంటాయి, ప్రశ్నా పత్రాల తయారీ, వాటిని భద్రపరిచేందుకు కమిషన్ తీసుకునే చర్యలు ఏ విధంగా వుంటాయి, ప్రశ్నా పత్రాలు ఎవరు తయారు చేస్తారు, పరీక్షల నిర్వహణ ఎలా వుంటుంది, ప్రశ్నా పత్రాలను ఎక్కడ భద్రపరుస్తారు. ఎవరి ఆధీనంలో ఇవి వుంటాయి అనే అంశాలపై సిట్ అధికారులు ఇప్పటికే బోర్డు చైర్మన్ జనార్ధన్ రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్‌ల నుంచి వివరాలు సేకరించారు.

ఇదే సమయంలో ఈ స్కాంలో టిఎస్‌పిఎస్‌సి పరిపాలనా విభాగం సహాయ కార్యదర్శి సత్యనారాయణ, కాన్ఫిడెన్షియల్ సెక్షన్ ఆఫీసర్ శంకర లక్ష్మిలను ఇప్పటికే విచారించి వారిని ఈ కేసులో సాక్షులుగా చేర్చారు. దీంతో పాటు బోరులోని ఏడుగురు సభ్యులకు కూడా సిట్ నోటీసులు జారీ చేసింది. వీరిందరి విచారణ శనివారం నుంచి జరగనుంది.

ఈ సందర్భంగా బోర్డు చైర్మన్ జనార్ధన్ రెడ్డి, కార్యదర్శి అనితా రామ చంద్రన్‌లతో పాటు అందరు సభ్యుల నుంచి లిఖితపూర్వక వాంగ్మూలాన్ని సిట్ నమోదు చేయనుంది. ఇదే సమయంలో వీరి విచారణలో ఏదైనా కొత్త విషయాలు వెలుగుచూస్తే దానిపైనా చర్యలు తీసుకోవాలని సిట్ యోచిస్తోంది.

**ముగిసిన షమీం, రమేష్, సురేష్‌ల మూడవ రోజు కస్టడీ...నిందితుల పెన్ డ్రైవ్‌లో 15 ప్రశ్నా పత్రాలు**

ఇదిలావుండగా టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష ప్రశ్నా పత్రం గోల్‌మాల్‌లో అరెస్టయిన టిఎస్‌పిఎస్‌సి సెక్షన్ ఆఫీసర్ షమీం, డాటా ఎంట్రీ ఆపరేటర్ రమేష్, మాజీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సురేష్‌ల మూడవ రోజు కస్టడీ శుక్రవారం సాయంత్రం ముగిసింది. వీరి విచారణలో అనేక కొత్త విషయాలు వెలుగుచూశాయి. వీరి వద్ద వున్న పెన్ డ్రైవ్‌లో గ్రూప్ వన్ ప్రిలిమ్స్, ఏఈఈ, సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, డీఏఓ జనరల్ స్టడీస్, గణితం, ఏఈ జనరల్ స్టడీస్, సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ పేపర్లు, ఏఈ సివిల్, ఎలక్ట్రికల్, పేపర్లు, ఏఈ సివిల్ ఎలక్ట్రికల్ పేపర్ 2, టౌన్ ప్లానింగ్. జూలైలో జరగాల్సిన జెఎల్ ప్రశ్నా పత్రాలు దొరికాయి. వీటిని సిట్ అధికారులు జప్తు చేశారు. ఈ ముగ్గురి విచారణ ఆదివారంతో ముగియనుంది.




శుక్రవారం న్యూఢిల్లీలోని వాణిజ్యభవన్‌లో కొత్త విదేశీ వాణిజ్య విధానం విడుదల చేస్తున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్

# రిటైర్డ్ ఐఎఎస్ అధికారికి మూడేళ్ల జైలు, లక్ష జరిమానా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి31:** ఆదాయానికి మించి ఆస్తుల కేసులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కవాడి నరసింహాకు సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం మూడేళ్ల జైలు, రూ.లక్ష జరిమానా విధించింది. మిజోరం కేడర్ ఐఎఎస్ అధికారిగా పనిచేసిన కవాడి నరసింహాపై హైదరాబాద్ సిబిఐ విభాగం 2006లో కేసు నమోదు చేసింది. దర్యాప్తు జరిపిన సిబిఐ 2010లో హైదరాబాద్‌లోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేసింది.

నరసింహా 1991 నుంచి 2006 వరకు మిజోరం ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేసినప్పుడు ఆదాయానికి మించి రూ.32 లక్షలు కూడబెట్టినట్లు సిబిఐ అభియోగం. సిబిఐ చార్జ్‌షీట్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం నరసింహను దోషిగా తేల్చి... ఈమేరకు తీర్పు వెలువరించింది.

# తిరస్కృతి

≫విచారణలో సిబిఐ. ఇడిల తరపున వాదించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిసోడియాకు బెయిలు ఇవ్వరాదని కోర్టును కోరారు. ఆయనపై వున్న అభియోగాలు చాలా తీవ్రమైనవని, బెయిలు ఇస్తే సాక్షాలను తారుమారు చేసే ప్రమాదం వుందని, సాక్షులను బెదిరించే అవకాశం వుందని ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. సిసోడియా తరపు న్యాయవాది ఈ వాదనలను ఖండించారు. తన క్లయింట్‌ను అకారణంగా అరెస్టు చేశారని, ఆయన భార్య అనారోగ్యంతో బాధపడుతుందని న్యాయవాది తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు సిబిఐ కేసులో సిసోడియాకు బెయిలు ఇచ్చేందుకు నిరాకరించింది.

# తేదీల్లో మార్పులు

≫ ప్రకటించారు. అయితే మే 7న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2023 యూజీ పరీక్ష ఉండటమే కాకుండా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నిర్వహించే పోటీ పరీక్షలు మే 7, 8, 9 తేదిల్లో ఉన్నందున ఎంసెట్ ఇంజనీరింగ్ పరీక్షల తేదిలను మార్చాల్సి వచ్చినట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి శుక్రవారం జారీ చేసిన ప్రకటలో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ నెల 3 నుంచి ఎంసెట్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం సాయంత్రం వరకు ఎంసెట్‌కు 1,92,585 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఇంజనీరింగ్‌కు 1,23,129 దరఖాస్తులురాగా.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకు 69,233 మంది దరఖాస్తు చేసుకున్నారు. రెండు పరీక్షలకు 223 మంది దరఖాస్తు చేసుకున్నారు.

# 3095 కరోనా కేసులు

≫ టివిటీ రేటు 2.61శాతానికి చేరింది. వారం ప్రాతిపదికన చూస్తే 1.91శాతంగా ఉంది. దేశంలో మొత్తం ఇపుడు కరోనా కేసులు 4,47,15,786కి పెరిగాయి. క్రియాశీలకేసులు కూడా పెరుగుతున్నాయి. మొత్తం కేసుల్లో ప్రస్తుతం 0.03శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలోకరోనా రికవరీరేటు 98.78శాతంగా ఉంది. రికవరీ అయిన బాధితులు 4.41 కోట్లువరకూఉన్నారు. మరణాల రేటు సైతం 1.19శాతంగా ఉంది. ఆరోగ్యశాఖ వివరాలప్రకారం దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 220.65 కోట్ల కరోనా టీకాలు వేసినట్లు వెల్లడి అయింది. దేశంలోని ఆరేడు రాష్ట్రాల్లోనే కేసులు మరింత ఉధృతం అవుతున్నట్లు తెలుస్తోంది. వీటిలో న్యూఢిల్లీతో పాటు మహారాష్ట్ర కూడా చోటుచేసుకుంది.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:31/03/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 369949
2nd Prize Rs.7000/- 81558
3rd Prize Rs.3500/-
04752 05511 08494 19452 24207
43240 49797 66395 82089 85275
4th Prize Rs.200/-
0641 1030 3648 4450 4656 7657 8286
8581 8727 9350
5th Prize Rs.100/-
2497 3225 3226 3544 6082 7566 8044
8163 8950 9979
6th Prize Rs.50/-
0055 1345 2821 4565 5778 7558 8993
0063 1349 2967 4734 5789 7584 9168
0082 1360 3038 4784 5808 8178 9311
0210 1448 3049 4891 6067 8406 9454
0259 1779 3129 4944 6167 8427 9510
0493 1803 3140 4997 6206 8594 9532
0632 1814 3238 5042 6262 8627 9726
0727 1872 3342 5099 6437 8670 9868
0913 1989 3385 5136 6868 8693 9936
0991 2044 3552 5171 6957 8704 9974
1090 2118 3604 5315 7003 8719
1140 2158 3653 5396 7096 8816
1311 2221 4101 5454 7124 8942
1315 2515 4335 5548 7229 8952
1338 2749 4338 5608 7500 8988

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 512128
2nd Prize Rs.7000/- 09801
3rd Prize Rs.3500/-
06531 11885 15936 19153 53817
54664 59990 64983 67421 72131
4th Prize Rs.200/-
0060 0271 0329 0890 2736 3153 3728
5795 8323 9625
5th Prize Rs.100/-
1098 2102 2296 2510 2716 2888 3994
4494 7479 8968
6th Prize Rs.50/-
0121 1339 2841 4285 5812 6725 8347
0137 1390 2847 4332 5883 6986 8556
0316 1579 2885 4594 5929 7273 8561
0447 1661 2909 4595 6112 7477 8893
0489 1733 2936 4662 6167 7597 9055
0602 1749 3172 4693 6212 7613 9116
0707 1780 3286 4752 6217 7651 9337
0875 2190 3316 4779 6348 7652 9451
0928 2229 3492 4874 6371 7722 9664
0934 2333 3520 5344 6382 7735 9997
0943 2481 3626 5397 6421 7749
0991 2517 3961 5595 6481 7924
1086 2661 4104 5601 6567 7987
1142 2702 4195 5670 6570 8195
1233 2783 4204 5748 6676 8220

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:31/03/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 844241
2nd Prize Rs.7000/- 76305
3rd Prize Rs.3500/-
02127 13086 18407 25241 32700
33919 48547 51606 56973 60853
4th Prize Rs.200/-
1029 4013 4519 6006 6187 6374 6550
7993 8723 9587
5th Prize Rs.100/-
2105 5022 5178 6180 6628 7795 7996
8962 9075 9585
6th Prize Rs.50/-
0112 1729 2914 4655 5775 7525 9012
0424 1730 3001 4815 5903 7719 9216
0582 1731 3355 4940 5916 7838 9283
0673 1849 3537 5097 6064 7850 9479
0678 1949 3741 5148 6160 8012 9642
0867 2079 3818 5337 6210 8207 9655
0918 2142 3865 5346 6220 8214 9687
0946 2235 3886 5360 6232 8290 9763
0958 2279 3933 5371 6435 8294 9846
1281 2360 4010 5426 6627 8402 9909
1298 2419 4135 5522 6653 8449
1321 2426 4190 5556 6697 8507
1328 2680 4304 5561 7200 8586
1477 2753 4469 5663 7520 8666
1605 2899 4583 5715 7521 9003

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 263687
2nd Prize Rs.7000/- 98573
3rd Prize Rs.3500/-
02149 08271 16159 17399 22233
34995 55364 68359 77170 89534
4th Prize Rs.200/-
0346 1559 1653 2319 4034 4838 5972
5996 9022 9609
5th Prize Rs.100/-
1337 1358 2462 2547 3122 3545 3739
7599 8663 9967
6th Prize Rs.50/-
0065 1004 2513 3916 5608 7356 9136
0075 1256 2733 3963 5882 7447 9175
0104 1303 2767 4072 5912 7449 9282
0183 1387 2814 4218 5956 7538 9417
0261 1634 2815 4236 5958 7550 9418
0284 1649 2849 4485 6015 7600 9683
0326 1684 2901 4615 6209 7928 9732
0392 1794 3112 4804 6283 8488 9821
0406 1856 3259 4922 6331 8510 9873
0456 1875 3406 4989 6682 8608 9973
0706 1942 3445 5111 6710 8610
0713 1949 3490 5135 6916 8622
0790 1962 3498 5488 7167 8634
0841 2276 3511 5502 7216 8678
0853 2343 3915 5577 7353 8836

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:31/03/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 185936
2nd Prize Rs.7000/- 39880
3rd Prize Rs.3500/-
01848 16232 18623 50675 68619
69764 73695 79007 81265 96475
4th Prize Rs.200/-
1465 2218 4344 6164 6346 8625 8808
8844 9371 9566
5th Prize Rs.100/-
0055 1584 1889 2585 2607 4589 5194
6091 6199 8364
6th Prize Rs.50/-
0025 2057 2962 4779 5797 7501 8649
0049 2079 3002 4960 5848 7577 8698
0145 2104 3260 5010 6117 7604 8813
0215 2221 3320 5032 6206 7717 8900
0608 2276 3709 5126 6294 7723 9212
1199 2335 3965 5159 6318 7943 9390
1207 2398 4060 5183 6363 8072 9595
1364 2629 4380 5410 6431 8091 9605
1396 2630 4419 5421 6461 8092 9639
1726 2638 4579 5547 6524 8173 9761
1758 2642 4681 5624 6760 8259
1769 2649 4694 5653 6815 8310
1800 2793 4712 5665 6869 8327
1936 2850 4730 5683 6918 8389
2005 2912 4756 5772 6920 8607

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 563257
2nd Prize Rs.7000/- 59796
3rd Prize Rs.3500/-
01612 04519 10960 16465 51066
51354 57792 66555 69787 80674
4th Prize Rs.200/-
0571 1292 1296 3021 3049 3401 4032
4304 6512 7496
5th Prize Rs.100/-
0244 1620 4263 5237 5339 5859 7188
7782 7848 8234
6th Prize Rs.50/-
0212 1830 3787 4692 6741 8022 9297
0270 2351 3807 4820 6865 8030 9301
0291 2597 3879 5200 6944 8050 9332
0401 2627 3900 5269 6987 8078 9459
0705 2661 3960 5301 6992 8204 9636
0709 2689 3961 5385 7122 8219 9653
0945 2847 3973 5617 7255 8294 9709
1018 2985 4089 5904 7457 8361 9742
1331 3070 4113 5905 7493 8560 9911
1347 3124 4158 6141 7554 8678 9994
1406 3272 4242 6353 7577 8784
1599 3284 4276 6416 7656 8802
1709 3290 4416 6494 7663 8806
1813 3479 4602 6643 7772 8824
1820 3720 4685 6678 7917 9012

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:31/03/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 188135
2nd Prize Rs.7000/- 30963
3rd Prize Rs.3500/-
35908 56928 61896 73166 73761
73992 74071 82833 93539 94217
4th Prize Rs.200/-
0072 1435 2301 3137 3886 4371 6906
7582 7639 9967
5th Prize Rs.100/-
0661 2574 4248 4466 7253 7442 8511
8671 9262 9379
6th Prize Rs.50/-
0100 1432 2653 4084 6364 7947 8818
0156 1521 2695 4327 6550 8036 8945
0260 1559 2743 4354 6859 8043 9037
0290 1761 2901 4375 6908 8050 9135
0330 1765 2923 4634 6915 8084 9169
0480 2104 2986 4785 7017 8163 9230
0504 2167 3069 4848 7415 8205 9418
0516 2187 3167 4876 7596 8220 9493
0761 2246 3218 4885 7621 8265 9750
0905 2250 3273 4922 7631 8416 9841
0935 2259 3551 6009 7645 8461
0966 2316 3745 6011 7648 8502
1021 2449 3839 6031 7789 8582
1293 2566 3947 6035 7793 8588
1390 2639 3949 6193 7854 8685

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 692547
2nd Prize Rs.7000/- 51510
3rd Prize Rs.3500/-
11173 20368 25192 49557 70132
72886 80592 87100 88273 89443
4th Prize Rs.200/-
3248 3409 3733 4571 4738 5569 6812
8422 8765 9987
5th Prize Rs.100/-
0458 0626 1534 3047 3344 5229 5275
7443 7676 9677
6th Prize Rs.50/-
0165 2066 3551 4796 6377 7632 9021
0353 2170 3612 4910 6423 7690 9113
0404 2213 3614 5063 6515 7854 9133
0434 2221 3663 5134 6566 7862 9267
0565 2353 3678 5428 6609 7925 9314
0607 2357 3685 5442 6697 7972 9522
0608 2564 3737 5482 6744 8086 9634
0729 2593 3921 5536 6778 8099 9640
0759 2600 3922 5574 6918 8411 9680
0967 2629 3924 5788 7107 8595 9740
1117 2701 4018 6082 7207 8696
1194 2731 4164 6087 7290 8746
1744 2941 4265 6102 7458 8802
1828 2952 4454 6266 7494 8939
1860 3219 4513 6267 7599 8980

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:31/03/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 485973
2nd Prize Rs.7000/- 44399
3rd Prize Rs.3500/-
15461 22484 25793 37991 48717
52186 53166 56415 71064 71323
4th Prize Rs.200/-
0282 3174 3712 5370 6492 6812 8059
8173 8212 9216
5th Prize Rs.100/-
0214 1000 1535 1599 2597 3014 4908
5857 7154 9694
6th Prize Rs.50/-
0075 0944 2302 4253 5980 7532 8977
0124 1049 2331 4336 6396 7549 9020
0186 1055 2538 4348 6420 7645 9061
0210 1248 2552 4405 6611 7834 9075
0311 1371 2595 4624 6660 8062 9377
0375 1455 2837 4723 6680 8110 9453
0463 1498 3030 4914 6740 8193 9469
0610 1514 3117 5147 6813 8301 9526
0663 1567 3263 5179 6867 8331 9829
0664 1634 3322 5289 6933 8347 9910
0672 1636 3443 5325 6969 8437
0697 1677 3550 5542 7042 8463
0859 1762 3797 5754 7063 8578
0926 1887 4145 5830 7125 8766
0934 2016 4236 5858 7474 8844

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 247968
2nd Prize Rs.7000/- 65215
3rd Prize Rs.3500/-
25056 31269 38202 49046 57251
70970 82155 86844 92706 96051
4th Prize Rs.200/-
0458 0478 1180 3642 5661 6645 6937
7205 8570 9086
5th Prize Rs.100/-
0509 1244 1667 2759 3521 3706 3828
4536 6970 8941
6th Prize Rs.50/-
0059 0977 2775 3909 5613 7456 9422
0063 1029 2787 4006 5632 7526 9476
0142 1114 2833 4287 5672 7625 9512
0309 1320 2907 4299 5706 7678 9534
0311 1632 2986 4540 5816 7850 9668
0319 1734 3044 4616 5952 8010 9674
0342 1798 3244 4669 6099 8029 9721
0355 1808 3339 4850 6234 8411 9769
0704 2035 3425 4894 6294 8596 9814
0765 2048 3460 4968 6336 8651 9947
0821 2472 3550 5049 6390 8929
0828 2530 3739 5378 6470 9070
0930 2592 3764 5404 6531 9379
0972 2686 3837 5428 6892 9395
0975 2734 3883 5469 7011 9412

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:31/03/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 598526
2nd Prize Rs.7000/- 35757
3rd Prize Rs.3500/-
14785 27547 35807 46289 53693
59763 68993 79762 84769 96345
4th Prize Rs.200/-
1013 1600 3220 3397 4894 5953 6090
8000 8627 8972
5th Prize Rs.100/-
1976 2433 3114 4618 4801 5479 6586
7401 8620 8871
6th Prize Rs.50/-
0037 1822 3371 4739 6188 7535 8811
0043 1871 3387 4876 6190 7550 8897
0114 1943 3400 4987 6258 7698 9039
0144 2051 3415 5089 6412 7873 9206
0211 2306 3469 5092 6552 7909 9488
0322 2548 3597 5138 6575 8190 9507
0369 2691 3627 5154 6728 8244 9546
0687 2695 3636 5194 7059 8247 9593
0736 2706 3991 5203 7081 8288 9678
0754 2805 4154 5440 7177 8297 9692
1014 2939 4331 5523 7251 8319
1017 2979 4361 5525 7305 8354
1530 2998 4501 5565 7382 8610
1676 3013 4584 5602 7387 8751
1800 3243 4645 5644 7464 8757

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 742632
2nd Prize Rs.7000/- 73167
3rd Prize Rs.3500/-
14745 24739 34868 48032 58358
69423 79345 82351 85263 95374
4th Prize Rs.200/-
2062 3033 4097 5214 5764 6086 6506
7292 8387 8594
5th Prize Rs.100/-
1357 1504 2089 2153 3724 4247 4827
5226 7361 8595
6th Prize Rs.50/-
0089 1817 2462 3790 5291 7105 8884
0150 1828 2650 3802 5377 7116 8894
0195 1841 2681 3873 5485 7149 9189
0224 1935 2794 3971 5893 7446 9411
0472 2065 2910 4048 5920 8080 9552
0482 2201 2932 4113 6478 8164 9568
0619 2205 2943 4322 6491 8208 9696
0695 2233 2955 4358 6510 8338 9770
1031 2239 3073 4380 6693 8369 9899
1042 2347 3134 4388 6872 8410 9918
1215 2349 3442 4415 6908 8466
1281 2371 3636 4536 6937 8644
1388 2402 3639 5054 6968 8687
1568 2408 3723 5094 6989 8785
1722 2450 3758 5206 7073 8863

# ఆలస్యం కానున్న నీట్, జెఇఇ, ఎంసెట్ ఉచిత కోచింగ్!

## ఆన్‌లైనా? ఆఫ్‌లైనా? అనేదానిపై కొనసాగుతున్న సందిగ్ధత

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు ఇవ్వనున్న నీట్, జేఈఈ, ఎంసెట్ ఉచిత కోచింగ్ ఆలస్యం కానుంది. ఎప్పటి నుంచి ప్రారంభం అవుతుందనేది అధికారులు ప్రకటించలేదు. వాస్తవంగా అయితే ఏప్రిల్ 1 నుంచి ప్రారంభిస్తామని గతంలో ఇంటర్ విద్య అధికారులు ప్రకటించారు. అయితే ఈ ఏడాది ఉచిత కోచింగ్‌ను ఆఫ్‌లైన్‌లో ఇస్తారా? లేక ఆన్‌లైన్‌లో ఇస్తారా? అనేది కూడా సందిగ్ధంగా ఉంది. ఎందుకంటే ఇప్పటికే ఇంటర్ వార్షిక పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనం ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు కోచింగ్ ఇవ్వాల్సిన లెక్చరర్లు మూలాంకనం(స్పాట్)లో పనిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో వారిని ఉచిత కోచింగ్ కోసం వినియోగిస్తే మూల్యాంకనం కొనసాగే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో జేఈఈ, నీట్, ఎంసెట్ ఉచిత కోచింగ్‌ను ఆన్‌లైన్‌లో కొనసాగించాలా? లేకపోతే ఆఫ్‌లైన్‌లో కొనసాగించాలా? అనే అంశంపై అధికారులు ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. దీనిపై అధికారులు రెండు, మూడు రోజుల్లో నిర్ణయించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు ఉచితంగా నీట్, జేఈఈ, ఎంసెట్ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇవ్వాలని ఇంటర్ విద్య అధికారులు నిర్ణయించారు.

ఇందుకు సంబంధించి ఎంపీసీ, బైపీసీ విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులను ఎంపిక చేయాలని ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులు(డీఐఈవో) నోడల్ ఆఫీసర్లను ఆదేశిస్తూ డిసెంబర్‌లోనే ప్రొసిడింగ్స్ జారీ చేశారు. 2023లో నీట్, జేఈఈ, ఎంసెట్ పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న విద్యార్థుల ఎంపిక ప్రక్రియను విద్యార్థులకు ప్రవేశ పరీక్షను నిర్వహించి ప్రతి జిల్లాల్లో నుంచి,, గ్రూప్ వారీగా 50 మంది బాలికలు.. మరో 50 మంది బాలురను ఇప్పటికే ఎంపిక చేసినట్టు సమాచారం. ఎంపిక చేసి వారికి రెసిడెన్షియల్ విధానంలో ఇంటెన్సీవ్ రెసిడెన్షియల్ సమ్మర్ కోచింగ్ పేరుతో ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించారు. ఉచిత శిక్షణను రెసిడెన్షియల్ విధానంలో ఇవ్వనున్న నేపథ్యంలో మోడల్ స్కూల్స్‌లో గానీ లేదంటే ప్రభుత్వ జనరల్ రెసిడెన్షియల్ కాలేజీల్లోగానీ మైనారిటీ గురుకులాల్లోగానీ ఇవ్వాలని అధికారులు గతంలో నిర్ణయించారు.

# బిజెపి కార్యాలయాలు

≫పార్టీ కార్యాలయాలను నిర్మించుకుంటున్నామని వెల్లడించారు. కెసిఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కుందని, టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మారడటం కాదని విఆర్ఎస్ తీసుకోవాలని వ్యాఖ్యానించారు. ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరినట్లు కెసిఆర్ బిఆర్ఎస్ అంటూ ప్రయాసపడుతున్నాడని నడ్డా ఎద్దేవ చేశారు.

ప్రధాని మోడీని తిడుతూ కల్వకుంట్ల కుటుంబం టైంపాస్ రాజకీయాలు చేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. మోడీని బ్రోకర్ అంటూ కెటిఆర్ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కెటిఆర్ బ్రోకర్,కెసిఆర్ పాస్‌పోర్టు బ్రోకర్ అని మండిపడ్డారు. టిఎస్‌పిఎస్సీలో పేపర్ లీక్ కావడంతో 30లక్షల మంది భవిష్యత్ నాశనం అయితే, కెసిఆర్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. టిఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేసి... సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ట్విట్టర్ టిల్లు కెటిఆర్, లిక్కర్ క్వీన్ కవిత, హ్యాపీరావు సంతోష్,అగ్గిపెట్టేరావు హరీశ్‌రావులే తెలంగాణను ఏలుతున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు అడ్డుకుంటున్నారని చెప్పారు. తెలంగాణలో ఏ ఉప ఎన్నిక జరిగినా బిజెపి గెలుస్తుందని తెలంగాణలో ఖచ్చితంగా బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన పార్టీగా బిజెపి అవతరించిందని చెప్పారు. కొన్ని అనివార్య కారణాల వల్ల జేపీ నడ్డా తెలంగాణ పర్యటనకు రాలేదని వెల్లడించారు.

# గుజరాత్ హైకోర్టు జరిమానా

≫ 2016 ఏప్రిల్‌లో ఆదేశించింది. అయితే, మూడు నెలల తర్వాత సిఐసి ఆదేశాలను సవాల్ చేస్తూ గుజరాత్ యూనివర్సిటీ..ఆ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించింది. దాంతో, సిఐసి ఆదేశాలపై హైకోర్టు స్టే విధించింది. దీనిపై గతనెలలో హైకోర్టు విచారణ జరిపింది.

గుజరాత్ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. 'మోడీ విద్యార్హతలను దాచిపెట్టాల్సిన అవసరం లేదు. ఆ వివరాలు ఇప్పటికే పబ్లిక్ డొమైన్‌లో, యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఉన్నాయి. అయితే, ఈ వివరాలను ప్రత్యేకంగా బయటపెట్టడంలో ప్రజా ప్రయోజనమేమీలేదు. మరోవైపు ప్రధాని వ్యక్తిగత గోప్యతపై ప్రభావం చూపుతుంది. ఓ వ్యక్తి బాధ్యతారహిత అత్యుత్సాహానికి సమాధానం ఇవ్వాల్సిన అవసరంలేదు అని మెహతా వాదించారు. ఈ వాదనలను కేజ్రీవాల్ తరఫు న్యాయవాది ఖండించారు. ఆ పత్రాలు ఇంటర్‌నెట్‌లో అందుబాటులో లేవని, ఆధారాల కోసమే వాటి కాపీలను అడుగుతున్నామని తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం శుక్రవారం తీర్పు వెల్లడించింది. మోడీ సర్టిఫికెట్లను పిఎంఒగానీ, యూనివర్సిటీగానీ చూపాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. కేజ్రీవాల్‌కు రూ.25 వేల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని నాలుగు వారాల్లోగా గుజరాత్ లీగల్ సర్వీసెస్ అథార్టీలో జమ చేయాలని ఆదేశించింది. ప్రధాని మోడీ 1978లో గుజరాత్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ, 1983లో ఢిల్లీ యూనివర్సిటీ నుంచి పిజి పూర్తి చేశారు.

# బాలీవుడ్ సినిమాలో బతుకమ్మ పాట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి31:** బాలీవుడ్ సినిమాలో బతుకమ్మ పాట వినబడితే... అందులోనూ సల్మాన్ ఖాన్ సినిమాలో అచ్చమైన, స్వచ్ఛమైన తెలంగాణ సంస్కృతికి సంబంధించిన పాట వినబడితే విశేషమే. సల్మాన్‌ఖాన్ హీరోగా నటించిన బాలీవుడ్ సినిమా కిసీ కా భాయ్ కిసీ కీ జాన్. ఆయన సరసన పూజా హెగ్డే హీరో యిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాలో తెలంగాణ సంస్కృతిలో భాగమైన, బతుకమ్మ పాటను రూపొందించారు.

## వారం - వర్జ్యం

1-4-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, శాలి రేవతి
ఏకాదశి తె.03-51; ఆశ్లేష తె.04-32
వర్జ్యం సా.04-06 ల 05-52
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. విహార యాత్రలు చేస్తారు.

**వృషభం:** వృత్తి ఉద్యోగస్తులకు బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** సామాన్య ధన లాభం. ఆరోగ్య సలహాలు పాటించండి.

**కర్కాటకం:** వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.

**సింహం:** నూతన వస్తువులు కొనుగోలు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం.ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** బంధువులను కలుసుకుంటారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మకరం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు.

**కుంభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. రుణాలు తీరుస్తారు.

**మీనం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ

# సిబిఐ కోర్టులో సునీతారెడ్డి ఇంప్లీడ్ పిటిషన్

### విచారణ ఏప్రిల్ 28వ తేదీకి వాయిదా

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు విచారణ శుక్రవారం నాంపల్లిలోని సిబిఐ కోర్టులో జరిగింది. ఈ కేసు విచారణకు సిట్ ఏర్పాటు చేస్తూ సుప్రీంకోర్టు ఆదేశించడం, ఏప్రిల్ 30వ తేదీ లోగా విచారణ పూర్తి చేయాలని గడువు విధించిన తరువాత సిబిఐ కోర్టులో తొలిసారిగా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా వైఎస్ వివేకా తనయ సునీతారెడ్డి కోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ మొదలైన తరువాత సిబిఐ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేకా హత్యపై సిట్ ఏర్పాటు గురించి, అందులో వున్న అధికా రుల గురించి కోర్టుకు తెలిపారు. వివేకా హత్య కేసు విచారణలో ఇప్పటి వరకు సాధించిన పురోగతిని కూడా ఆయన కోర్టుకు వివరించారు. ఇదే సమ యంలో సునీతారెడ్డి కోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన తండ్రి హత్య కేసుకు సంబంధించి సిబిఐ చేస్తున్న విచారణకు తాను పూర్తి సహకారాన్ని అందిస్తానని ఆమె తన ఇంప్లీడ్ పిటిషన్‌లో తెలిపారు. ఇదే సమ యంలో ఈ కేసుకు సంబంధించి తన వాదనలు కూడా కోర్టు వినాలని ఆమె కోరారు. సునీతారెడ్డి వినతిని కోర్టు పరిగణనలోకి తీసుకుంది. మరోవైపు సిబిఐ కోర్టులో జరిగిన విచారణలో వివేకా హత్య కేసులో నిందితులుగా వున్న వారిలో నలుగురు మాత్రమే హాజరయ్యారు. కేసు విచారణ సమయంలో ఐదుగురు నిందితులు హాజరుకావాలని గత విచారణలో కోర్టు పేర్కొన్నా అప్రూవర్‌గా మారిన దస్తగిరి వ్యక్తిగత కారణాల వల్ల తాను హాజరుకాలేక పోతు న్నానని కోర్టుకు లేఖను పంపాడు. కచ్చితంగా విచారణకు హాజరుకావాలని అనుకున్న సమయంలోనే తనను పిలవాలని అతను కోరాడు. అందరి వాద నలు విన్న కోర్టు తదుపరి విచారణను ఏప్రిల్ 28వ తేదీకి వాయిదా వేసింది.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II**
**AT: TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD**
**O.A. No.95 OF 2022**

Between:
YES Bank Ltd., Applicant
And
Mr. Thippani Rajesh & Anr Defendant/s
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**Mr. Thippani Rajesh, S/o. T Rajamallu,** Aged About 45 Years, Occ: Business, R/o. H No. 5-37/7, 1st floor, Plot No.53, KPR Colony, Road No.9, Manikonda, Hyderabad - 500089
**Also at:** Mr. Thippani Rajesh, R/o. H No. 8-1-173/2, Seethanagar Colony, Shaikpet, Golconda, Hyderabad - 500008
**2. Mrs.Thippani Laxmi, Wo. T. Rajesh,** Aged About 39 Years, Occ : House Wife, R/o. H No.5-37/7, 1st Floor, Plot No.53, KPR Colony, Road No.9, Manikonda, Hyderabad - 500089
**Also at : Mrs. Thippani Laxmi**
R/o.H No.8-1-173/2, Seethanagar Colony, Shaikpet, Golconda, Hyderabad - 500008
...Defendant/s

Please take the summons in the above **O.A.No. 95/2022** filed by the applicant for recovery of money of **Rs.42,45,940.23/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** daily newspaper and posted the matter to **04.05.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under ;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the orginal application, pending hearing and disposal of the application for attachment of properties:
(iv) you shall not transfer by way of sale, lease or therwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank of financial Institutions holding security interest over such assets.

you are hereby required to show cause on **04/05/2023 at 10.30 a.m** at Debts Recovery Tribunal -II , 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly Instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **20th of March, 2023**
(By order of the Court)
REGISTRAR,
DEBTS RECOVERY TRIBUNAL-II
HYDERABAD



తెలంగాణ ప్రభుత్వం
**రెవిన్యూ (భూసేకరణ) విభాగము**

**ఫారం-VII**
**(డిక్లరేషన్/రూఢీ ప్రకటన)**

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013, (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ నం.25(1) అనుసరించి)

కలెక్టర్ ఫైల్ నం. జి1/4150/2022 తేది: 24.03.2023
ప్రత్యేక ఉప- కలెక్టర్ గారి ఫైల్ నం. బి/32/2022 తేది: 10.03.2023
గెజిట్ నెంబరు. 61/2023 తేది: 24.03.2023

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, సిద్దిపేటగారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్టపరిచిన సిద్దిపేట జిల్లా, సిద్దిపేట (రూరల్) మండలములోని మాచాపూర్ గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ.2.27$^1/_2$ గుంటలు ప్రజా ప్రయోజనము నిమిత్తము అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణములో భాగంగా శ్రీ కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ ప్యాకేజీ-12, 6R డిస్ట్రిబ్యూటర్ కెనాల్ నిర్మాణ నిమిత్తం కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 19(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది.

కావున సిద్దిపేట జిల్లా, సిద్దిపేట (రూరల్) మండలములోని మాచాపూర్ గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణము ఎ.2.27$^1/_2$ గుంటల గల భూమి ఈ క్రింది అనుబంధములో చూపిన వానిని పైన చూపబడిన ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైనందున భూసేకరణ నిమిత్తము ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

**షెడ్యూల్**

గ్రామము :మాచాపూర్ మండలం : సిద్దిపేట (రూరల్) జిల్లా : సిద్దిపేట

| క్రమ సంఖ్య | నోటిఫికేషన్ క్రమ సంఖ్య | సర్వే నం. | టైటిల్ రకము | భూమి స్వభావం | భూసేకరణ చేయు విస్తీర్ణం | భూమి పట్టాదారు/అనుభవదారు/ఆసక్తిదారు పేరు మరియు చిరునామా | సరిహద్దులు తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | నిర్మాణాలు (రకము, సంఖ్య) ట్రీవులు/పైపులు ఏరియా/బావి/బోర్/వృక్షములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 1 | 199 | పట్టా | మెట్ట | 0.22$^1/_2$ | [illegible] | - | VB | VB | 197 | [illegible] |
| 2 | 2 | 199 | పట్టా | మెట్ట | 0.11 | [illegible] | - | VB | 197 | [illegible] | [illegible] |
| 3 | 3 | 199 | పట్టా | మెట్ట | 0.03 | [illegible] | - | VB | 197 | [illegible] | [illegible] |
| 4 | 4 | 199 | పట్టా | మెట్ట | 0.03 | [illegible] | - | VB | 197 | [illegible] | [illegible] |
| 5 | 5 | 199 | పట్టా | మెట్ట | 0.03 | [illegible] | - | VB | 197 | [illegible] | [illegible] |
| 6 | 6 | 199 | పట్టా | మెట్ట | 0.07$^1/_2$ | [illegible] | - | VB | 197 | [illegible] | [illegible] |
| 7 | 7 | 199 | పట్టా | మెట్ట | 0.07$^1/_2$ | [illegible] | - | VB | 197 | [illegible] | [illegible] |
| 8 | 8 | 199 | పట్టా | మెట్ట | 0.07$^1/_2$ | [illegible] | - | VB | 197 | [illegible] | [illegible] |
| మొత్తం | | | | | 1.25$^1/_2$ | | | | | | |
| 9 | 9 | 197 | పట్టా | మెట్ట | 0.11$^1/_2$ | [illegible] | 195 | VB | 199 | 196 | [illegible] |
| మొత్తం | | | | | 0.11$^1/_2$ | | | | | | |
| 10 | 10 | 196 | పట్టా | మెట్ట | 0.11$^1/_2$ | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| మొత్తం | | | | | 0.11$^1/_2$ | | | | | | |
| 11 | 11 | 202 | పట్టా | మెట్ట | 0.08 | [illegible] | - | VB | [illegible] | [illegible] | [illegible] |
| 12 | 12 | 202 | పట్టా | మెట్ట | 0.08 | [illegible] | - | VB | [illegible] | [illegible] | [illegible] |
| మొత్తం | | | | | 0.16 | | | | | | |
| 13 | 13 | 183 | పట్టా | మెట్ట | 0.03 | [illegible] | 161 | 161 | 184 | 161 | [illegible] |
| మొత్తం | | | | | 0.03 | | | | | | |
| మొత్తం విస్తీర్ణం | | | | | 2.27$^1/_2$ | | | | | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై ఎలాంటి అభ్యంతరములు [illegible]

DIPR Ro.NO: 1328/LA/PP/Advt/Pub/2022-23


# వెనుకబడిన కళారూపాల అధ్యయన కేంద్రం అవసరం

- రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం
- 'వార్త' ఎడిటర్, మరికొందరు ప్రముఖులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 31, ప్రభాతవార్త :** మన తెలుగుభాష, చరిత్ర, సంస్కృతి, కళలు, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలు పాటిస్తూ సజీవంగా కాపాడుతున్నది, పోషిస్తున్నదీ గ్రామీణ పేద, వెనుకబడిన తరగతుల ప్రజలేనని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. తెలుగుభాష, లలితకళలు ప్రాతిపదికన వాటి ప్రోత్సాహం, అభ్యున్నతి కోసం ఏర్పాటుచేసిన పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన కళారూపాలను పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా ఒక అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా సంవత్సరం పొడుగునా ఆయా ప్రదర్శనలను నిర్వహిస్తే తమ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ తగిన నిధులను కేటాయించి అన్నివిధాలా సహాయ సహకారాలు అందించడానికి సుముఖంగా ఉందని భరోసానిచ్చారు. జానపద డప్పు కళాకారులకు తగిన గుర్తింపు లేదని, గౌరవించడం, వారికి జీవనభృతి, ఉపాధి అవకాశాలను కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మక ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం శుక్రవారం సాయంత్రం విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళా మందిరంలో వైభవోపేతంగా నిర్వహించారు. విస్తరణ సేవావిభాగం ఇన్‌చార్జి రింగు రామ మూర్తి సమన్వయకర్తగా వ్యవహరించగా 2020 సంవత్సరానికిగాను అందజేసిన ఈ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం డా. వై.రామకృష్ణారావు–కవిత, డా. లింగంపల్లి రామచంద్ర–విమర్శ, సాజిద్ బిన్ అమర్–చిత్రలేఖనం, ఎం.వి. రమణారెడ్డి–శిల్పం, డా. వేదాంతం రామలింగశాస్త్రి–నృత్యం, దామెర్ల సాయిబాబా– పత్రికారంగం, బబ్బెళ్లపాటి గోపాలకృష్ణ సాయి–నాటకరంగం, కిన్నెర బ్రహ్మయ్య–జానపద కళారంగం, డా. చిర్రావూరి శివరామకృష్ణశర్మ– అవధానం, విహారి–నవల/కథ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన ప్రముఖులను ప్రతిభా పురస్కారంతోపాటు ప్రశంసాపత్రం, రూ. 20,116 నగ దును అందజేసి శాలువాతో ఘ నంగా సత్కరించారు. ఈ సందర్భం గా ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో నేటి విద్యార్థులు ఆధునిక సాంకేతికవిద్యపై మొగ్గు చూపు తున్న తరుణంలో గ్రామస్థాయిలో వెనుకబడిన దళిత వర్గాల విద్యార్థులు మాత్రమే లలితకళలపై మక్కువతో తెలుగు విశ్వవిద్యాలయంలోని వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందడం సంతోషించదగ్గ గొప్ప పరిణామని పేర్కొన్నారు.




శుక్రవారం పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయంలో 'వార్త' ఎడిటర్ డి. సాయిబాబాకు ప్రతిభా పురస్కారం అందజేస్తున్న వైస్‌చాన్సలర్ కిషన్‌రావు, బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

### 'తెలుగు వాడకం మరింతగా పెరగాలి'

పురస్కార గ్రహీత సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక 'వార్త' సంపాద కులు దామెర్ల సాయిబాబా మాట్లా డుతూ తెలుగుభాష సంపూర్ణంగా పోషింపబడుతూ కాపాడబడుతుంది కేవలం గ్రామాల్లోనే అన్నది నూటికి నూరు శాతం వాస్తవమని స్పష్టం చేశారు. కానీ మనం తెలుగు ప్రపంచ మహాసభలు ఎంతో ఘనంగా నగరాల్లో చేసుకొం టున్నాం... అయితే ఆ ప్రోత్సాహం, వైభవం ఇక్కడే తప్ప గ్రామాల్లోకి వెళ్లడం లేదని, అక్కడికి తప్పక పోవాల్సిన అవసరముందని అంటూ తెలుగుకు జరుగుతున్న అన్యాయం వల్ల ఎలా నష్టపోతున్నదన్న వైనాన్ని జరిగిన ఒక సంఘటనను ఉటంకిస్తూ సవివరంగా తెలియ జేశారు. తెలుగును సంపూర్ణంగా గ్రామీణ స్థాయికి తీసుకుపోవాలని, అధికారులు తప్పక తెలుగు నేర్చుకొని మాట్లాడాలన్న నిబంధన ఉన్నా దాన్ని పాటించడం లేదని, ఉత్తర ప్రత్యుత్తరాలను, తీర్పులను తప్పక తెలుగులోనే నిర్వహించాలని, ఇప్పటికీ అన్నీ కూడా ఆంగ్ల భాషలో జరుగుతున్నాయని, ఇంగ్లీష్ నేర్చుకోవాల్సిన అవసరమున్నా అందుకు తెలుగుభాషను బలి చేయొద్దని హితవు పలికారు.

తెలుగుభాష ఉందని కూడా తెలియని మన దేశంలో అడుగుపెట్టిన బ్రిటీషర్ బ్రౌన్ తెలుగుభాషను తెలుసుకొని తెలుగు కోసం ఒక డిక్షనరీ రాసారని గుర్తు చేశారు. అయితే ఆ తెలుగునే మనం చిన్నచూపు చూస్తుండడం దురదృష్టకరమని, తెలుగు మాట్లాడడం నామోషిగా భావిస్తున్నారని, మాతృ భాషలో చెప్పగలిగినంతగా వేరే భాషలో చెప్పలేమని, స్టేటస్ సింబల్‌గా మమ్మీ, డాడీ చదువులుంటే ఉండొచ్చుగాక... తెలుగును ప్రోత్స హించాల్సిందేనని స్పష్టం చేస్తూ మన భాషతోపాటు బుర్రకథల్లాంటి ఎన్నో కళలు మరుగునపడి పోతు న్నాయని, వాటన్నింటినీ కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని సూచిస్తూ తనకు ఈ పుర స్కారం అందించినందుకు విశ్వవిద్యా లయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బెంగళూర్‌లో ఘోరం.. కదులుతున్న కారులో గ్యాంగ్‌రేప్

**బెంగళూర్, మార్చి 31:** కర్ణాటక రాజధాని బెంగళూర్‌లో ఘోరం జరిగింది. స్నేహితుడితో పార్క్‌లో కూర్చొని మాట్లాడుతున్న యువతిని నలుగురు దుండగులు ఈడ్చుకెళ్లి కారులో సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటి రోజు ఉదయం ఆమెను తన ఇంటి సమీపంలో వదిలివెళ్లారు. మార్చి 25న జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గత ఆదివారం ఓ యువతి తన స్నేహితుడితో కలిసి బెంగళూర్‌లోని కోరమంగళ ప్రాంతంలోని నేషనల్ గేమ్స్ విలేజ్ పార్క్‌లో కూర్చొని మాట్లాడుతోంది. ఓ వ్యక్తి వారి వద్దకు వచ్చి రాత్రి సమయంలో పార్క్‌లో ఏంచేస్తున్నారని బెదిరించాడు. ఆ తర్వాత తన స్నేహితులకు ఫోన్ చేశాడు. దాంతో, భయపడిన ఆ యువతి స్నేహితుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మొత్తం నలుగురు యువకులు ఆమెను బలవంతంగా పార్క్‌లోంచి ఈడ్చుకెళ్లి కారులోకి తోశారు. అనంతరం వీధుల్లో తిరుగుతూ కదులుతున్న కారులోనే యువతిపై అత్యాచారానికి పాల్పడ్డారు. మార్చి 26 తెల్లవారుజామున బాధితురాలిని ఆమె ఇంటి సమీపంలో వదిలివెళ్లారు. జరిగిన ఘోరం గురించి ఎవరికీ చెప్పొద్దంటూ బెదిరించారు. కాగా, బాధితురాలు అనారోగ్యంతో బాధపడుతుండగా..కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ జరిగిన విషయం వారికి చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనలో నిందితులైన ఇజీపురాకు చెందిన సతీశ్, విజయ్, శ్రీధర్, కిరణ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి వయసు 22 నుంచి 28 మధ్యలో ఉందని పోలీసులు తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
**రెవిన్యూ (భూసేకరణ) విభాగము**

**ఫారం-VII**
**(డిక్లరేషన్/రూఢీ ప్రకటన)**

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013, (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ నం.25(1) అనుసరించి)

కలెక్టర్ ఫైల్ నం. జి1/4461/2022 తేది: 28.03.2023
ప్రత్యేక ఉప- కలెక్టర్ గారి ఫైల్ నం. బి/53/2022 తేది: 18.03.2023
గెజిట్ నెంబరు. 68/2023 తేది: 28.03.2023

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, సిద్దిపేటగారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్టపరిచిన సిద్దిపేట జిల్లా, నంగునూర్ మండలములోని బద్దిపడగ గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ.2.19 గుంటలు ప్రజా ప్రయోజనము నిమిత్తము అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణములో భాగంగా శ్రీ రంగనాయక సాగర్ రిజర్వాయర్ RMC యొక్క LM-I రైట్ మెయిన్ కాలువ నిర్మాణ నిమిత్తము ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 19 (1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది.

కావున సిద్దిపేట జిల్లా, నంగునూర్ మండలములోని బద్దిపడగ గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణము ఎ.2.19 గుంటల గల భూమి ఈ క్రింది అనుబంధములో చూపిన వానిని పైన చూపబడిన ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైనందున భూసేకరణ నిమిత్తము ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

**షెడ్యూల్**

గ్రామము : బద్దిపడగ మండలం : నంగునూర్ జిల్లా : సిద్దిపేట

| క్రమ సంఖ్య | నోటిఫికేషన్ క్రమ సంఖ్య | సర్వే నం. | టైటిల్ రకము | భూమి స్వభావం | భూసేకరణ చేయు విస్తీర్ణం | భూమి పట్టాదారు/అనుభవదారు/ఆసక్తిదారు పేరు మరియు చిరునామా | సరిహద్దులు తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 1 | 310/ఈ | పట్టా | మెట్ట | 0.15 | [illegible] | 311 | 313 | 312 | 314 | [illegible] |
| మొత్తం విస్తీర్ణం | | | | | 0.15 | | | | | | |
| 2 | 2 | 357/39/ఈ | పట్టా | మెట్ట | 0.17$^1/_2$ | [illegible] | 356 | 355 | 358 | 357 | [illegible] |
| 3 | 3 | 357/39/ఉ | పట్టా | మెట్ట | 0.17$^1/_2$ | [illegible] | 356 | 355 | 358 | 357 | [illegible] |
| 4 | 4 | 357/ఉ | పట్టా | మెట్ట | 0.09 | [illegible] | 356 | 355 | 358 | 357 | |
| 5 | 5 | 357/ఉ | పట్టా | మెట్ట | 0.09 | [illegible] | 356 | 355 | 358 | 357 | [illegible] |
| 6 | 6 | 357/ఉ | పట్టా | మెట్ట | 0.09 | [illegible] | 356 | 355 | 358 | 357 | |
| 7 | 7 | 357/బిన్/2 | పట్టా | మెట్ట | 0.09 | [illegible] | 356 | 355 | 358 | 357 | |
| 8 | 8 | 357/బిన్/3 | పట్టా | మెట్ట | 0.05 | [illegible] | 356 | 355 | 358 | 357 | [illegible] |
| 9 | 9 | 357/ఊ | పట్టా | మెట్ట | 0.06 | [illegible] | 356 | 355 | 358 | 357 | [illegible] |
| 10 | 10 | 357/ఊ | పట్టా | మెట్ట | 0.02 | [illegible] | 356 | 355 | 358 | 357 | |
| మొత్తం విస్తీర్ణం | | | | | 2.04 | | | | | | |
| మొత్తం విస్తీర్ణం | | | | | 2.19 | | | | | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై [illegible]

DIPR Ro.NO: 1329/LA/PP/Advt/Pub/2022-23


# జగత్కల్యాణ కారకునికి పుష్కర పట్టాభిషేకం

## పట్టువస్త్రాలు సమర్పించిన గవర్నర్ తమిళిసై, మంత్రి సత్యవతిరాథోడ్

**భద్రాచలం, ప్రభాతవార్త :** లోకకల్యాణ కారకుడైన భద్రాద్రి రామయ్య పుష్కర పట్టాభిషేకం మహోత్సవం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని మిథిలాస్టేడియం నందు ఏకశిల్పాకళావేదిక మండపంలో శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. ఈ వేడుకలను ఆశేష భక్తజనం ఆత్యంత భక్తిభావంతో కన్నులారా వీక్షించి తరలించారు. ఉదయం 6 గంటలకు తిరువారాధన, సేవాకాలం, తీర్థగోష్టి, 7 గంటలకు శ్రీరామయణ క్రతువు - హవనములు, 8.30 నిమిషాలకు మహాపూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. తర్వాత భక్తులకు సర్వస్వామి సర్వదర్శనాన్ని అందించారు. అనంతరం శ్రీస్వామి వారు ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీమీద మేళతాళాలతో సీతారామ చంద్రస్వామి వారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా ఏకశిల్పకళ్యాణమండపానికి ఉదయం 9.30 గంటలకు తీసుకుని వచ్చి పుష్కర పట్టాభిషేక మహోత్సవం తంతును ప్రారంభించారు. వేద మంత్రాలు, శ్రీరామనామంతో భద్రాద్రి దివ్యక్షేత్రం మారుమ్రోగింది. శ్రీరామమహాపట్టాభిషేక వేడుకను పురస్కరించుకుని ముందుగా పవిత్ర గోదావరి జలాలను వేదమంత్రోచ్ఛారణలు, మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ అర్చక స్వాములు ప్రధాన ఆలయానికి తీసుకొని వచ్చారు. అనంతరం ఆ పవిత్ర నదిజలాలతో స్వామి వారి పాదుకలకు భద్రుని కోవెలలో ప్రత్యేక స్నపనం నిర్వహించారు. పట్టాభిషేక మహోత్సవానికి ఛతుస్స ముద్ర జలములు, 12 ప్రసిద్ధ నదుల తీర్థములు, 12 పుణ్య పుష్కరిణుల తీర్థములను తీసుకుని వచ్చి స్వామి వారి ఆభరణాలను, ఆయుధాలు, వేదికకు స్థలశుద్ధి, ద్రవ్యశుద్ధి నిమిత్తం పుణ్యహావచనం నిర్వహించారు. చతుర్వేదాలను వేదపండితులు పఠించారు. అనంతరం పట్టాభిషేకం వీక్షించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపారు. ముందుగా శ్రీస్వామి వారికి బంగారు పాదుకలు సమర్పించగా, అనంతరం విశ్వక్సేనుడు అధిపతి అయిన రాజముద్రికను సమర్పించారు. సుదర్శనుడు అధిపతి అయిన రాజదండం, ఛామరం, ఛత్రం, ఖడ్గం, వెండి విసనకర్ర, మణిరత్న మాలిక సమర్పించి చివరిగా బంగారు కిరీటాన్ని ధరింపజేశారు. తరువాత ముత్యాల హారాన్ని సీతమ్మ వారికి సమర్పించగా, తన మెడలో ఉన్న హారాన్ని సీతమ్మవారు ఆంజనేయుడికి సమర్పించినట్లు అర్చకులు తెలియజేస్తూ పట్టాభిషేక ఘట్టాన్ని పూర్తి చేశారు. భక్తరామదాసు చేయించిన పచ్చలపతకం, శ్రీరామమాడ, చింతాకుపతకం ధరింపజేసి కుంభహారతి, నక్షత్ర హారతులను స్వామి వారికి సమర్పించి సంప్రోక్షణ గావించారు.

### రామయ్య సేవలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుక్రవారం భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవ స్థానంలో జరిగే పుష్కర సామ్రా జ్య పట్టాభిషేక మహోత్సవానికి హాజరయ్యారు. ముందుగా భద్రాచలం రామాయానికి చేరుకున్నారు. గవర్నర్‌కు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎస్పీ డా. వినీత్.జి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్. రమాదేవీ, అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో వేదమంత్రాలు, మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. దేవస్థానంలోకి ప్రవేశించిన గవర్నర్ దంప తులు అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ చేసి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మితాయారమ్మవారి, హనుమాన్‌లో దేవస్థానంలో వేదపండితులు గోత్రనామార్చన చేసి వేదాశీర్వచనం అందజేశారు. కార్యనిర్వహణాధికారి ఆర్. రమాదేవీ శాలువాతో ఘనంగా సత్కా రించి శ్రీసీతారాముల జ్ఞాపికను బహూకరించారు. తర్వాత మిథిలాస్టేడియం చేరుకుని పుష్కర పట్టాభిషేకానికి రామయ్యకు సమర్పించే పట్టువస్త్రాలను తీసుకువచ్చి సమర్పించారు. పట్టా భిషేక క్రతువును వీక్షించారు. ఈ మహోత్సవంలో గిరిజన, స్త్రీ శిశు శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి, కలెక్టర్ అనుదీప్, ఎస్పి వినీత్, ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు తదితరులు పాల్గొన్నారు.



పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవానికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, పక్కన మంత్రి సత్యవతిరాథోడ్


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD**
OA No. 726 of 2022
BETWEEN :
HDFC BANK LIMITED ...Applicant
AND
M/s. SBP INFRA PROJECTS PRIVATE LIMITED & OTHERS ... Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1. M/s. SBP INFRA PROJECTS PRIVATE LIMITED, Represented by its Authorised Signatory,** R/o. H.No 30-3/23, Plot No 23, Thirumal Nagar, Kanjiguda, Thirumalgerry, Hyderabad, Telangana-500015 **Also At:** H.No: 8-5-367/10a, Hasmathpet, 907 Mansrovar Height, Secunderabad, Telangana -500015. **Also At:** Flot No-907, Manasarover Heights-2, Block 7, Rtc Colony, Triumalagiri, Hashmadpet, Secunderabad, Telangana-500015.
**2. ERRABALLI RAMA DEVI, D/o. Prakash Rao Amamaneni,** R/o. H No 30-3/23, Plot No 23, Thirumal Nagar, Kanjiguda, Thirumalgerry, Hyderabad, Telangana-500015. **Also At:** H.No: 8-5-367/10a, Hasmathpet, 907 Mansrovar Heights, Secunderabad, Telangana-500015
**3. ERRABALLI GOPAL RAO,** R/o. Flat No. 907, 7th Block, Manasarovar Heights, Phase- Ii, R.T.C Colony, Thirumalagiri, Secunderabad, Andhra Pradesh-500015. **Also At:** H.No: 8-5-367/10a, Hasmathpet, 907 Mansrovar Heights, Secunderabad, Telangana -500015.
**4. MY HOME INDUSTRIES,** Rep. by its Authorized Signatory, Srinagar Colony Road, Mellachervu, Nalgonda Dist, TS-508246.

Please take the summons in the above **O.A.No.726/2022** filed by the Applicant for Recovery of money of **Rs.2,01,62,638.31/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vartha Telugu Daily"** newspaper and posted the matter to **28-04-2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such specified by application under serial number 3A of the original application, pending hearing and disposal of the application for the attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **28-04-2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
**Given under my hand and seal of this Tribunal on this the 27th Day of February, 2023.**
(BY ORDER OF THE TRIBUNAL)
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-II
HYDERABAD



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL- II TRIVENI COMPLEX, 3RD FLOOR, ABIDS AT : HYDERABAD**
**O.A. NO. 3942 OF 2017**
BETWEEN :
M/s. ICICI Bank Ltd. ...Plaintiff
AND
Mohd. Waseem ...Defendant
To,
**Mr. Mohd. Waseem**
S/o. Saleem Mohd., Aged about 38 years, Occ. Private Employee, R/o. 9-4-87/1/1/A/1, Al Kareem Colony, Toli Chowki, Hyderabad
The Applicant bank has filed the above Original Application No. 3942 of 2017 against you for recovery of money **Rs. 11,11,590.14/-**. The said matter is posted before the Hon'ble Tribunal on **28-04-2023** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble Tribunal on the above said date at **10.30 A.M.** either in person or through your counsel, failing which the O.A. will be heard and decided in your absence as per law.
BY ORDER OF THE HONOURABLE COURT
Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H. No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 500 082



**IN THE COURT OF THE HON'BLE XVIII SENIOR CIVIL JUDGE : CITY CIVIL COURT : AT HYDERABAD**
**O.S. NO. 75 OF 2018**
BETWEEN :
M/s. ICICI Bank Limited
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad.
Rep., by its Debt Manager & G.P.A. Holder, Sri Venkatesh Prodduturi, S/o. Sri. Nagesh Prodduturi, Aged 28 years, Occ. Debt Manager, R/o. Hyderabad ...PLAINTIFF
AND
Mr. Kancharla Srinivas
To,
Kancharla Srinivas
S/o. Kancharla Anjaneyulu
Aged about : 44 years,
Occ. Private Employee
R/o. Flat No.202, Plot 729, Gokul Plots, Venkatramana Colony, KPHB Colony, Hyderabad 500072 ...DEFENDANT
The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted to **17-04-2023** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10:30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.
BY ORDER OF THE HONOURABLE COURT
Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H. No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 82



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II, 1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD**
OA No. 142 of 2023
BETWEEN :
HDFC BANK LIMITED ...Applicant
AND
Mr. KVVSG NAGARAJA ... Defendant
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**Mr. KVVSG NAGARAJA, S/o. SATYNARAYANA GUPT KARUMURI,** H No 1-8-745 10srt, Flat No 101, Royal Residency, Prakash Nagar, Near Almas Hotel, Hyderabad, Telangana, 500016. **Also At:** R/o. 30-10-35, TMG, Tirumalagiri, Hyderabad, Telangana-500015. **Also At:** R/o. D No 12 11 615/A, P No 26, Aruna Enclave, Tirumalagiri, Secunderabad, Hyderabad, Telangana-500015.

Please take the Summons in the above **O.A. No. 142/2023** filed by the applicant for recovery of money of **Rs. 43,41,935.51/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vartha Telugu Daily"** and posted the matter in **08-05-2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such specified by application under serial number 3A of the original application, pending hearing and disposal of the application for the attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **18-05-2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
**Given under my hand and seal of this Tribunal on this the 27th Day of March, 2023.**
(BY ORDER OF THE COURT)
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-II
HYDERABAD



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II AT :TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD**
O.A. No. 97 of 2023
Between :
HDFC Bank Ltd., ...Applicant
And
Mr. Nadipalli Avinash ... Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**Mr. Nadipalli Avinash, S/o. Sanjeeva Rao,** Aged About 35 Years, Occ : Business, R/o. Flat No. 202, Rohit Swarna Sai Apts, Bagh Ameeri, Kukatpally, Hyderabad - 500072. **Also at : Mr. Nadipalli Avinash,** C/o.H. No. 15-21-7, Near HDFC ATM, Balaji Nagar, Kukatpally, Hyderabad - 500072, **Also at : Mr. Nadipalli Avinash,** C/o. H. No. 2-39, Shivalayam Road, Marlapadu, Khammam - 507303 ....Defendant/s

Please take the summons in the above **O.A.No.97/ 2022** filed by the Applicant for Recovery of money of **Rs.20,00,000/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily, newspaper and posted the matter to **04/05/2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such specified by application under serial number 3A of the original application, pending hearing and disposal of the application for the attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **04/05/2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined.
**Given under hand and seal of this Tribubal on this day 20th of March, 2023.**
(By order of the Court)
Signature of the Officer
Authorised ot issue Summons



తెలంగాణ ప్రభుత్వం
**దమ్మాయిగూడ మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన మరియు కొటేషన్ ప్రకటన**

దమ్మాయిగూడ మునిసిపాలిటీ కమిషనర్ పనుల నిమిత్తం నమోదిత కాంట్రాక్టరుల నుండి టెండర్లు కోరుతున్నారు. క్ర.సం.1. వివరణ: మునిసిపల్ సాధారణ నిధులతో పై మునిసిపాలిటీలో హరిదాస్‌పల్లి గ్రామం దగ్గర సర్వే నం. 142, 143 వద్ద FSTP & జంతు సంరక్షణ కేంద్రం, వైకుంఠధామంనకు C&D వేస్టర్/గ్రేవెల్ నింపుట. 2) వివరణ: స్థలం మరియు ఇతర అటువంటి అవసరాలను బట్టి సులువుగా అమర్చే స్టోరేజ్ ర్యాక్స్ సరఫరా. 1వ పని రకం: టెండర్ ప్రకటన-పనుల సంఖ్య 2, అంచనా మొత్తం లక్షలలో 10.00. 2వ పని రకం: కొటేషన్ ప్రకటన-పనుల సంఖ్య 1. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ: 01.04.2023 ఉ.10.00గం. 2) బిడ్ దాఖలు ముగింపు తేదీ: 06.04.2023 మ.02.30గం. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. తదుపరి స్పష్టతలకు దమ్మాయిగూడ మునిసిపాలిటీ, SBI ఎదుట, దమ్మాయిగూడ 'X'రోడ్, R/o కార్యాలయాన్ని లేదా ఫోన్ నెం.+919154075626, +919154075627 సంప్రదించవచ్చును.

సం/-. మునిసిపల్ కమిషనర్, దమ్మాయిగూడ మునిసిపాలిటీ.
DIPR.No.14002-PP/CL/Advt/1/2022-23 తేది: 31.03.2023

వార్త


ఈ ప్రపంచాన్ని సరిదిద్దాలని కృషి చేయడాన్ని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదు.

-మోలియర్

# విద్యావ్యాపారాన్ని అడ్డుకోలేమా?


ఆశ అత్యాశగా మారితే అవకతవకలకు, అవినీతికి అడ్డూఅదుపు లేకుండా ఉండదంటారు. అత్యాశకాస్త దురాశగా రూపాంతరం చెందితే ఎలాంటి ప్రమాదకరమైన దుష్పరిణామాలు దాపురిస్తాయో వేరే చెప్పక్కర్లేదు. దురదృష్టం కొద్దీఈ పరిస్థితి విద్యావిధానంలో చోటు చేసుకుంటుంది. రాత్రికి రాత్రే కోట్లు సంపాదించి తెల్లవారే సరికి కుబేరుల అవతారం ఎత్తాలని ఆరాటపడే దురాశపరులు మొత్తం విద్యావ్యవస్థ ప్రమాణాలను అడుగంటిస్తున్నారేమోననిపిస్తున్నది. అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచి సమాజ అభ్యున్నతికి ఉపయోగపడేలా విద్యార్థినీవిద్యార్థులను తీర్చిదిద్దే విధంగా ఉండాల్సిన విద్యావిధానం వ్యాపార వస్తువుగా మార్చివేశారు. లక్ష్మీ ప్రసన్నులకే సరస్వతీకటాక్షం అన్నట్లుగా పరిస్థితి తయారైంది. డబ్బున్నవారికే నాణ్యమైన విద్యలభిస్తుంటే సామాన్యులకు అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. విద్యను కొనుక్కునే సంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. ప్రజల అవసరాలను, ప్రభుత్వరంగంలో పడిపోయిన విద్యా ప్రమాణాలను ఆసరాగా తీసుకొని కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారు.
ఇప్పుడు ప్రస్తుతం ఈ విద్యాసంవత్సరం ఇంకా పూర్తి కాలేదు. పరీక్షలు జరుగుతున్నాయి.అయినా వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజుల వసూళ్ల కార్యక్రమం ఆరంభమైంది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి పరిస్థితులే నెలకొంటున్నాయి. విధిలేని పరిస్థితుల్లో కొందరు తల్లిదండ్రులు ప్రైవేట్ సంస్థలు అడిగిన ఫీజులు చెల్లిస్తుండగా మరికొందరు చెల్లించలేమంటూ గతంలో రోడ్లమీదకు వచ్చి నిరసనధ్వనులతో ఉద్యమాలు కూడా చేశారు. మరొకపక్క విద్యార్థి సంఘాలు రగిలిపోతున్నాయి. ప్రైవేట్ విద్యావ్యాపారం అధికారులు అదుపు చేయలేనంత స్థాయికి ఎదిగిపోయింది.
కొన్ని సందర్భాల్లో కొన్ని ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలే ప్రభుత్వ యంత్రాంగాన్ని నియంత్రిస్తున్నాయేమోననిపిస్తున్నది. ఈ వ్యాపారం ఇంత బరితెగించిపోవడానికి ముందుగా నిందించాల్సింది పాలకులనే. ప్రభుత్వరంగంలో పాఠశాలల్లో ప్రమాణాలు అడుగంటడంతో సామాన్యులే కాదు రోజువారీ కూలీలు సైతం ప్రైవేట్ విద్యపై మొగ్గు చూపుతున్నారు. అవునన్నా కాదన్నా ఏ అవకాశం లేక ఆర్థిక స్తోమత లేనివారే మరో గత్యంతరం లేక విధిలేని పరిస్థితుల్లో సర్కారు బడులకు పంపుతున్నారు. ప్రభుత్వంలోని కొందరు పెద్దలు మరికొందరు అధికారులు స్వలాభాపేక్షతో ఒక వ్యూహం ప్రకారం ప్రభుత్వరంగాల్లో విద్యాప్రమాణాలు దిగజార్చుతున్నారేమోననే ఆరోపణలను కొట్టివేయలేం. కొన్ని పాఠశాలల్లో గత నాలుగైదేళ్లుగా పరిశీలిస్తే వంద,రెండువందల శాతం వరకు పెంచిన యాజమాన్యాలున్నాయి. అంతేకాదు పుస్తకాలు తాము చెప్పినవే, తమవద్దనే, తాము నిర్ణయించిన ధరకే కొనాలనేది కొన్ని పాఠశాల యాజమాన్యాలు నిబంధనలు విధిస్తున్నాయి. స్కూల్ యూనిఫారమ్ దుస్తుల ఎంపిక నుండి చివరకు బ్యాడ్జీల అమ్మకాల్లో కూడా కమిషన్‌లకు అలవాటుపడిన యాజమాన్యాలు కూడా లేకపోలేదు. ఈ దోపిడీ ఇంత బహిరంగంగా జరుగుతున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం.చట్టాలు లేవని కాదు. ఉన్న చట్టాలు అమలు చేసే సత్తా అధికార గణానికి లేదేమోననిపిస్తున్నది. 1983లోనే చర్యలు తీసుకోవాలని పావులు కదపడం ఆరంభించారు. అప్పట్లోనే కొన్ని నిబంధనలు విధించారు.క్యాపిటేషన్ పేరుతో వసూలు చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవడం ఆరంభించారు. అది త్రికరణశుద్ధిగా అమలు చేయలేకపోయారు. 1984లో ఏకంగా ఒక జీవో జారీచేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే ప్రైవేట్ యాజమాన్యాలపై ఉక్కుపాదం తప్పదన్నట్లు హెచ్చరికలు జారీ చేశారు. ఆ తర్వాతఎన్నో ప్రకటనలు వెలువడ్డాయి. అవన్నీ ఉత్తరకుమార ప్రగల్భాలనితేలిపోయింది. ఆతర్వాత 2007లో ఎనిమిది మంది సభ్యులతో కమిటీని నియమించారు.కమిటీ సమగ్ర అధ్యయనం అనంతరం నివేదిక ప్రభుత్వానికి సమర్పించింది. ఆయా స్కూళ్లు కల్పిస్తున్న సౌకర్యాల ప్రకారం ఎ,బి,సి అంటూ మూడు కేటగిరులుగా పాఠశాలలనువిభజించారు. దీనిప్రకారం యేయే స్కూళ్లు ఎంతెంత ఫీజులు వసూలు చేయాలో సూచిస్తూ నివేదికలు ఇచ్చారు.ఆతర్వాత కూడా మరెన్నో జీవోలు వచ్చాయి. కానీ ఇవేమీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఒర్లిఒర్లివారుపోతారు వండుకతిని వీరుపోతారన్నట్లు పాలకుల హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. ఫీజుల వసూళ్లు ఏమాత్రం తగ్గడం లేదు.వారు అలాఎందుకు మాట్లాడుతున్నారో తమకు తెలుసు. వారికీ తెలుసు అన్నట్లుగా కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి. ఇందులో ప్రైవేట్ యాజమాన్యాలను తప్పుపట్టాల్సిన పనిలేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చి అంగడి సరుకుగా స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశాలు కల్పించిన పాలకపెద్దలనే నిలదీయాలి. కొత్త చట్టాలు తీసుకువస్తామంటూ భయపెట్టాలనుకునే రోజులు పోయాయి. ఉన్న చట్టాలను అమలు చేయలేనివారు కొత్త చట్టాలు ఎలా తెస్తారు.తెచ్చినా ఏమేరకు అమలుచేస్తారు. అంతేకాదు ఆ చట్టాల నుంచి ఎలా తప్పించుకోవాలో తెలుసుకోలేని అమాయకులు కాదు. శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టాల్లోని లొసుగులను వాడుకునేందుకు మార్గాలను అన్వేషించక మానరు.వారికి మార్గాలు చూపించేవారు ప్రభుత్వంలోనే కొందరు ఉంటారు.ఇప్పుడు కావాల్సింది కొత్తచట్టాలు, హెచ్చరికలు, పత్రికాప్రకటనలు కాదు. నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు వసూలు చేస్తున్నయాజమాన్యాల గురించి తెలియంది కాదు. అది తెలుసుకోవడం కూడా పెద్దకష్టం కాదు.

ప్రతీకారాన్ని తీర్చుకుంటే ప్రతి వ్యక్తి తన శత్రువుతో సమానుడే. కాని దాన్ని వదులుకుంటే అతనికన్నా గొప్ప వాడవుతాడు.



బేకన్

ఎవరైనా పొరపాటు చేయవచ్చు. అయితే ఒక్క అవివేకి తప్ప మరెవ్వరూ దానిని కొనసాగించలేరు.



సిసిరో

# ప్రజావాక్కు

## అమ్మో! ఏప్రిల్ ఒకటో తారీఖు

కొత్త ఆర్థిక సంవత్సరం సామాన్యులను పెరిగినధరలతో స్వాగతం పలుకుతుంది. జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాధికార సంస్థ సగటున ఐదు శాతం వరకు అధికంగా టోల్‌టాక్స్‌లు వసూలు చేయాలని నిర్ణయించింది. వివిధ రకాల మందుల ధరలు కూడా సుమారు 12 శాతం దాకా పెరగనున్నాయి. పెయిన్‌కిల్లర్స్,గుండె జబ్బులకువాడే మందులు, యాంటీ బయాటిక్స్,బిపి,షుగర్ వంటి వ్యాధులకు ఉపయోగించే టాబ్లెట్ల ధరలు మరింత ప్రియంకానున్నాయి. యూపిఐ లావాదేవీలపై ఏప్రిల్ ఒకటి నుంచి ఫీజులు వసూలు చేయనున్నారు. రూ.2వేలు, ఆపై లావాదేవీలపై 1.1 శాతం వరకు ఇంటర్ చేంజ్ రుసుముగా వసూలు చేయనున్నట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. వ్యాపార లావాదేవీలపై ద్రవ్యోల్బణం జోరందుకుని సేవలు ఖరీదవుతున్న తరుణంలోవినియోగదారులకు పెరగనున్నధరలు అదనపు భారమే.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## వీధి దీపాల కోసం కోర్టుకు వెళ్లాలా?

రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాల కోసం హైకోర్టు ఆదేశించినా దీపాలు ఏర్పాటు చేయకపోవడం, ఆపైన సిఆర్‌డిఎ కమిషనర్‌ని స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు ప్రారంభించారు. నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయాల్సిన వీధి దీపాలకు ఇంత రభస జరిగితేగానీ పరిష్కారం లభించలేదు.ఇక ఈపాలకులు మూడురాజధానులు కడతామంటే ఎవరైనా నమ్ముతారా? ఇటువంటి బాధ్యతారాహిత్య పాలన గతంలో ఎన్నడూ చూడలేదు. కనీసం అధికారులు కూడా సిగ్గుపడడటం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## చరిత్రను వక్రీకరించడమే

ప్రస్తుత భారత ప్రధానమంత్రిగారు ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని పేరు నుండి గాంధీపేరుని తొలగించి నెహ్రూ పేరును పెట్టుకోమని అడగడం, పార్లమెంటులో ఇంటి పేరుని బట్టి ప్రతిపక్ష నాయకుడిని అపహాస్యం చేయడం చాలా బాధాకరం. ఏ కొద్దిపాటి విచక్షణాజ్ఞానం ఉన్న ఏ మనిషికైనా భారతదేశంలో కుటుంబాలు బంధాలు విలువలు తెలిసి ఉంటే పెళ్లయిన అమ్మాయికి వారి అత్తారింటి పేరు ఉంటుంది. వారి బిడ్డలకు ఆ ఇంటిపేరే ఉంటుంది. కానీ అమ్మాయి ఇంటిపేరు ఉండదు కదా.చరిత్రను వక్రీకరించాలని మంచివారిని చెడ్డవారిగా చిత్రీకరించడం ఏమాత్రం భావ్యంకాదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## ఆదేశాలతో సరి?

ఇక నుంచి ప్రతి సంవత్సరం మూడు నెలలు భూసార పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి తాజాగా ఆదేశించారు.ఈ భూసార పరీక్షలు గత ప్రభుత్వంలో యేటా క్రమం తప్పకుండా నిర్వహించేవారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వాస్తవం చెప్పాలంటే గత నాలుగు సంవత్సరాల నుంచి నామమాత్రంగా కూడా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. సిబ్బందికొరత,ప్రయోగశాలల్లో సదుపాయాలుమృగ్యం. ఇవేమీ సమీక్షించకుండా ఊరికే ఆదేశాలు ఇస్తే ప్రయోజనం లేదు. అధికారులు ముఖ్యమంత్రి మెప్పుకోసం ఏదో కాకి లెక్కలు చెప్పడం తప్పితే క్షేత్రస్థాయిలో వాస్తవాలు భిన్నంగా ఉంటున్నాయి.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## చిన్న తప్పుకి పెద్ద శిక్ష

లండన్‌లో తాను మాట్లాడిన దానికి లోక్‌సభలో సమాధానం చెబుతానన్నారు రాహుల్‌గాంధీకాని బిజెపి నాయకులు ఆయనకు అవకాశం ఇవ్వలేదు. అనర్హతవేటుతో లోక్‌సభలో అడుగు పెట్టకుండా చేశారు. హైకోర్టులోను తీర్పుకు వ్యతిరేకంగా వస్తే రాహుల్ జైలులో కూర్చుండవలసి వస్తుంది. ఎనిమిదేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా ఉండదు. 2019 ఎన్నికల ర్యాలీలో మోడీ పేరుగలవారిని చిన్నమాట అనటమో దీనికంత టికికారణం. గతంలో ఎన్నోసార్లు బిజెపికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపిలు,మంత్రులు,ముఖ్యమంత్రులువిద్వేషపూరితమైన మాటలు మాట్లాడారు. తమ మాటలతో ప్రత ర్థి పార్టీలకు చెందిన వారిని అతి దారుణంగా అవమానించారు. అయితే వీరికి ఎటువంటి శిక్షలు పడలేదు. పదవులూ పోలేదు. కానీ ఉన్నదున్నట్టు మాట్లాడిన రాహుల్ గాంధీకి మాత్రం అనర్హత వేటు జైలుశిక్ష. ఇదెక్కడి న్యాయం.

-మిథునం, హైదరాబాద్

## బస్సుల టైంటేబుల్

తెలంగాణ రాష్ట్రంలోని 12,769 నోటిఫైడ్ గ్రామపంచాయతీలో ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి. ప్రతి గ్రామంలో ప్రజలకుబస్సుల టైంటేబుల్ తెలియచేసే చార్టు గ్రామపంచాయతీలో, మినీబస్‌స్టాప్ బస్సులు ఆగే స్థలంలో ప్రదర్శించాలి. దీనివలన ప్రయాణికులకు విద్యార్థులకు,వ్యాపారస్తులకు, ప్రయాణ సమయపాలన సౌకర్యంగా ఉంటుంది.ఆర్టీసీ అధికారులు ప్రతిగ్రామంలోబస్సుల సమయపాలన టైంటేబుల్ ప్రదర్శించాలి. బస్సు సమయాల్లో మార్పులను ఎప్పటికప్పుడు చార్టుబోర్డులో ప్రదర్శించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చిత్తశుద్ధి చూపండి.. ఈ దారుణాలనాపండి

**ఈ విషసంస్కృతి పెరిగే సూచనలు కన్పిస్తున్నాయి. ఇది ఆందోళనకరమైన పరిణామం. చిన్న చిన్న కారణాలతో హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి. నేరం చేస్తే చట్టం నుంచి తప్పించుకోలేం. యేళ్లతరబడి జైలులో మగ్గాలనే భయం ఉండాలి. కానీ ఇప్పుడా పరిస్థితులు లేవు. రాజకీయ, ఆర్థికబలం ఉంటే ఎలాంటి నేరం నుంచి అయినా తప్పించుకోలేమనే నమ్మకం పెరిగిపోతున్నది.**

దామెర్ల సాయిబాబ

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధిచెంది ఆధునిక పరిజ్ఞానం, విజ్ఞానం ఆర్జించేకొద్దీమంచేదో, చెడేదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోనిపిస్తున్నది. ఇటీవల జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనే కాదు, ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి.గత నాలుగైదువారాలుగా తెలుగు రాష్ట్రాల్లో జరిగిన సంఘటనలు ఒక్కసారిగా ఉలిక్కిపరుస్తున్నాయి. ఈ దారుణాలను నిరోధించలేరా? ఇవి నిరాటంకంగా జరగాల్సిందేనా? ఇంకెంత మంది బలికావాలి? తదితర ప్రశ్నలకు జవాబులు లేకుండాపోతున్నాయి. మనుషుల ప్రాణాలకు విలువ లేకుండాపోతున్నది. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో గడ్డిపరకను పొలం నుంచి పీకివేసినట్లు అతి కిరాతకంగా మట్టుపెడుతున్నారు. చివరకు చిన్నచిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరొకపక్క కన్నుకు కన్ను, కాలుకు కాలు అనే అటవీక న్యాయాన్ని కూడా అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. నిన్న బుధవారం భూపాలపల్లిజిల్లాలో ఒక వ్యక్తి ఇంటర్మీడియేట్ చదువుతున్న తన సొంతకుమార్తెను, భార్యను అత్యంత కిరాతకరంగా నరికిచంపాడు. కేవలం మద్యం తాగేందుకు అడిగిన డబ్బులు ఇవ్వనందుకు భార్యపై దాడి చేసి విక్షణారహితంగా నరుకుతుండగా తల్లిని కాపాడేందుకు కుమార్తె అడ్డుపోవడంతో ఆమెను కూడా నరికివేశాడు. ఆ తరువాత కుమారుడిపై దాడికి తెగబడడంతో పారిపోయి తప్పించుకొన్నాడు. నిందితుడిని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. అంతకుముందు కర్నూలు జిల్లాలో వివాహమైన రెండు వారాలకే నవ వధువును, ఆమె తల్లిని కొత్త పెళ్లికొడుకు, ఆయన తండ్రి కలిసి దారుణంగా కత్తితో పొడిచి హతమార్చారు. పెళ్లికుమార్తె తండ్రిపై సైతం దాడికి పాల్పడగా ఆయన గాయాలతో తప్పించుకున్నాడు. హైదరాబాద్ శివారులో ప్రేమకు అడ్డువస్తున్నాడనే అనుమానంతో ఒక యువకుడు తన స్నేహితుడ్ని దారుణంగా హత్యచేయడమే కాదు తల, గుండె లాంటి శరీరభాగాలను వేరుచేశాడు. ఇక నిన్నసంగారెడ్డి జిల్లాలో ఝరాసంఘం మండలం, బద్దిపూడులో పంట పొలంలో ఏర్పడిన చిన్న తగాదా సొంత పెద్దనాన్ననే హత్యచేశాడు. మంగళవారం మధ్యాహ్నం పెద్దనాన్న చంద్రయ్య పొలానికి పోతున్నాడని తెలుసుకున్న నిందితుడు స్కూటర్‌ను అడ్డగించి తల్వార్‌తో మెడపై వేటువేసి తలామొండెం వేరు చేశాడు. ఆ తర్వాత చంద్రయ్య తలతో ఊరిమధ్యలో ఉన్న బసవేశ్వర విగ్రహం వద్దకు తీసుకువచ్చి తానే చంపినట్లు ప్రకటించి ఆ తర్వాత తలతోపాటు ఆటోలో వెళ్లి రోడ్డుపక్కనే పడేసినట్టు పోలీసుల కథనం. అంతకుముందు నల్గొండజిల్లా త్రిపురార మండలం అంజనపల్లిలో ఒక యువకుడిని హత్యచేసి సెప్టిక్ ట్యాంక్‌లో పడేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో మంగళవారం బీమా డబ్బుకోసం కన్నతండ్రినే హత్యచేసి రోడ్డుప్రమాదంగా నమ్మించే ప్రయత్నం చేశాడో ప్రబుద్ధుడు.రెండో కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కడపజిల్లా పులివెందులలో పట్టపగలుఅందరు చూస్తుండగా ఒక యువకుడు జరిపిన కాల్పుల్లో మరొకరు మృతి చెందగా ఇంకొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక యువకుడు పెండ్లికి నిరాకరించిందని యువతిపై బెంగళూరులో ఒక్కసారిగా దాడిచేసి ఏకంగా పదహారుసార్లు కత్తితో కర్కశంగా పొడిచాడు. అందరూ చూస్తుండగానే రక్తపుమడుగులో ఆ యువతి కూలిపోయింది. నిందితుడు శ్రీకాకుళానికి చెందిన వ్యక్తికాగా, మృతిచెందిన యువతి కాకినాడ నివాసి. ఇలా ఏదో ఒకరోజు కాదు నిత్యం ఇలాంటి దారుణాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. అంతకుముందు హైదరాబాద్‌నగర శివారు కూకటిపల్లిలో భార్యను కన్నబిడ్డను,అత్తను రాక్షసుడిగామారిన భర్త అత్యంత కిరాతంగా మట్టుపెట్టాడు. ఒకరి తర్వాత ఒకరిని నిర్దాక్షిణ్యంగా హతమార్చాడు. గచ్చిబౌలిలో ఒక మహిళను ముక్కలు ముక్కలుగా నరికి సంచిలోవేసి మూటకట్టి పడేశారు. చనిపోయిందెవరో తెలుసుకోవడానికి కూడా పోలీసులకు సవాల్‌గా మారింది. ఇక

## ఒక్క మాట

దేవరకొండకు చెందిన ఒక గిరిజన యువతిని బండరాళ్లతో కొట్టిన సంఘటన కలకలం రేపింది. ఇలా నేరాలు పెరగడానికి కారణం, కారకులను అన్వేషిస్తే ముందుగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది పాలకులనే. నేరప్రవృత్తి జరుగుతున్న మాట వాస్తవమే కావొచ్చు. క్షణికావేశాలకు మద్యం, మాదకద్రవ్యాలు తోడవుతున్న మాట కాదనలేని నిజం.ఈ మాదకద్రవ్యాలను నియంత్రించడంలో పాలకులు విఫలమవుతున్నారు.ఇక మద్యం విషయంలో పాలకులే ఆదాయం కోసం పెంచి పోషిస్తున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించి ప్రభుత్వమే తాగండి, తాగించండి అన్నట్లు వ్యవహరిస్తున్నది. ఇక ఆ విషయాలు అలా వదిలేస్తే చట్టంలోని లోపాలు కూడా నేరస్తుల్లో చట్టంపట్ల భయం, భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో కూడా పోలీసులు అంతగా సఫలం కాలేకపోతున్నారు. గతంలో కంటే శిక్షల శాతం పెరిగినా నేటికి అధికశాతం కేసులు వీగిపోతున్నాయి.ఇందుకు దర్యాప్తులు, విచారణలో జరుగుతున్న జాప్యం ఒక కారణం కాగా, అవినీతి, ఆశ్రితపక్షపాతం,రాజకీయ జోక్యం కూడా ఇంకో కారణంగా చెప్పొచ్చు. గతంలో విజయవాడలో జరిగిన ఆయేషా కేసునే తీసుకుందాం. హాస్టల్లోనే మానభంగం చేసి హత్యచేశారు. అప్పట్లో అది పోలీసు శాఖకు సవాల్‌గా పరిణమించింది. దీంతో పెద్దల హస్తం ఉందని కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో నిందితుడైన వ్యక్తిని నిర్దోషిగా కోర్టు ప్రకటించింది. దీంతో అసలు దోషి ఎవరో ఇప్పటికీ వెలుగు చూడలేదంటే ఏమనుకోవాలి? మళ్లీ న్యాయస్థానం జోక్యం చేసుకుంది. ఏదిఏమైనా అప్పటి ఆయేషాహత్య, నిన్న అనూష హత్య, ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయి. రక్తంపంచి పెంచిన బిడ్డలు ఇలా అర్థరహిత ఉన్మాదానికి బలైతే ఆ తల్లుల గర్భశోకాన్ని తీర్చేదెవరు? ఏమిచ్చి తీరుస్తారు? ఇలా ఎన్ని కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయో చెప్పలేం. పోలీసుల దృష్టికిరాని,వెలుగుచూడని కేసులు ఎన్నోఉన్నాయి. విషసంస్కృతి అంతకంతకు పెరిగిపోతుందనేందుకు వరుసగా జరుతున్న సంఘటనలు వెల్లడిస్తున్నాయి.సాంకేతికంగా ఎంతోఅభివృద్ధి సాధించాం, విద్యావిధానంలో ఎన్నో మార్పులు చేసుకుంటున్నాం. మనతెలుగు రాష్ట్రాలకు చెందిన ఒకరిద్దరు కాదు వేలసంఖ్యలో ఎంతో ప్రతిభావంతులైన యువతీయువకులు అహర్నిశలు కష్టపడి విదేశాల్లో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఐటిరంగంలో కానీ, వైద్యరంగంలో కానీ మరెవరికి తీసిపోని విధంగా తెలుగు రాష్ట్రాల గౌరవప్రతిష్టలకు ప్రపంచపటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిపెడుతున్నారు. మరొకపక్క పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలను విస్మరించి మంచి చెడులను పట్టించుకోకుండామద్యం, మాదకద్రవ్యాల మత్తులో పడి జోగుతూ ఏంచేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న యువకుల సంఖ్య తక్కువేమీ కాదు. ఇలాంటివారే చేయరాని, చేయకూడని పనులు చేస్తూ పతనం అంచుకు చేరుకుంటున్నారు. అదే జీవితమనే భ్రమలో విహరిస్తూ సభ్యసమాజం తలవంచుకునేలా ప్రవర్తిస్తున్నారు. ఈ విషసంస్కృతి పెరిగే సూచనలు కన్పిస్తున్నాయి. ఇది ఆందోళనకరమైన పరిణామం. చిన్న చిన్న కారణాలతో హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి. నేరం చేస్తే చట్టం నుంచి తప్పించుకోలేం. యేళ్లతరబడి జైలులో మగ్గాలనే భయం ఉండాలి. కానీ ఇప్పుడా పరిస్థితులు లేవు. రాజకీయ,ఆర్థిక బలం ఉంటే ఎలాంటి నేరం నుంచి అయినా తప్పించుకోగలమనే నమ్మకం పెరిగిపోతున్నది. దీనికితోడు రాజకీయాలకు అతీతంగా ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా దృఢచిత్తంతో,నిజాయితీతో నిర్భయంగా నిష్పక్షపాతంగా వ్యవహరించగలిగే అధికారులు కరవైపోయారు. రాజకీయనాయకుల దయాదాక్షిణ్యాలపై పోస్టింగులు తెచ్చుకుంటూ వారి పెదవుల కదలికలకు అనుగుణంగా నడుచుకునే ఈ దురదృష్టపు రోజుల్లో ఆ సేవానిరతి ధైర్యసాహసాలను ఆశించడం పొరపాటే అవుతుంది.అలాంటి సమర్థులైన నీతి నిజాయితీ పరులైన అధికారులు అసలు లేరని చెప్పడంలేదు. కానీ వారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నది. ఏదిఏమైనా నేరాలను నియంత్రించడం త్రికరణశుద్ధిగా రాజకీయాలకు అతీతంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఉక్కుపాదం మోపితే తప్ప ఈ దారుణాలు ఆగే పరిస్థితి కన్పించడం లేదు. ●

# చైనా కొత్త నేస్తం హోండురస్


కనుమ ఎల్లారెడ్డి

హోండురస్ మధ్య అమెరికాలో కరేబియన్ సముద్ర తీరంలో ఉంది. ఇది స్పానిష్ పాలన నుండి క్రీస్తు శకం 1821లో స్వాతంత్ర్యం పొందింది. రాజధాని టిగుసిగల్పా. కరెన్సీ లెంపిరా, భాష స్పానిష్. హోండురస్‌లో అరటి విరివిగా పండుతుంది. అదేవారి ప్రధానమైన,ముఖ్యమైన పంట. అరటితోపాటు పొగాకు, పత్తి, మొక్కజొన్న,కాఫీ కూడా పండిస్తారు. ఇటీవల చైనా రాజధాని బీజింగ్‌లో ఇరుదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. చైనా విదేశాంగ మంత్రి అయిన క్విన్‌గాంగ్, హోండురస్ విదేశాంగ మంత్రి ఎడ్యూరా రోరైనా దౌత్యసంబంధాలు ఏర్పరచుకోవాలని నిర్ణయించారు. ఇరువురు కలిసి పనిచేయాలని, కొన్ని ఒప్పందాలపై కూడా సంతకాలు చేసుకున్నారు. మా ఇద్దరి కలయిక నూతన శకానికి నాంది అని ప్రకటించారు. ఒకరి సార్వభౌమత్వం,ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకోవాలని తీర్మానించారు. ముఖ్యంగా ఒకరి అంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోవడం తగదు అని పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, రిపబ్లిక్ ఆఫ్ హోండురస్ మధ్య బలమైన దౌత్యబంధం ఏర్పాటు అయింది. అయితే ఇది ఎంతకాలం ఉంటుందో చెప్పడంకష్టం. ఏదో లాభం ఆశించే చైనా హోండురస్‌తో జతకట్టింది. ప్రాదేశిక సమగ్రత అంటూ హోండు రస్‌ను కట్టిపడేసింది. అసలు కరేబియన్ దేశాలతో ఎన్నడూ చైనా ఒప్పందం చేసుకున్న దాఖలాలు లేవు. ఇప్పుడు ప్రస్తుతం హోండురస్‌తో జతకట్టింది అంటే అక్కడ విరివిగా పండుతున్న అరటితోటల విషయం కావొచ్చు. అలాగే కాఫీ, మొక్కజొన్న పం టల గురించి కావొచ్చు. తమ దేశ పౌరులకు కావలసిన ధాన్యం మొక్కజొన్న. మొక్కజొన్న హోండురస్‌లో బాగానే చెప్పుకో దగ్గస్థాయిలో పండుతుంది.ఆ అవసరం నిమిత్తం హోండురస్‌తో కొత్త పల్లవి అందుకుని స్నేహాన్ని కాంక్షిస్తుంది. హోండురస్ మాత్రం ఆసియాలో అత్యంత బలమైన దేశం చైనాతప్పా మరొకటి లేదని పేర్కొంది. తమ దేశభద్రత దృష్ట్యా చైనాతో చేతులు కలపవలసి వచ్చింది. ఈ చర్యలన్నింటిని భారత్, అమెరికా గమనిస్తున్నాయి. హోండురస్ దగ్గర ఎటువంటి మారణాయుధాలు లేవు. తమ దేశ భద్రత కోసమే హోండురస్, చైనా అక్కున చేరింది అనేది సుస్పష్టం. అందుకే చైనా ప్రాదేశిక సమగ్రత, దేశాల అక్రమణ వంటి చర్యలకు ఎవరు పూనుకోరాదని సెలవిచ్చింది. చైనా మాటలు ఎంతవరకు నమ్మశక్యంగా ఉంటాయో హోండురస్‌కు తెలియదు. ఒక అగ్రదేశంతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని అది సంబరపడిపోతోంది. ఈ దిశలో చైనా హోండురస్‌తోపాటు మరికొన్ని దేశాలను తమవైపునకు తిప్పుకోవాలని అభిలాషిస్తోంది. అందుకే బీజింగ్‌ను ఆహ్వానించింది. ఆ ఆహ్వానం మన్నించే హోండురస్ చైనాతో జతకట్టింది. ఈ కొత్త స్నేహం ఎన్నినాళ్లు ఉంటుందో కాలమే చెప్పాలి. అరటి దిగుమతిలో ఏమాత్రం తేడా వచ్చినా చైనా స్నేహంలో వైఖరిలో మార్పు వస్తుంది. అది హోండురస్ గ్రహించి ఆచితూచి అడుగులు వేయాలి. రెండు దేశాల పరస్పర అవగాహనతో ముందుకు వెళ్లితే మంచిది. లేకపోతే స్నేహం బెడిసి కొడుతుంది. ఈ కొత్త స్నేహం చరిత్రలో నిలబడాలని కోరుకుందాం. ఏమాత్రం తేడాలు, బేదాభిప్రాయాలు పొడచూపితే మాత్రం చైనా స్నేహాన్ని విశ్వంలో ఏ దేశం హర్షించదు. ●

# ఆత్మవిశ్వాసంతోనే గెలుపు సాధ్యం

తండా సదానందం

పాఠశాల విద్య పూర్తి చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి మొదటిమెట్టు లాంటిది పదవ తరగతి. పదవ తరగతి పాస్ అయితేనే ఉన్నత విద్యకు అంకురార్పణ జరుగుతుంది. ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన సంవత్సరం 10వ తరగతి. ఈ విద్యాసంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొని 10 సంవత్సరాల పాఠశాల విద్యకు సార్థకత లభించేలా ఉత్తీర్ణత సాధించడం అత్యంత అవశ్యకం. అందుకు విద్యార్థి దగ్గర నుంచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసికట్టుగా సమయస్ఫూర్తితో వ్యవహరించవలసిన అవసరం ఉంది. విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యావిషయపరంగా ఉపాధ్యాయులు, భౌతిక వసతులు, ఆహారం వంటి అవసరమగు వనరులను అందించడానికి తల్లిదండ్రుల సహకారం అవసరం. నేడు విద్యావిషయపరంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు పోటాపోటీగా విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నాయి. ప్రభుత్వం కూడా ప్రభుత్వపాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, ఆ తరగతులకు హాజరయ్యేందుకు ఉదయం సాయంత్రం అల్పాహారం స్నాక్స్ అందివ్వడం జరిగింది. అంత మాత్రమే కాకుండా ఆయా జిల్లాల కలెక్టర్లు వినూత్నంగా ఓరియంటేషన్ కార్యక్రమాలు ప్రిపరేటరీ పరీక్షలు, వందశాతం ఫలితాల సాధనకు లిటిల్ టీచర్ ప్రోగ్రాములు నిర్వహించడం, పరీక్షల్లో మంచి మార్కులు సాధించేవిధంగా ప్రత్యేక స్టడీ మెటీరియల్, ఎస్‌సిఆర్‌టి నుండి అభ్యాస దీపికలు ఇవ్వడం జరిగింది. పదవ తరగతి విద్యార్థుల మీద ప్రత్యేకశ్రద్ధ వహించడం, 100 శాతం ఫలితాల సాధన దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు కూడా ఎన్ని అవరోధాలు వచ్చినప్పటికీ సకాలంలో డిసెంబర్ నెలాఖరుకు సిలబస్ పూర్తిచేసి విద్యార్థులను సమాయత్తం చేస్తున్నారు, చేశారు.పదవ తరగతి విజయవంతంగా పూర్తి చేయడానికి ఇదంతా ఒక ఎత్తైతే పరీక్షల సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి సమయపాలన పాటించి చక్కగా ప్రజెంట్ చేయడం అత్యంత ప్రాముఖ్యత గల విషయం. సంవత్సరమంతా కష్టపడి చదివి సాధన చేసిన పరీక్షల రాయడంలో విఫలమైతే, ఫలితం తారుమారయ్యే అవకాశం ఉంటుంది. చాలా మంది విద్యార్థులు పరీక్షలు అనగానే భయాందోళనకు గురవుతుంటారు. కంగారుగా ఆత్రుతతో పరీక్షలలో తెలిసిన విషయాలను కూడా చక్కగా రాయక తక్కువ మార్కులు లేదా అనుత్తీర్ణత పొందటం జరుగుతుంది. వీటిని అరికట్టడానికి విద్యార్థులు జాగ్రత్తగా కొన్ని సూచనలు పాటించవలసిన అవసరం ఉంది. విద్యార్థులు సంవత్సరం ఆరంభం నుండి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా అనేక పరీక్షలు రాయడం, వాటికి ప్రిపేర్ కావడం జరుగుతుంది. కనుక పరీక్షకు ముందు నూతనంగా కొత్త అంశాలను చదవకూడదు.చదివిన వాటినే పదేపదే మననం చేసుకోవాలి.ప్రతిరోజు ఒకే విధంగా సమయపాలన పాటించాలి.ఒకే సమయానికి నిద్రించడం, మేల్కొనడం, తినడం లాంటివి చేయాలి. వీలైనంతవరకు ఇష్టమైన చక్కటి శాఖాహారాన్ని మాత్రమే భుజించాలి. రాత్రులందు ఎక్కువగా మేల్కొనకుండా సరిపడ నిద్రపోవాలి.



పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్ అందుకున్నాక అందులో పేర్కొన్న సెంటర్‌ను పరీక్షకు ముందురోజు గానీ, అంతకుముందు రోజుగానీ ఒకసారి వెళ్లి చూడాలి. సెంటరుకు చేరుకునే సమయం, ఎలాచేరుకోవాలి, ఇంటి దగ్గర నుంచి ఏ సమయానికి బయలుదేరాలి అనే విషయాలు బోధపడతాయి. రవాణా సౌకర్యం ఉండే విధంగా చూసుకోవాలి. వీలైనంతవరకు ప్రజారవాణాను లేదా అందరు కలిసి ఒక వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలి. అంతేకాని ఒంటరిగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించకూడదు. ద్విచక్ర వాహనం ఉపయోగించడం తప్పనిసరి అయితే పెద్దల సహాయంతో మాత్రమే ప్రయాణించాలి. పరీక్షకు వెళ్లే ముందు అల్పాహారం తప్పనిసరిగా తీసుకోవాలి. పరీక్ష సమయానికి అర్థగంట ముందుగానే ఉదయం 9 గంటలలోపు సెంటర్‌కు చేరుకోవాలి. అక్కడ సెంటర్లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డుప్రకారం ఏ రూమ్ కేటాయించబడిందో చూసుకొని, వారి అనుమతితో ఆ గదిలోకి వెళ్లి కేటాయించబడిన సీట్లో ప్రశాంతంగా కూర్చోవాలి. ఇన్విజిలేటర్ అందించిన ముఖ్య సమాధాన పత్రం ఓఎంఆర్ షీట్‌ను తీసుకొని తమదేనా కాదా అని, విద్యార్థి వివరాలన్నీ సరిగ్గా ఉన్నాయా లేదా అని నిర్ధారించుకోవాలి. ఓఎంఆర్‌షీట్‌పై ముఖ్య సమాధాన పత్రం నెంబర్ విధిగా వేయాలి. విద్యార్థికి కేటాయించిన బాక్స్లో సంతకం చేయాలి. ఫొటో ఐడెంటిటీ అటెండెన్స్ సీట్లో కూడా విధిగా సంతకం చేయాలి. తొమ్మిదిన్నర గంటలకు పరీక్ష ప్రశ్నాపత్రం అందుకున్న తర్వాత కంగారుపడకుండా ప్రశాంత చిత్తముతో ప్రశ్నపత్రాన్ని ఏకాగ్రతతో రెండు,మూడుసార్లు చదవాలి. ప్రశ్నపత్రంపై హాల్‌టికెట్ నెంబరు వేయాలి. తదుపరి బాగా తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానం రాయాలి. ఒక సెక్షన్ ప్రశ్నలు వీలైనంతవరకు ఒకే దగ్గర రాయడం మంచిది.ప్రతి ప్రశ్న సమాధానం తర్వాత ఒక లైన్‌కొట్టి కొంత స్థలాన్ని వదిలితే మంచిది.ప్రతి ప్రశ్నరాసే ముందు విధిగా దాని నెంబర్ వేయాలి. ప్రశ్న నెంబర్ వేయడం మర్చిపోకూడదు. ముఖ్య అంశాలను, సూత్రాలు, సాంకేతిక పదాలు, గుర్తులు రాసేటప్పుడు వాటిని ప్రత్యేకంగా కనిపించే విధంగా స్పష్టంగా రాయడం మంచిది. ప్రతి సమాధానం పాయింట్ల వారిగా రాస్తే బాగుంటుంది. రాయవలసిన ప్రశ్నలన్నింటికీ సమాధారం రాసిన తర్వాత, వాటిని ఒకసారి ప్రశ్నపత్రంలో ఉన్న నెంబర్ ప్రకారం సరిచూసుకొని, ఎక్కడ సమాధానాలు రాయాలనిపిస్తే రాయాలి. పార్ట్ ఎ ప్రశ్నాపత్రానికి సంబంధించిన సమాధానాలు సమయపాలన పాటిస్తూరెండున్నర గంటల్లోనే పూర్తి చేయాలి. చివరి అరగంటలో పార్ట్ బి ఇవ్వబడుతుంది. ఆ సమయానికి పార్ట్ ఏ ముఖ్య సమాధాన పత్రం, అదనపు సమాధాన పత్రాలను వరుస క్రమంలో ఉంచుకొని సిద్ధంగా ఉండాలి. అదనపు సమాధాన పత్రాలను తీసుకున్న వెంటనే పేజీ నెంబరు వేసుకోవడం మర్చిపోవద్దు.చివరగా పార్ట్ బి జతపరచవలెను. పార్ట్‌బిపై ముఖ్య సమాధాన పత్రం నెంబర్ వేయవలెను. ఓఎంఆర్‌పై ఎన్ని అదనపు సమాధాన పత్రాలు తీసుకున్నారో, దానికి సంబంధించిన కాలమ్‌లో నమోదు చేయాలి. ప్రతిరోజు కేంద్రంలో నిర్వాహకులు సూచించేసూచనలను పాటిస్తూ ధైర్యంగా పరీక్షలు రాయాలి. ఏదైనా సమస్య ఉన్నచో ఆ పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్‌ను నేరుగా కలిసి పరిష్కరించుకోవచ్చు. లేదా సంబంధిత పాఠశాల ఉపాధ్యాయుల ద్వారాపరిష్కరించుకోవచ్చు. అంతేగాని ఆందోళన ఒత్తిడితో ఉండకూడదు. అదే విధంగా దివ్యాంగ విద్యార్థులకు, పరీక్ష రాయలేనటువంటి వారికి రాసేందుకు మరొకరిని నియమించుకోవచ్చు. కానీ సంబంధిత పాఠశాల ద్వారా, ఆయా జిల్లా విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ గారి నుండి అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ●

# రామనవమి ఊరేగింపులపై రాళ్ల దాడులు

## 24 మందిని అరెస్టుచేసిన వదోదర పోలీసులు



**వదోదర, మార్చి 31:** రాష్ట్రంలోని వదోదర నగరంలో కొనసాగిన రెండు శ్రీరామనవమి ర్యాలీలపై రాళ్లురువ్విన సంఘటనలతో ఆప్రాంతం తీవ్ర ఉద్రిక్తంగా మారింది. వెంటనే రంగంలోనికి దిగిన పోలీసులు ఈ సంఘటనలో మొత్తం 24 మందిని అరెస్టుచేసారు. వీరంతా ర్యాలీపై రాళ్లురువ్వారని తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా వదోదరలో భారీ ర్యాలీలు తీసారు. ఈ ఊరేగింపులపై కొందరు అల్లరి మూకలు రాళ్ల రువ్వడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. లాఠీఛార్జిచేయడంతో మొత్తంపరిస్థితి అదుపులోకి వచ్చిందని పోలీస్ కమిషనర్ షంషేర్‌సింగ్ తెలిపారు. ఈ సంఘటనపై 24 మందిని ఇప్పటివరకూ అదుపులోకి తీసుకున్నామని, కేసులునమోదుచేసినతర్వాత వారిని కోర్టుకు హాజరుపరుస్తామన్నారు. నగరంలోని మతపరంగా సమస్యాత్మక ప్రాంతాలుగా చెపుతున్న ఫతేపుర, సమీపంలోని కుంభార్‌వాడా ప్రాంతాలమీదుగా వెళుతుండగానే ఈ రాళ్ల రువ్వడంజరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు తీవ్ర గాయాలపాలయినట్లు తెలిపారు. స్థానిక బిజెపి ఎమ్మెల్యే మనిషా వకీల్ ఈ ర్యాలీలోపాల్గొన్నారు. ఆయనపైనా కూడా కుంభారవాడాలో దాడి జరిగింది. రాళ్లురువుతున్న ఘటనలో స్థానికులు పరుగులుతీస్తున్న విడియోలు సోషల్‌మీడియాలో హాల్‌చల్‌చేసాయి. శ్రీరాముడిని తీసుకువెళుతున్న రథాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించారు. భక్తులు ఎంతో ధైర్యంతోఉందుకు కొనసాగించారు. ఇళ్లపైనుంచి తమపైకి రాళ్లు విసిరారని భక్తులు తెలిపారు. ఫతేపుర ఏరియాలో కూడా విహెచ్‌పి నిర్వహించిన రామనవమి ఊరేగింపుపై కొందరు అల్లరిమూకలు రాళ్లురువ్వారు. వ్యూహాత్మక కుట్రతోనే అల్లరిమూకలు రామనవమి ఊరేగింపులను టార్గెట్‌చేసుకుని రాళ్లు రువ్వారని భజరంగ్‌దళ్ వదోదర చీఫ్ కేతన్ త్రివేదిపేర్కొన్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు ఈప్రాంతంలో చోటుచేసుకున్నప్పటికీ మరింత పోలీస్ బలగాలు ఈప్రాంతంలో మొహరించలేదని ఆయన అన్నారు.

# రెండులక్షలకోట్ల డాలర్లకు భారత్ ఎగుమతుల లక్ష్యం

## కొత్త విదేశీ వాణిజ్య విధాన ప్రణాళికను విడుదల చేసిన కేంద్రమంత్రి




**న్యూఢిల్లీ, మార్చి 31:** భారత్‌నుంచి 2030 నాటికి రెండులక్షలకోట్ల డాలర్ల ఎగుమతులకు చేరుకునే లక్ష్యంతోనే కొత్త విదేశీ వాణిజ్యవిధానం (ఎఫ్‌టిపి 2023)ను అమలుకు తెస్తున్నట్లు కేంద్ర వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్ వెల్లడించారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన కొత్త వాణిజ్య విధానాన్ని లాంఛనంగాప్రారంభించారు. ప్రోత్సాహకాలు, రిమిషన్లనుంచి ఇపుడు ఎగుమతులు పెంచుకునేదిశగా వాణిజ్యవిధానం ఉందన్నారు. ఐదేళ్ల వాణిజ్యవిధానంవలే కాకుండా కొత్త వాణిజ్యవిధానానికి నిర్దిష్ట కాలపరిమితి అంటూ ఏదీలేదు. అవసరమైన సమయాల్లో ఈ విధానాన్ని అప్‌డేట్‌చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు విదేశీ వాణిజ్యవిభాగం డైరెక్టర్‌జనరల్ సంతోష్ సారంగి తెలిపారు. అంతకుముందు వాణిజ్యమంత్రి ఈ కొత్త పాలసీని ఆవిష్కరించిన తర్వాత మాట్లాడుతూ ఈ కొత్త పాలసీ వచ్చే ఏప్రిల్ 1వ తేదీనుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ ఆర్థికసంవత్సరం ముగిసేనాటికి భారత్ 760 నుంచి 770 బిలియన్ డాలర్ల ఎగుమతులు నిర్వహిస్తుందని, అంతకుముందు ఏడాది 676 బిలియన్ డాలర్ల ఎగుమతులునిర్వహించినట్లు తెలిపారు. గడచిన ఐదేళ్ల పాలసీ 2015 ఏప్రిల్ ఒకటవ తేదీ అమలుకు తెచ్చారు. ఆ తర్వాత అనేకపర్యాయాలు పొడిగించారు. కరోనవైరస్ వ్యాప్తికారణంగాను,ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలు దెబ్బతినడం వంటి సంఘటనలతో ఈ పాలసీని పొడిగిస్తూ వచ్చారు. చివరిసారి గత ఏడాదిసెప్టెంబరులో పొడిగించి మార్చి 31వరకూ అమలుకు తెచ్చారు ప్రస్తుతం 39 వాణిజ్య అవకాశాలున్న నగరాలు ఈ పాలసీలో మరికొన్ని ఎగుమతులకు ఆస్కారం ఉన్న నగరాలను కూడా ఎంపికచేసారు. ఫరీదాబాద్; మొరాదాబాద్, మీర్జాపూర్, వారణాసి నగరాలను కూడాచేర్చారు. ఈ ప్రాంతాల్లో దుస్తులు, చేతివృత్తులు, చేతితో తయారుచేసిన కార్పెట్లు, చేనేత తయారీలు వంటివి మంచి నాణ్యతతో ఉంటున్నట్లు ప్రభుత్వ అధికారులు తెలిపారు. కొత్త వాణిజ్య విధానంలో కూడా పిఎం మిత్ర టెక్స్‌టైల్‌పార్కులు కూడా ఈ కొత్తపాలసీ ప్రయోజనాలు అందుకుంటాయని చెప్పారు. ఇకామర్స్ ఎగుమతులకు కూడా ఈ కొత్త వాణిజ్యవిధానం ప్రయోజనాలు వర్తింప చేస్తామని మంత్రి వివరించారు. ఇ కామర్స్ ఎగుమతులు 2030 నాటికి 200 నుంచి 300 బిలియన్ డాలర్లకు పెరుగుతాయని అంచనా. ఇపు కొరియర్ సర్వీసులద్వారా ఎగుమతుల పరిమితినిఒక్కొక్క కన్‌సైన్‌మెంట్‌కు ప్రస్తుతం ఉన్న ఐదునుంచి పదిలక్షలకు పెంచారు. కొత్త ఎఫ్‌టిపి భారతీయ కరెన్సీ రూపాయిని గ్లోబల్ కరెన్సీగా పరిగణించింది. అంతేకాకుండా అంతర్జాతీయ వాణిజ్య సెటిల్‌మెంట్లు కూడా దేశీయ కరెన్సీలోనే జరుగుతాయని నిర్ణయించారు.



# ఉగ్రవాదంపై భారత్ ఇజ్రాయెల్ ఉమ్మడిపోరు

## పార్లమెంటరీ బృందంతో స్పీకర్ ఓంబిర్లా


**న్యూఢిల్లీ, మార్చి 31:** ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడంలో భారత్ ఇజ్రాయిల్‌లు సంయుక్తకృషి అనివార్యం అని ఇందుకోసం ఒక ఉమ్మడి వ్యూహం అనుసరించాలని, తద్వారా ప్రపంచానికి దిశా నిర్దేశంచేయాలని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని భారత్ ఇజ్రాయిల్‌ల సంబందాలుకూడా ఆదిశగా పునరుద్ధరణ సాగాలని ఆకాంక్షించారు. ఇజ్రాయిలీ పార్లమెంట్‌ప్రతినిధులబృందం భారత్ పర్యటనకు వచ్చినసందర్భంగా స్పీకర్‌ను కలిసిన బృందంతో బిర్లా ఇష్టాగోష్టి నిర్వహించారు. ఇజ్రాయిల్ పార్లమెంటు నెస్సెట్ స్పీకర్ అమిర్ ఓహానా అధ్యక్షతన ఈ బృందం భారత్‌లోపర్యటిస్తోంది. ఉపరాష్ట్రపతి జగదీప్‌థంకర్, స్పీకర్ ఓంబిర్లాలు భారత్ పర్యటనకు రావాలని ఈ బృందాన్ని ఆహ్వానించారు. ఏప్రిల్ 4వ తేదీ వరకూ ఈబృందం భారత్‌లోపర్యటిస్తుంది. స్పీకర్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఇజ్రాయిల్‌నేత ఓహానా మొట్టమొదటి విదేశీ పర్యటనగా భారత్‌కు వచ్చారు. భారత్ ఇజ్రాయిల్ దేశాలమధ్య అత్యంత సన్నిహిత మైత్రీబంధం కొనసాగుతోందని, ప్రజాస్వామ్య వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నాయని బిర్లా పేర్కొన్నారు. ఉగ్రవాదం మరింతగా పేట్రేగుతుండటంపై బిర్లా మాట్లాడుతూ ఈ రెండుదేశాలకు ఈ సమస్య ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరుకు భారత్ ఇజ్రాయిల్ రెండుదేశాలు ఉమ్మడిగాపోరాటంచేయాలని ఆయన సూచించారు. భారత్‌లోని జ్యూష్‌జాతీయులకు అత్యంత భద్రత రక్షణ కల్పిస్తున్నట్లు స్పీకర్ వివరించారు. ఇజ్రాయిలీ యువతకు భారత్ మంచి పర్యాటక ప్రాంతమని రెండుదేశాలమధ్య మరింతగా పర్యాటకరంగం వృద్ధిచెందాల్సి ఉందన్నారు. ఇజ్రాయిల్, భారత్ రెండుదేశాల్లోనూ ప్రాచీన నాగరికతలు కొనసాగుతున్నాయని, రానున్న కాలంలో రెండింటిమధ్య బంధం మరింత బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తంచేసారు. అన్నిరంగాల్లోను భారత్ అనూహ్యంగా అభివృద్ధిని సాధిస్తోందన్నారు. ఇండియా ఇజ్రాయిల్‌లమధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింతగా పటిష్టం అయ్యాయని, సమిష్టిగా ప్రపంచ సవాళ్లు ఎదుర్కొనగలవని ఇజ్రాయిల్ స్పీకర్ ఒహానా పేర్కొన్నారు.

# విపక్షాలతో భేటీకి స్టాలిన్ నిర్ణయం



**చెన్నై, మార్చి 31:** దేశంలో కమలం పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు విపక్షాల వ్యూహం పన్నుతున్నాయి. ప్రాంతీయ పార్టీలన్నీ ఏకం కావాలని నిర్ణయించాయి. తమ మధ్య ఉన్న విభేదాలు పక్కన పెట్టి మోడీని ఢీ కొట్టడమే టార్గెట్‌గా పనిచేయాలని భావిస్తున్నాయి. అయితే ఈ క్రమంలో విపక్ష నేతల మధ్య భిన్నాభిప్రాయాలు వీరి ఐక్యతను దెబ్బతీస్తున్నాయి. ఈ క్రమంలో కర్ణాటక ఎన్నికల ముంగిట్లో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. విపక్ష పార్టీలతో ఓ సమావేశం నిర్వహించాలని భావిస్తున్నారు. ఈ అంశమే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతోంది. చెన్నై వేదికగా ఏప్రిల్ 3న దేశంలోని సామాజిక న్యాయంపై విపక్షాల చర్చ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తమిళనాడు సిఎం, డిఎంకే చీఫ్ స్టాలిన్ తెలిపారు. ఈ మీటింగ్‌కు కాంగ్రెస్‌తో పాటు సుమారు 20 పార్టీలు హాజరు అయ్యే అవకాశాలు ఉన్నట్లు స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నుంచి కె.కేశవరావు, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరన్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా, ఆర్జేడీ తరపున తేజస్వీ యాదవ్, సిపిఐ, సిపిఐఎం నుంచి సీతారాం ఏచూరి, డి.రాజా, ఆమ్ ఆద్మీ తరపున సంజయ్ సింగ్, తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధిగా డెరెక్ ఒబ్రెయిన్‌తో పాటు మరికొంత మంది నేతు హాజరవుతారని స్టాలిన్ వివరించారు. స్వయంగా గానీ, విడియో కాన్ఫరెన్స్ ద్వారా గానీ ఈ మీటింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. గత కొంతకాలంగా బిజెపి పెద్దలు సౌత్ ఇండియాపై దృష్టిసారించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను మంచి అవకాశంగా ఉపయోగించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈక్రమంలో కర్ణాటక ఎన్నికల తేదీ వచ్చేసింది. దీంతో ఇక్కడ మోడీకి చెక్ పెట్టాలనేది విపక్షాల వ్యూహంగా తెలుస్తోంది. ఇందులో భాగంగా ఈ సమావేశంలో కీకల చర్చలు జరిగే అవకాశాలు లేకపోలేదనే టాక్ వినిపిస్తోంది. ఇటీవల జరిగిన స్టాలిన్ బర్త్ డే వేడుకల సందర్భంగా నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూఖ్ అబ్దుల్లా మాట్లాడుతూ ప్రధాని రేస్‌లో స్టాలిన్ ఎందుకు ఉండకూడదు అంటూ స్టాలిన్ వైపు అందరు దృష్టి మళ్లించారు. దీంతో సౌత్ ఇండియాకు చెందిన వ్యక్తికే ప్రధాని పదవి అనే అంశం విపక్షాల కూటమిలో జోరుగా జరుగుతోంది.


# అరగంట వ్యవధిలో 5,450 పిడుగులు



**భువనేశ్వర్, మార్చి 31:** ఒడిశాలోని భద్రక్ జిల్లా బాసుదేవపూర్‌లో అరగంట వ్యవధిలో 5,450 పిడుగులు పడ్డాయి. ప్రాణ, ఆస్తి నష్టం లేకపోయినప్పటికీ పిడుగుపాటు శబ్దాలకు బాసుదేవపూర్ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. క్యుములోనింబస్ మేఘాలు రాపిడికి గురైనపుడు ఇలా జరుగుతుందని గోపాల్‌పూర్ డాప్లార్ రాడార్ కేంద్రం అధికారి ఉమాశంకర్ దాస్ తెలిపారు. ఇలాంటి ఘటనలు గతంలో జరిగాయని తెలిపారు. ప్రతి పిడుగుపాటును గుర్తించే అత్యాధునిక సాంకేతికత రాడార్ కేంద్రానికి ఉందని చెప్పారు.

# పోర్న్‌స్టార్‌తో అనైతిక ఒప్పందం కేసులో దోషిగా తేలిన డొనాల్డ్ ట్రంప్

## 4న మాన్‌హాట్టన్ కోర్టుకు మాజీ అధ్యక్షుడు



**న్యూయార్క్, మార్చి 31:** పోర్న్‌స్టార్‌తో సంబంధం బయటపడకుండా ఉండేందుకు ఆమెకు డబ్బు చెల్లించి అనైతిక ఒప్పందం చేసుకున్నాడన్న కేసులో..అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై నేరారోపణలు రుజువయ్యాయి. న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ ఆ ఆరోపణలను ధ్రువీకరించడంతో ట్రంప్ ప్రస్తుతం క్రిమినల్ ఛార్జ్‌లను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ కేసులో ట్రంప్ లొంగుబాటుకు సంబంధించి మాన్‌హట్టన్ జిల్లా అటార్నీ..న్యాయ నిపుణులతో చర్చిస్తున్నారు. ట్రంప్ లొంగిపోతే సుప్రీంకోర్టులో హాజరుపరిచే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఫ్లోరిడాలో ఉన్న ట్రంప్..సోమవారం న్యూయర్క్ వెళ్లనున్నట్లు తెలుస్తోంది. మంగళవారం(ఏప్రిల్ 4న) మాన్‌హట్టన్ కోర్టులో హాజరయ్యే అవకాశాలున్నాయి. 2016 అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో స్ట్రోమీ డానియల్స్ అనే పోర్న్‌స్టార్‌తో తనకున్న శారీరక సంబంధం బయటపడకుండా ఆమెకు డబ్బు ఇచ్చి అనైతిక ఒప్పందం చేసుకున్నారనే ఆరోపణలను ట్రంప్ ఎదుర్కొంటున్నారు. ఆ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆ మహిళ రెండేళ్ల క్రితం కోర్టును ఆశ్రయించింది. ట్రంప్ ఆ ఆరోపణలను ఖండించారు. "ఇది పూర్తిగా రాజకీయ అణచివేత. ఎన్నికలపరంగా ఉన్నతస్థాయిలో జరుగుతున్న జోక్యమిది. అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన రాజకీయ ప్రత్యర్థిని అణచివేసేందుకు న్యాయ వ్యవస్థను ఆయుధంగా మార్చుకుంటున్నారు. ట్రంప్‌ను అణచివేసేందుకు డెమోక్రాట్లు అబద్ధాలు చెప్పారు. మోసాలకు పాల్పడ్డారు. మాన్‌హట్టన్ అటార్నీ..బైడెన్ చెప్పినట్లుగా ఆడుతున్నారు. ఎన్నికల యేడాదిలో ఇదొక అవకాశవాద చర్య అని ట్రంప్ అన్నారు. దీనిపై ట్రంప్ న్యాయవాది కూడా స్పందించారు. "ట్రంప్ ఎలాంటి నేరానికీ పాల్పడలేదు. కోర్టులో దీనిపై మా పోరాటాన్ని కొనసాగిస్తాం అని న్యాయవాది అన్నారు. ట్రంప్‌పై నేరారోపణలు రుజువు కావడంపై పోర్న్‌స్టార్ స్ట్రోమీ డానియల్స్ ట్వీట్ చేశారు..నాకు మద్దతు ఇచ్చిన వారికి ధన్యవాదాలు. ఈ సమయంలో నాకు ఎందోమంది సందేశాలు పంపారు. కానీ, ఇప్పుడే స్పందించలేను. సంబరాలు చేసుకోలేన్ను అని ఆమె పోస్ట్ చేశారు.

# యుపిలోని ఫ్యాక్టరీలో భారీ పేలుడు - నలుగురు మృతి



**బులంద్‌షహార్, మార్చి 31:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో ఉన్న ఓ కెమికల్ ఫ్యాక్టరీలో శుక్రవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. నగర్‌కొత్వాలీ ప్రాంతంలోని ధికోలీ రోడ్డు పక్కన ఉన్న ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. పేలుడు శబ్దం తీవ్రంగా ఉన్నదని రెండు కిలోమీటర్లమేర వినిపించిందని స్థానికులు తెలిపారు. పేలుడు ధాటికి సమీపంలోని ఇళ్ల కిటికీలు కూడా పగిలిపోయాయని పేర్కొన్నారు. మృతదేహాలు ఘటనా స్థలం నుంచి దూరంగా ఎగిరిపడ్డట్లు అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో సిలిండర్ ముక్కల్ని గుర్తించారు. అయితే, పేలుడుకు కారణమేమిటన్నది ఇప్పుడే స్పష్టంగా తేల్చలేమని అధికారులు అన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 3091, మృతి ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,15,786

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3091 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,15,786కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,69,711 మంది కోలుకోగా 15,208 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,867కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,43,686కి చేరగా,79,92,229 మంది వరకు కోలుకున్నారు.1,48,441మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,35,918కి చేరింది.అందులో 67,60,446మంది కోలుకున్నారు.71,620మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,77,103కి చేరింది.

# మెట్లబావి పైకప్పు కూలిన ఘటనలో 36కు చేరిన మృతులు



**ఇండోర్, మార్చి 31:** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన విషాద ఘటనలో మృతుల సంఖ్య 36కు చేరింది. గల్లంతైనట్లుగా భావించిన మరో వ్యక్తి మృతదేహం కూడా దొరికిందని అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఇండోర్‌లోని బేలేశ్వర్ మహదేవ్ జూలేలాల్ ఆలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకల సందర్భంగా మెట్లబావి వద్ద ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయంలో స్థలం చాలక పలువురు మెట్లబావి పైకప్పుపై కూర్చోగా ప్రమాదం జరిగింది. పైకప్పు ఒక్కసారిగా కూలడంతో దాదాపు 50మందికిపైగా బావిలోకి పడిపోయారు. ప్రమాదం గురించి తెలియగానే అక్కడికి చేరుకున్న సహాయక సిబ్బంది 16మందిని బావిలోంచి బయటకు తీశారు. శుక్రవారంవరకు 36 మృతదేహాలను వెలికి తీశారు. ప్రమాదానికి కారణాలపై అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. పురాతన కాలానికి చెందిన ఈ ఆలయంలో మెట్లబావి ఉండేది. అయితే, దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం ఆ బావిని మూసేశారు. పైన శ్లాబ్‌తో ఫ్లోరింగ్ వేశారు. అది దృఢంగా ఉన్నదనుకొని పదుల సంఖ్యలో దానిపై కూర్చోవడంతో బరువుకు కుంగిపోయి ఒక్కసారిగా కూలడంతో ఈ దుర్ఘటన జరిగింది.

# 68.38 కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు

## 68.30 లక్షలకు పెరిగిన కరోనా మరణాలు

**జెనీవా, మార్చి 31:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ పెరుగుతూనే ఉంది. వైరస్ ఛాయలు చిన్నదేశాల్లో మరింతగా ఉధృతం అవుతున్నాయి. దీనికితోడు ఇన్‌ఫ్లుయేంజాకేసులు కూడాపెరుగుతుండటంతో అన్నింటా భయాందోళనలు పెరుగుతున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 68.38 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.30 లక్షలమంద ఇచనిపోయారు. మరో 39,913 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.67 కోట్లకుపైగా నమోదయినప్పటికీ మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.78 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.30 లక్షలమంది చనిపోయారు. మరో 6458 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.34కోట్లకుపైగా నమోదు కాగా మరో 23.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.56 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 16.21 లక్షలమందిచనిపోయారు. మరో 7124 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.21 లక్షలమంది పరిస్థితి విషమంగా ఉంది. ఆసియా దేశాల్లో మొత్తం 21.52 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.40 లక్షలమందిచనిపోయారు. మరో 15,557 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.98 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 68.32 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా మరో 13.52 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.64 లక్షలకుపైగా నమోదు అయ్యాయి. మరో 5.72 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకి రాగా 2,58,662 మరణాలు సంభవించాయి. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,71,086 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,702 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,51,705 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆదేశాల ఆరోగ్య శాఖలు పేర్కొంటున్నాయి.

# ఉత్తరకొరియాలో చిన్న నేరాలకే పెద్ద శిక్షలు

## గర్భిణులు, స్వలింగసంపర్కులకు ఉరిశిక్షలు

**ప్యాంగ్యాంగ్, మార్చి 31:** ఉత్తరకొరియాలో చిన్న నేరాలకే కఠిన శిక్షలు విధిస్తున్నారని దక్షిణకొరియా వెల్లడించింది. ఉత్తరకొరియా అధినేత కిమ్ ఆగడాలు మితిమీరుతున్నాయని ఆరోపించింది. చిన్నారులు, గర్భిణులను ఉరితీస్తూ ఆ దేశం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. దీనిపై దక్షిణకొరియా యూనిఫికేషన్ మినిస్ట్రీ నివేదికను వెల్లడించింది. ఉత్తర కొరియా ప్రజల జీవించే హక్కు ప్రమాదంలో ఉందని, చట్టంలోలేని ఉరిశిక్షలు విధిస్తున్నారని ఆరోపించింది. డ్రగ్స్ వినియోగించడం, దక్షిణ కొరియాకు చెందిన వీడియోలను వీక్షించడం లాంటి వాటిని తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తూ మరణ దండన విధిస్తున్నారని పేర్కొంది. కిమ్ అమలు జరుపుతున్న కఠిన నిబంధనలు భరించలేక 2017 నుంచి 2022 వరకు ఇతర దేశాలకు వలస వెళ్లిన 500మంది ఉత్తర కొరియన్లను విచారించి దక్షిణకొరియా ఈ నివేదిక తయారు చేసింది. దివంగత కిమ్ ఇల్‌సంగ్ చిత్రపటాన్ని చూపిస్తూ ఓ మహిళ నృత్యం చేసిన వీడియో వైరల్ అయింది. దాన్ని నేరంగా పరిగణిస్తూ ఆరు నెలల గర్భిణిగా ఉన్న ఆ మహిళను బహిరంగంగా ఉరితీసిందని ఆ నివేదిక ఆరోపించింది. ఓ మరుగుజ్జు మహిళ గర్భాశయాన్ని తొలగించడానికి శస్త్రచికిత్స చేయించిందని వెల్లడించింది. మరుగుజ్జులు మానవ హక్కులు కోల్పోయారని, వారి ఇష్టానికి విరుద్ధంగా వారిపై వైద్య ప్రయోగాలు నిర్వహించారని నివేదిక పేర్కొంది. స్వలింగసంపర్కులకు ఉరిశిక్షలు విధిస్తున్నారు. వ్యక్తులకు రహస్యంగా నిద్ర మాత్రలిచ్చి వారిని బలవంతంగా ఆస్పత్రుల్లో చేర్చి, వారిపై ప్రయోగాలు చేస్తున్నారని ఆరోపించింది.


**దక్షిణకొరియా నివేదిక**

# ఆరుగురి ప్రాణాలు తీసిన మస్కిటో కాయిల్

**న్యూఢిల్లీ, మార్చి 31:** దోమల నివారణకు వినియోగించే మస్కిటో కాయిల్ ఆరుగురి ప్రాణాలను బలిగొన్నది. ఈ ఘటన ఢిల్లీలోని శాస్త్రినగర్‌లో వెలుగు చూసింది. రాత్రిపూట మస్కిటో కాయిల్‌ను దోమల నివారణకు పెట్టి ఇంట్లో సభ్యులంతా నిద్రలోకి జారుకున్నారు. అయితే ఈ కాయిల్ వలన వెలువడిన ప్రమాదకరపు కార్బన్ మోనాక్సయిడ్‌ను పీల్చడం వల్ల స్పృహ కోల్పోయి, ఊపిరాడక నిద్రలోనే వీరు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఆ సమయంలో వీరు ఎసి ఆన్ చేసి కాయిల్‌ను వెలిగించినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఎసి ఆన్‌లో ఉన్నప్పుడు కాయిల్స్ వాడడం ప్రమాదకరమని, ఒకవేళ కాయిల్స్ కాల్చినట్లయితే కిటికీలు తెరిచి ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# వచ్చేఏడాదికి భారత్‌లో వెయ్యి చెత్త రహిత నగరాలు

## కేంద్ర మంత్రి హార్‌దీప్‌సింగ్‌పూరీ



**న్యూఢిల్లీ, మార్చి 31:** దేశంలో సుమారు వెయ్యినగరాలు వచ్చే ఏడాది అక్టోబరునాటికి చెత్తరహిత నగరాలుగా మారనున్నట్లు కేంద్ర పట్టణాభివృద్ధిశాఖమంత్రి హార్‌దీప్‌సింగ్‌పూరి తెలిపారు. అంతర్జాతీయ జీరో వేస్ట్‌డే సందర్భంగా జరిగిన సమావేశంలో పూరి మాట్లాడుతూ నగరాలకు పారిశుధ్య నిర్వహణలో స్టార్‌రేటింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్యం మెరుగుపరచడంతో భారత్‌లోని పట్టణప్రాంత స్థానిక సంస్థల్లోనే పోటీ ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు. స్వచ్ఛదూత్స్ కార్యాచరణను దేశవ్యాప్తంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పూర్తిగా బహిరంగ మరుగుదొడ్ల వ్యవస్థనునిర్మూలించామని, 4715 పట్టణ స్థానిక సంస్థలు పూర్తిగా నిర్మూలించాయని, మరో 3547 సంస్థలు బహిరంగ మరుగుదొడ్ల వ్యవస్థను నిర్మూలించడంతోపాటు ఆరోగ్యకరమైన స్వచ్ఛమైన కమ్యూనిటీ టాయిలెట్లను నిర్వహిస్తున్నాయని, మరో 1191 పట్టణాల్లో మరుగుదొడ్ల వ్యర్థాలను పూర్తిగా శుద్ధిచేస్తున్నాయని మంత్రి వివరించారు. వృధా, వ్యర్థాలను భారత్‌లో 2014లో 17 శాతం మాత్రమే వృద్ధినెలకొన్నదని, అదే ప్రస్తుతం 75శాతం శుద్ధి జరుగుతున్నట్లు తెలిపారు. ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించడంవల్ల పారిశుధ్యం మెరుగుపడుతోందన్నారు. మున్సిపాలిటీల్లో 90శాతం చెత్తసేకరణ ఇంటింటికీ తిరిగి సిబ్బందిసేకరించడంవల్లనే మెరుగుపడిందన్నారు.

# సిద్ధూ జైలు నుంచి విడుదలయ్యేది నేడే!

న్యూఢిల్లీ, మార్చి 31: కాంగ్రెస్ నేత, వెటరన్ క్రికెటర్ నవజోత్ సింగ్ సిద్ధూ నేడు జైలు నుంచి విడుదల కానున్నారు. 34యేళ్ల క్రితం కారు పార్కింగ్ విషయంలో తలెత్తిన ఓ గొడవకు సంబంధించిన కేసులో యేడాది జైలు శిక్ష పూర్తి చేసుకున్న సిద్ధూ శనివారం విడుదల అవుతున్నట్లు సిద్ధూ అధికారిక ట్విట్టర్‌లో తెలిపారు. ఇదే విషయాన్ని సిద్ధూ లాయర్ హెచ్‌పిఎస్ వర్మ ధృవీకరించారు. 1988, డిసెంబరు 27న కారు పార్కింగ్ విషయంలో గుర్నామ్ సింగ్ (65) అనే వ్యక్తితో సిద్ధూ, ఆయన ఫ్రెండ్ రూపిందర్ సింగ్ గొడవ పడ్డారు. గుర్నామ్ సింగ్‌ను కారు బయటకు లాగి తీవ్రంగా కొట్టారు.

# గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానం

● పురపాలక శాఖ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), మార్చి 31, ప్రభాతవార్త :** గ్రామ స్థాయి పరిపాలన నుంచి రాష్ట్ర స్థాయి ముఖ్యమంత్రి వరకు సమర్థమైన నాయకత్వం ఉన్నప్పుడే రాష్ట్రం అన్ని రంగాలలోను అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఐటి.పురపాలక శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయకపోతే అభివృద్ధి జరగదని ఆయన తెలియజేశారు.రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన 19 ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం గురించి తనకు చాలా తక్కువ తెలుసునని,పల్లెలకు ఏం కావాలి ఏ అవసరాలు ఉన్నాయో ముఖ్యమంత్రికి బాగా తెలుసునని,గ్రామ సర ్పంచ్ కంటే ఎక్కువగా ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచిస్తారని తెలిపారు.గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన నాయకుడు కావటంతో ముఖ్యమంత్రి పల్లెలను ఎంతగానో అభివృద్ధి చేస్తున్నారని,కేసిఆర్ తొలిసారి ఎమ్మెల్యేగా అయినప్పుడు ఎన్ఐఆర్‌డిలో శిక్షణకు హాజరయ్యారని ఆయన తెలియజేశారు.మన దేశంలో ప్రభుత్వ వ్యవస్థ ఐదు అంచెలుగా ఉందని,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు.ఎన్నికల్లో హామీలు ఇస్తాం ఆ హామీలను నెరవేర్చవలసిన అవసరం ఎంతైనా ఉందని కేటిఆర్ తెలియజేశారు.పంచాయతీ సెక్రటరీ పోస్టు ఖాళీ అయితే తక్షణమే భర్తీ చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని,భారత దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన అధికారులు రాష్ట్రంలో పని చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి సాధించిందని,తెలంగాణ సాధించిన తర్వాత రాష్ట్రంలోని పది జిల్లాలను 33 జిల్లాలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని,142 మున్సిపాలిటీలు,12,769 గ్రామ పంచాయతీలు ఉన్నాయని,దీంతో సూక్ష్మంగా పని చేసేందుకు వీలు కలిగిందని ఆయన తెలియజేశారు.వికేంద్రీకరణ వల్ల త్వరగా పనులు జరుగుతాయని,ఇప్పటి వరకు 79 జాతీయ అవార్డులు గెలుసుకున్నామని, గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని మంత్రి కేటిఆర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సందీప్ కుమార్ సులా్తనియా, కలెక్టర్లు, జాయింటు కలెక్టర్లు, జెడ్జీటిసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు,అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు కెటిఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మల్లారెడ్డి అధికారులు



# శ్రీవారి భక్తులకు శుభవార్త

### సికిందరాబాద్ నుంచి తిరుపతికి వందేభారత్ ఎక్స్‌ప్రెస్

### 8న ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 31, ప్రభాతవార్త:** సికిందరాబాద్ నుంచి తిరుపతి మధ్య వందే భారాత్ రైలు పరుగులు పెట్టనుంది. ప్రయాణికులు తొందరగా చేరేందుకు రైల్వే శాఖ ఏప్రిల్ 8న వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నది. 8న ప్రధాని నరేంద్రమోడీ రైల్‌ను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ రైలు 662 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 8.30 గంటల్లోనే చేరనుంది. రైలును మొదట ఖాజీపేట్.. వరంగల్ రూట్లో తిరుపతి వరకు నడుపాలని రైల్వే శాఖ భావించారు. అయితే దూరభారం కారణంగా రైలును బీబీ నగర్.. నడికుడి మీదుగా నడిపించాలని చూస్తున్నట్లు తెలిసింది. సికిందరాబాద్ నుంచి బయలుదేరే ఈ రైలు నల్గొండ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, గూడురు స్టేషన్లలో మాత్రమే ఆగనుంది. ఉదయం 11.30కు రైలు సికిందరాబాద్‌లో బయలుదేరి అదేరోజు రాత్రి 9 గంట లకు తిరుపతి చేరుకుంటుంది. తిరుపతి రూట్లలో ప్రయాణించే శ్రీవారి భక్తులు అధికంగా ఉండటంతో నల్గొండ మీదుగా వందేభారత్‌ను నడిపేందుకు రైల్వే అధికారులు నిర్ణయించారు.

# యాసంగి ధాన్యం 21 నుండి కొనుగోళ్లు

### 7 వేలకుపైగా కేంద్రాల ఏర్పాటు

### ఏప్రిల్ 10న ఆర్థిక, వ్యవసాయ, పౌర సరఫరాల మంత్రుల భేటీ

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత యాసంగి పంట మరికొద్ది రోజుల్లో రైతుల చేతుల్లోకి రానుంది. యాసంగిలో రాష్ట్రం మొత్తం మీద 56.45 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. తద్వారా మొత్తం 1.40 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. ఈ క్రమంలో ఈ యాసంగి మార్కెటింగ్ సీజనులో ధాన్యం కొనుగోలు విషయంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతీ ఏటా ప్రభుత్వం ఐకేపీ తదితర కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తోంది. ఈ సారి కూడా అదే విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు ఏప్రిల్ మూడో వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా ఏప్రిల్ 21 నుండి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. కాగా ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 7 వేలకు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. తొలుత వరి కోతలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. తదుపరి విడతల వారీగా మిగిలిన వాటిని రైతులకు అందుబాటులోకి తీసుకు రానున్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, గోనె సంచులు, రవాణా తదితర వాటిని అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోనున్నారు. వేసవి దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా తాగునీరు తదితర సౌకర్యాలను కల్పించనున్నారు. దీనికి సంబంధించిన కార్యాచరణపై ఏప్రిల్ 10వ తేదీన ఆర్థిక, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల మంత్రులు హరీష్‌రావు, నిరంజన్‌రెడ్డి, కమలాకర్‌లు భేటీ కానున్నారు. ఇందులో ప్రధానంగా ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమయ్యే నిధుల సమీకరణ, గన్నీ బ్యాగుల సేకరణ, రైస్ మిల్లర్లతో ఒప్పందం వంటి వాటితో సహా ధాన్యం కొనుగోలు కేంద్రాల స్థలాల ఏర్పాటు, ట్రాన్స్‌పోర్టు తదితర అంశాలపై ఈ భేటీలో చర్చించనున్నారు.

# షార్ట్‌టర్మ్ ఒకేషనల్ సర్టిఫికెట్ కోర్సుల గుర్తింపునకు గడువు పెంపు

### ఏప్రిల్ 15 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులిచ్చిన కమిషనర్

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో షార్ట్ టర్మ్ ఒకేషనల్ సర్టిఫికెట్ కోర్సులు అందించడం కోసం కాలేజీలు, ఎన్‌జీవో సంస్థల నుంచి గుర్తింపు కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ తెలిపారు. దరఖాస్తులను ఏప్రిల్ 15 వరకు స్వీకరించనున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన సంస్థలు, విద్యార్థులు వస్తారనుకున్న ఎన్‌జీవో సంస్థలు సర్టిఫికెట్ కోర్సుల గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒకేషనల్ కోర్సులు 53కి పైగా ఉన్నట్టు ఎస్ఐవిఈ అధికారులు చెబుతున్నారు. 3 నెలల షార్ట్ టర్మ్ కోర్సు పూర్తయిన వారికి అధికారులు గత నెలలో పరీక్షలను పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. అలాగే కొత్తగా షార్ట్ టర్మ్ కోర్సులో చేరాలనుకునే వారికి ఇప్పుడు ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు.

# 13 యేళ్లకే ఆగిన గుండె

### ఆర్ధరాత్రి గుండెపోటుతో బాలిక మృతి



స్రవంతి (ఫైల్)

**మరిపెడ, మార్చి 31, ప్రభాతవార్త:** ఆడుతూ.. పాడుతూ.. గడపాల్సిన పసి గుండెకు ఎంత కష్టం వచ్చిందో.. 13ఏళ్ల పసి హృదయం ఇగ నేను కొట్టుకొను అని ఆగింది.. సాయంత్రం వరకు తోటి మిత్రులతో సరదాగా ఆడిపాడిన బాలిక గుండె హఠాత్తుగా ఆగి తిరిగిరాని లోకాలకు వెళ్లింది. ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే ఆ తల్లిదండ్రులకు గుండెపోటు కడుపుకోత మిగిల్చింది. ఈ హృదయ విధారక సంఘటన మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని బోడతండాలో శుక్రవారం తెల్లవారుజామున చొటుచేసుకుంది. తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బోడ లక్‌పతి,వసంత దంపతులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం. రెండో సంతానంగా బోడ స్రవంతి(13) స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాలలో 6వ తరగతి చదువుతుంది. శ్రీరామనవమి సందర్భంగా పాఠశాలకు సెలవుకావడంతో సాయంత్రం వరకు తండాలో తోటి పిల్లలతో ఆడుకొని నాయనమ్మ వద్ద నిద్రించింది. తెల్లవారుజామున ఆయాసపడుతూ నాయినమ్మను లెపి కుప్పకూలిపోయింది. తల్లిదండ్రులు నిర్మాణంలోఉన్న కొత్త ఇంటి వద్ద నిద్రించగా అందుబాటులో ఉన్న బాబాయ్ వచ్చి సీపీఆర్ చేసి ఆర్ఎంపి వద్దకు తీసుకెళ్లారు. కాని అప్పటికే బాలిక మృతిచెందినట్లు వైద్యుడు తెలుపడంతో కన్నీటి పర్యంతమయ్యారు. చిన్నారిమృతి విషయం తెలుసుకున్న చుట్టుప్రక్కల గ్రామాల వారు తండోపతండాలుగా వచ్చి బాలిక మృతదేహానికి నివాళులు అర్పించారు. ఇంత చిన్నవయసులో గుండెపోటుతో మరణించడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగింది. ముద్దులొలికే చిన్నారిని చూసి ప్రతి ఒక్కరు కన్నీటిపర్యంతమయ్యారు.

# హిందూ రాజ్యం పేరిట దేశంలో మతచిచ్చు

### బిజెపి హటావో.. దేశ్ బచావో నినాదంతో ఏప్రిల్ 14 నుంచి పల్లెపల్లెకు సిపిఐ

### ఆ పార్టీ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** హిందూ రాజ్యం పేరిట దేశంలో మతచిచ్చులను రేపుతూ జనజీవనాన్ని అతలాకుతలం చేస్తోందని తొమ్మిదేళ్ళ తన బిజెపి తనపాలనలో దాదాపు 15లక్షల కోట్ల రూపాయల అప్పులను ప్రజలపై భారం మోపిందని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని దుయ్యబడుతూ పేదల రాజ్యం తెచ్చే క్రమంలో బిజెపి హటావో దేశ్ బచావో నినాదంతో ప్రజలను చైతన్యవంతులను చేసి పోరాటాలవైపు కదిల్చేందుకు ఈ ఏప్రిల్ 14నుండి మే 15వరకు దేశవ్యాప్తంగా పల్లెపల్లెకు సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రకటించారు.ఈ మేరకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పన్నులను ఇబ్బడి ముబ్బడిగాపెంచుతూ పేదలను భ్రష్టుపట్టిస్తున్న మోదీ ప్రభుత్వం ఇపుడు మరోమారు టోల్‌టాక్స్‌లపై 5శాతం,ప్రజల ఆరోగ్యాలకు సంబంధించిన మందులపై 12శాతం పన్నులను విధించి వికటాట్టాహాసం చేస్తోందని చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు.సెంటిమెంట్ రాజకీయంతో దేశాన్ని ఏలుదామనుకుంటూ తమ పబ్బం గడుపుకోవడంపై ప్రజలు తిరుగుబాటు చేయకతప్పదని చాడ వెంకటరెడ్డి హెచ్చరించారు.భాజపాలో ఉన్నవారు అందరూ పతిత్తులనే విధంగా విపక్ష పార్టీల నేతలపై సిబిఐ,ఈడిలను ఉసిగొల్పి దాడులు చేయించడం ఒక్క మోదీ ప్రభుత్వానికే చెల్లిందని గరంగరంగా బదులిచ్చారు.ఇకనైనా ప్రజలు గెలిపిస్తే ప్రజాగొంతుకగా నిల్చుని అండగా ఉంటామని చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్,సిపిఐ రాష్ట్రసమితిసభ్యులు గడిపె మల్లేష్,రాష్ట్రసమితి నాయకులు ఎడల వనేష్,సీనియర్ నాయకులు జాగిరి సత్యనారాయణగౌడ్,జనగామ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

# కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ ఉత్తర్వులను జారీ చేయాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఎం కార్యదర్శి తమ్మినేని లేఖ

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు, లెక్చరర్లను రెగ్యులరైజ్ చేస్తూ వెంటనే ఉత్తర్వులివ్వాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన శుక్రవారం లేఖ రాశారు. రాష్ట్రంలో గత 20 ఏళ్లకుపైగా విద్య, వైద్య, రంగాలతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులు, లెక్చరర్లు పని చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. వీరి సర్వీస్‌ను క్రమబద్ధీకరించేందుకు 2016లో జీవో నంబర్ 16ను ప్రభుత్వం జారీ చేసినప్పటికీ న్యాయస్థానాల తాత్కాలిక ఉత్తర్వులో క్రమబద్ధీకరణను నిలిపివేశారని లేఖలో గుర్తు చేశారు. 2021 డిసెంబర్‌లో సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చిందని.. 2022 మార్చి 9న రాష్ట్రంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న 11,103 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. 2023 ఫిబ్రవరి 6న కూడా రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం తరపున బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ఏప్రిల్ 1 నుంచి తెలంగాణ రాష్ట్రంలో 11,103 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, లెక్చరర్లను క్రమబద్ధీకరణ చేయనున్నట్టు ప్రకటించారని తమ్మినేని తన లేఖలో పేర్కొన్నారు. కానీ ఇప్పటి వరకు (మార్చి 31 వరకు) కూడా ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వం నుంచి జారీ కాలేదన్నారు. కాబట్టి ముఖ్య మంత్రిగా జోక్యం చేసుకొని కాంట్రాక్ట్ ఉద్యోగులు, లెక్చరర్ల క్రమబద్ధీకరణకు ఉత్తర్వులు జారీ చేసేందుకు అవసరమైన ఆదేశాలు ఇవ్వాలని సీఎంకు రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

# దళారుల చేతులో పసుపు రైతుల దోపిడీ

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** పసుపు రైతులు దళారుల దోపిడీకి గురవుతున్నారు. మొన్నటి వరకూ ధరలు లేకపోవడంతో నష్టాల పాలైన రైతులు ఇటీవల కాలంలో క్వింటాలుకు 5 వేల రూపాయలకు పైగా రేటు పలుకుతుండటంతో ఒకింత ఊపిరి పీల్చుకున్నారు. అయితే వ్యాపారులు, దళారులు కుమ్మకై రేట్లు తగ్గించి ఇష్టం వచ్చిన ధరలకు కొనుగోలు చేస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్ తదితర జిల్లాల్లో పసుపు మద్దతు ధరలు ఇవ్వకుండా దోపిడీ చేస్తున్నట్లు పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తర తెలంగాణలో అతి పెద్ద వ్యవసాయ మార్కెట్ యార్డుగా పేరుగాంచిన నిజామాబాద్ మార్కెట్ యార్డులో గరిష్ట పసుపు ధర 7,200 రూపాయలు కాగా, కనిష్టంగా 4,500 రూపాయలుగా ఉంటోంది. గోళ రకానికి 6,119 రూపాయలు, కనిస్‌టంగా 4,050 రూపాయల మేర ధర పలికింది. తీరా రైతుల వద్దకు వచ్చే సరికి కనిష్టంగా కోత వెయ్యి రూపాయల వరకూ ఉంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులు అకాల వర్షాలతో పాటు, పసుపు నిల్వ చేసే స్థలం లేక వచ్చిన కాడికి అమ్ముకుంటున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని నోటీసు బోర్డులో పెట్టిన ధరలకు రైతులకు ఇస్తున్న ధరలకు 500 రూపాయల నుండి 1,000 రూపాయల వరకూ తగ్గించి కొనుగోలు చేస్తున్నారని వాపోతున్నారు.



# బ్లూక్రాస్‌కు ఎస్‌బిఐ రూ.24 వేల విరాళం

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** బ్లూ క్రాస్ సొసైటీకి 24 వేల రూపాయలను విరాళంగా ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ అంద చేసింది. హైదరాబాద్‌లో శుక్రవారం బ్లూ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు అక్కినేని అమలకు ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ అధ్యక్షులు నుపూర్ జింగ్రాన్ దీనికి సంబంధించిన చెక్‌ను అంద చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెంపుడు జంతువుల సంరక్షణ కోసం బ్లూ క్రాస్ కృషి చేస్తోందన్నారు.

# అదానీ, అంబానీ, బిజెపి ఒక్కటే

### కాంగ్రెస్ 60 యేళ్ల పాలనలో దేశాన్ని అభివృద్ధి చేస్తే తొమ్మిదేళ్లలో బిజెపి నాశనం చేస్తోంది

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్



మీడియాతో మాట్లాడుతున్న అంజన్‌కుమార్‌యాదవ్

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అదానీ, అంబానీ, బిజెపి ఒక్కటేనని అదాని విషయాన్ని పార్లమెంట్‌లో చర్చిస్తే రాహుల్‌గాంధీపై బిజెపి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని తాడూరురి బాలాగౌడ్ ఫంక్షన్ హాల్‌లో శు క్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. రాహుల్‌గాంధీపై కక్ష సాధింపు చర్యలకు రాబోయే రోజుల్లో అందోళనలు మరింత ఉధృతం చేస్తామని..ఇవి అంతం కాదు అరంభం మాత్రమేనని తెలిపారు. లోక్‌సభలో అదానీ 20 వేల కోట్ల విషయంలో చర్చకు పట్టుబడితే మోడీ ఎప్పుడో జరిగిన కేసును వెలికితీసి రాహుల్‌గాంధీకి జైలు శిక్ష వేయించడంతో పాటు వెంటనే ఎంపి పదవిపై అనర్హత వేటువేసి బంగ్లా ఖాళీ చేయించారని వాపోయారు. రాహుల్‌గాంధీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రకు దేశ వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన విశేషన స్పందన చూసి ఓర్వలేకనే బిజెపి, అర్‌ఎస్‌ఎస్‌లు కుట్రలు పన్నాయన్నారు. రాహుల్‌గాంధీని పప్పు అంటూ వ్యాఖ్యానించారని నిప్పులగా మారడంతో బిజెపికి వణుకు పుడుతుందన్నారు. 60 యేండ్ల పాటు దేశం కోసం వారి అస్తులతో పాటు ప్రాణత్యాగం చేసిన గొప్ప కుటుంబమన్నారు. రాహుల్‌గాంధీ నీతి నిజాయితి గల నాయకుడన్నారు. కాంగ్రెస్ పార్టీ 60 యేండ్ల పాలనలో దేశాన్ని అభివృద్ధి చేస్తే 10 యేండ్లలో బిజెపి నాశనం పట్టిస్తుందన్నారు. దేశ అర్ధిక సంపదను అదానీ, అంబానీలకు లక్షల కోట్లు అంటగట్టి దేశాన్ని భ్రష్టు పట్టించిన ఘనత బిజెపికే దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పన ఉద్యోగాలు కల్పించడంలో కేంద్రం ప్రభు త్వం పూర్తిగా విఫలమైందన్నారు. డబుల్ ఇంజన్ అంటే అదానీ, మోడీలేనని అరోపించారు. బిజెపి హిందుత్వం, మతం పేరిట సెంటిమెంటుతో రాజకీయం చేస్తుందని హిందుత్వం బిజెపికి ఎవరైనా రాసిచ్చారా అని ప్రశ్నించారు. బిజెపికి అభివృద్ది తెలియదని ఎవరైనా గట్టిగా మాట్లాడితే ఈడీ, సీబీఐల పేరుతో దాడులు చేయిస్తుందన్నారు. రాష్ట్రంలో పేపర్ లీకేజీపై ప్రతి ఒక్కరూ స్పందించాలన్నారు. రాహుల్‌గాంధీకి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. రాహుల్‌గాంధీకి మద్దతుగా అన్ని విపక్షాలు కలిసి రావడం శుభ పరిణామం అన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, అంక్షారెడ్డి, గంప మహేందర్‌రావు, ఎం.డి. ఇమామ్(అత్తు), డాక్టర్ లక్కరసు సూర్యచ ంద్రవర్మ, బొమ్మల యాదగిరి, వంగిరి నాగరాజు, గయాస్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయండి

### జనగణనలో బిసిల కులగణనను చేపట్టండి

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు ఎంపి.ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, మార్చి 31,ప్రభాతవార్త:** కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనగణనలో కులగణన చేపట్టాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం కేంద్రమంత్రి అమిత్‌షాను కోరింది. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు, ఎంపి.ఆర్.కృష్ణయ్య నేతృత్వంలోని ప్రతినిధి బృందం శుక్రవారం హోంమంత్రి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వివిధ బిసి అంశాలపై చర్చించి 16 డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం త్వరలో దేశవ్యాప్తంగా జనగణన చేపట్టబోతున్న నేపథ్యంలో బిసిల కులగణన చేయాలని కోరామన్నారు. జనగణన పట్టికలోని 34కాలమ్స్‌కు అదనంగా మరోకాలం పెట్టి బిసికులాల గణన లెక్కించాలన్నారు. ఈసందర్భంగా తమడిమాండ్లను విన్న అమిత్‌షా 27మంది బిసిలకు కేంద్రమంత్రి వర్గంలోకి తీసుకున్నామని ఆరుగురు గరవ్నర్లను నియమించడంతోపాటు బిసి కమిషన్‌కు రాజ్యాంగ బద్ధమైన హోదా ఇచ్చామని తెలిపారని అలాగే బిసిలకు ప్రత్యేకమంత్రిత్వశాఖ ఏర్పాటు, బిసిలబడ్జెట్‌పెంపు వంటిఅంశాలపై సానుకూలంగా స్పందించినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. ఈప్రతినిధి బృందలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరడి భూపేష్‌సాగర్, జాతీయ నాయకులు కె.రాము, కర్రి వేణుమాధవ్, భాషయ్య, పురుషరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే ఒక గొంతు నొక్కితే లక్షలాది గొంతులు ప్రశ్నిస్తాయి

### కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి

**(హైదరాబాద్) ధర్నాచౌక్, మార్చి 31, ప్రభాతవార్త:** దేశ ప్రజల పక్షాన ప్రశ్నించే రాహుల్ గాంధీ ఒక్క గొంతును కేంద్ర ప్రభుత్వం నొక్కేసే ప్రయత్నం చేస్తోందని, రాహుల్ గాంధీ గొంతును నొక్కే ప్రయత్నం చేస్తే లక్షలాది రాహుల్‌గాంధీ గొంతులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాయని కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి హెచ్చరించారు.

శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని హోటల్ మారియట్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాహుల్ గాంధీపై వేసిన అనర్హతవేటును తీవ్రంగా ఖండించారు. ప్రధాని తన స్థాయిని దిగజారుస్తున్నారని, గతంలో ఏ ప్రధాని కూడా ఈ విధంగా రాజకీయ కక్షలకు పాల్పడలేదని ధ్వజ మెత్తారు. ఆదానీతో మోడీకి ఉన్న సంబంధం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఇడి, సిబిఐ వంటి ఇన్వెస్టిగేటెడ్ ఏజన్సీలన్నీ ఆదానీ 23వేల కోట్ల వ్యవహారంలో ఎందుకు మౌనం వహిస్తున్నాయని ప్రశ్నించారు. ప్రశ్నించే వారిని అరెస్ట్ చేస్తున్నారని, ఇప్పుడు తాను ప్రశ్నిస్తున్నాను కాబట్టి తనపై కూడా దాడి చేయవచ్చునని అన్నారు. అధికార మదంతో మోడీ ప్రభుత్వం ఒక వ్యక్తిని తొక్కుతున్నామని అనుకుంటున్నారు కానీ, వారు తొక్కుతున్నది ఒక వ్యక్తిని కాదని, భారతదేశాన్ని అనే విషయం గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్‌శాస్త్రి వంటి ప్రధానులు పరిపాలించిన దేశానికి మోడీ వంటి అబద్ధాలు చెప్పే వ్యక్తి ప్రధాని అని చెప్పుకోవలసి రావటం సిగ్గుచేటని మండిపడ్డారు. డెబ్బై సంవత్సరాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అబద్ధాలు చెప్పే ప్రధాని ఇస్రో వంటి సంస్థలకు పునాదులు వేసింది ఎవ రని ప్రశ్నించారు. పార్లమెంట్ విధానాలను అవలంబించలేని వాడు, రాజ్యాంగాన్ని గౌరవించ లేని వాడు, భారతీయుడి హక్కులను గమనించలేనివాడు కొత్త పార్లమెంట్ కట్టించి ఏమి లాభమని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రాహుల్‌గాంధీకి అండగా కోట్లాదిమంది భారతీయులు ఉన్నారని హెచ్చరించారు. ఈ సమావేశంలో నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మాజీమంత్రి రేణుకా చౌదరి

# ఐపిఎల్ తొలిమ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ విజయం



## చివరి ఓవర్ వరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్
## ఐదు వికెట్ల తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్ ఓటమి

**అహ్మదాబాద్, మార్చి 31 :** అంగరంగ వైభవంగా ప్రారంభం అయిన ఐపిఎల్ 2023 సీజన్ తొలిమ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 178 పరుగులుచేయగా తర్వాత లక్ష్యఛేదలో బ్యాటింగ్‌చేసిన గుజరాత్ టైటాన్స్ 19.2 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 182 పరుగులుచేసి తొలి మ్యాచ్ విక్టరీని తన ఖాతాలో వేసుకుంది. తొలుత టాస్ గెలిచిన గుజరాత్‌టైటాన్స్ కెప్టెన్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో సిఎస్కే బ్యాటింగ్‌చేపట్టింది. సిఎస్కే బ్యాటర్ రుతురాజ్‌గైక్వాడ్ ఆదిలోనే విధ్వంసం సృష్టించాడు. తొమ్మిది సిక్స్‌లు నాలుగు ఫోర్లతో 92 పరుగులుసాధించి సెంచరీ మిస్ అయ్యాడు. ఐపిఎల్ 2023 సీజన్‌లో తొలి అర్ధసెంచరీసాధించిన ఆటగాడిగా రుతురాజ్‌నిలిచాడు. 23 బంతుల్లోనే అర్ధసెంచరీ నమోదుచేసాడు. సిఎస్కే బ్యాటర్లలో రుతురాజ్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చివరిలో ధోనీ ఏడు బంతుల్లో 14 పరుగులతోరాణించాడు. తర్వాత వచ్చిన మొయిన్ ఆలీ 23, బెన్‌స్టోక్స్ ఏడు, అంబటిరాయుడు 12 పరుగులతో తక్కువ స్కోరుకే ఔట్ అయిపోయారు. 18వ ఓవర్‌లో అల్జారీ జోసెఫ్ బౌలింగ్‌లో ఫుల్ టాస్ బంతిని సిక్స్ కొట్టేప్రయత్నంలో ఫీల్డర్ శుభ్‌మన్‌గిల్‌చేతికి గైక్వాడ్ చిక్కాడు. వెంటనే రవీంద్రజడేజా ఒకటి, శివమ్‌దూబే 19 పరుగులకే ఔట్ అయ్యారు. ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో క్రీజ.ఉలోకి వచ్చిన కెప్టెన్ మహేంద్రసింగ్‌దోని 14 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఒక ఫోర్, ఒకసిక్స్‌తో మరో మరో ఏడుపరుగులుచేసాడు. చివరి ఓవర్ వేసిన జాషువా లిటిల్ ఒక సిక్స్ ఫోర్‌కటొట్టాడు. దాంతో చివరి ఓవర్‌లో 13 పరుగులురాగా చెన్నై 178 పరుగులుచేసింది. గుజరాత్ బౌలర్లలో మహ్మద్‌షమీ, అల్జారిజోషఫ్, రషీద్‌ఖాన్‌లు చెరో రెండు వికెట్లు తీస్తే జాషువా లిటిల్‌ఒక వికెట్ తీసాడు. లక్ష్యఛేదనలో బ్యాటింగ్‌చేపట్టిన గుజరాత్ నిలకడగా ఆడుతూ వచ్చింది. నాలుగు ఓవర్లలో స్కోరు ఒక వికెట్‌నష్టపోయి 37 పరుగులుచేసింది. హంగార్గేకర్‌బౌలింగ్‌లో వృద్ధిమాన్‌సాహా ఔట్ కావడంతో సాయిసుదర్శన్ వచ్చాడు. ఇంపాక్ట్‌ప్లేయర్ తుషార్‌దేశ్‌పాండే వేసిన ఐదో ఓవర్‌లో గుజరాత్‌బ్యాటర్లు 15 పరుగులు రాబట్టారు. మొదటి బంతికి శుభ్‌మన్‌గిల్ ఫోర్ బాదాడు. ఫ్రీహిట్‌ను గిల్ సిక్సర్‌గాచేసుకున్నాడు. ఐదు ఓవర్లకు గుజరాత్ 56 పరుగులుచేసింది. శాంటర్న్‌వేసిన ఆరో ఓవర్‌లో మొదటి మూడు బంతుల్లో ఒక్కపరుగురాబట్టలేదు. తర్వాత సాయిసుదర్శన్, గిల్ చెరొక ఫోర్ సాధించారు. పవర్‌ప్లే పూర్తి అయ్యేసరికి గుజరాత్ స్కోరు 65/1గా నిలిచింది. సాయిసుదర్శన్ 11 పరుగులతోక్రీజులో కొనసాగాడు. ఏడు ఓవర్లు పూర్తయ్యేసరికి గుజరాత్ స్కోరు 71 పరుగులకు చేరింది. ఎనిమిదో ఓవర్‌కు వచ్చేసరికి గుజరాత్‌స్కోరు 82 పరుగులకు పెరిగింది. గిల్ 33పరుగులుచేసిసాయిసుదర్శన్ 19 పరుగులతో క్రీజులో కొనసాగారు. ఓవర్లుపెరుగుతున్న కొద్దీ గుజరాత్ జట్టు నిలకడగా ఆడుతూ పరుగులు క్రమేపీ పెంచుకోగలిగింది. తొమ్మిది ఓవర్లకు ఒక వికెట్‌నష్టానికి 89 పరుగులుచేసారు. ఇక పది ఓవర్లుపూర్తయ్యేసరికి గుజరాత్ 93/2 వద్దకు చేరింది. గిల్ 38, హార్థిక్ పాండ్య మూడుపరుగులతోకొనసాగారు. 9.3వ ఓవర్‌లో హంగార్గేకర్‌వేసిన బంతికి సాయిసుదర్శన్ ధోనీకి క్యాచౌట్ అయ్యాడు. జడేజా వేసిన 12.1 ఓవర్‌లో కెప్టెన్ హార్థిక్ పాండ్యా 8పరుగులుచేసి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీనితో 13 ఓవర్లకు స్కోరు 114/3గా నిలిచింది. గిల్ 51, విజయ్‌శంకర్‌మూడు పరుగులతోక్రీజులో కొనసాగారు. రానురాను ఓవర్లు పూర్తి అవుతున్నా పరుగులు కూడా అదేస్థాయిలో పెరుగుపూ వచ్చాయి. చివరికి ఇక గుజరాత్ విజయానికి 18 బంతుల్లో 30 పరుగులు అవసరం అయింది. 17 ఓవర్లకు స్కోరు నాలుగు వికెట్లనష్టానికి 149కి చేరింది. 17.6వ ఓవర్‌లో గుజరాత్‌జట్టు ఐదో వికెట్‌ను కోల్పోయింది. విజయ్‌రుశంకర్ 27 పరుగుల తర్వాత శాంటర్న్‌కు చిక్కాడు. 18 ఓవర్లకు గుజరాత్ 156/5గా నిలిచింది. 12 బంతుల్లో 23 పరుగులు అవసరం అయింది. చిట్టచివరి ఓవర్ ఆద్యంతం ఉత్కంఠగానే సాగింది. 12 బంతుల్లో గుజరాత్‌కు 23 పరుగులు అవసరమైన దశలో క్రీజులో రాహుల్ తెవాటియాతోపాటు రషీద్‌ఖాన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. తెవాటియా పరుగులుచేయడానికి ఇబ్బందిపడుతున్న క్రమంలో 12 బంతుల్లో 23 పరుగులు అనుమానంగా మారింది. 19వ ఓవర్‌వేసిన దీపక్‌చాహర్ తొలిమూడు బంతులకు కేవలం ఐదుపరుగులుమాత్రమే ఇచ్చాడు. అయితే స్ట్రైకింగ్ ఎండ్‌లోకి వచ్చిన రషీద్‌ఖాన్ తొలి బంతినే లాంగాన్‌మీదుగా భారీ సిక్సర్ బాదాడు. తర్వాత బంతిని ఫోర్‌కొట్టాడు. గుజరాత్ లక్ష్యం ఆరు బంతుల్లో ఎనిమిది పరుగులకు చేరింది. అప్పటివరకూ భారీ షాట్లు ఆడేందుకు ఇబ్బందిపడ్డ తెవాటియా 20వ ఓవర్‌లో వరుసగా ఒక సిక్స్, ఒక ఫోర్ బాది మ్యాచ్‌ను ఫినిష్‌చేసాడు. జట్టులో శుభమన్‌గిల్ మంచి ఇన్నింగ్స్‌తో అలరించాడు. కేన్ విలియమ్సన్ స్థానంలో ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వచ్చిన సాయిసుదర్శన్ 22పరుగులతో పర్వాలేదనిపించాడు. అయితే సాహా, హార్థిక్ పాండ్యాలుమాత్రం విఫలం అయ్యారు. విజయశంకర్ 27 పరుగులుచేసి కొంత రాణించాడు.

## మత్స్య రంగం అధికారీకరణపై దృష్టి
### కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడి

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** మత్స్య రంగాన్ని అధికారీకరణపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. పిఎం కిసాన్ సమృద్ధి సాహ్ యోజనను ఉటంకిస్తూ మత్స్య రంగాన్ని లాంఛనప్రాయంగా తీసుకురావడానికి కేంద్రీకృత జోక్యం చేసుకోవాలనే ఆలోచనతో ఉంది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇందులో డిజిటల్ ఇన్‌క్లూజన్, క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్, వర్కింగ్ క్యాపిటల్ కోసం ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ అందించడం, వినియోగదారులకు సురక్షితమైన చేప ఉత్పత్తులను పంపిణీ చేయడానికి సరఫరా గలుసులను ఏర్పాట చేయడానికి సూక్ష్మ, చిన్న సంస్థలను ప్రోత్సహించడం, దేశీ మార్కెట్‌ను విస్తరించడం వంటివి ఉన్నాయని మంత్రత్వ శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా 6 వేల కోట్ల రూపాయలతో కొత్తగా ప్రకటించిన పదకం మత్స్యకారులు, విక్రేతలు, చిన్న వ్యాపారాల ఆదాయాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని పేర్కొంది. కాగా భారతీయ మత్స్య రంగం చాలా ఆరోగ్యకరమైన వేగంతో అభివృద్ధి చెందుతుందని వివరించింది. దేశం ఇప్పటికే మూడవ అతి పెద్ద చేపల ఉత్పత్తదారుగా, రెండవ అతి పెద్ద ఆక్వా కల్చర్ ఉత్పత్తిదారుగాను ఉందని వెల్లడించింది. అంతేకాకుండా చేపల, మత్స్య ఉత్పత్తుల్లో నాల్గవ అతిపెద్ద ఎగుమతిదారుగా అవతరించిందని పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రెండంకెల వార్షిక వృద్ధి రేటు 10.34 శాతానికి చేరుకుందని, సమీప భవిష్యత్‌లో మరింత వృద్ధిని సాధించవచ్చని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలియచేసింది.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజి వ్యవహారంలో
# ప్రభుత్వానిది నిర్లక్ష్యవైఖరి
### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, ఉద్యమ కార్యాచరణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ విషయంలో చాలా నిర్లక్ష్యంగా పనిచేస్తుంది టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ ఉద్యమ కార్యాచరణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షులు బలమూరి వెంకట్, సీనియర్ నేతలు మానవతారాయ్, పవన్ మల్లాది, బాలలక్ష్మితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. అంతకుముందు పేపర్ లీకేజీ వ్యవహారంలో టిపిసిసి వేసిన కమిటీ సమావేశం గాంధీభవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా వరుస ఉద్యమాలను చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగుల విషయంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వం ఏ మాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తుందన్నారు. ఈ విషయంలో తెలంగాణ సమాజం చాలా ఆందోళనలో ఉంది, కాంగ్రెస్ పార్టీ తరుపున ఇప్పటికే పోరాటాన్ని ఉధృతం చేసామన్నారు. ఈ విషయంలో తెలంగాణ సమాజం చాలా ఆందోళనలో ఉందని, కాంగ్రెస్ పార్టీ తరుపున ఇప్పటికే పోరాటాన్ని ఉధృతం చేసామన్నారు. ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడానికి, విస్తరించేందుకు టిపిసిసి ఒక ఉద్యమ కార్యాచరణ కమిటీ వేసిందన్నారు. సిట్ విచారణ జరగక ముందే కెటిఆరన ఇద్దరి వల్లనే ఈ పేపర్ లీకేజీ జరిగిందని చెప్పడం సిట్‌పై ప్రభావం చూపడమే అన్నారు. అందుకే సిబిఐతో గానీ, సిట్టింగ్ జడ్జితోగానీ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్‌సి కమిటీ రద్దు చేసి కొత్త కమిటీ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించాలన్నారు. గవర్నర్, రాష్ట్రపతిలు ఈ విషయంలో పట్టించుకుని న్యాయం చేయాలన్నారు. అందుకోసం బిఆర్ఎస్, బిజెపి పార్టీలను మినహాయించి అన్ని పార్టీలు, యువజన, విద్యార్థి సంఘాలతో కలిసి పోరాటం చేసి న్యాయం జరిగే విధంగా చేస్తామన్నారు. ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షులు బలమూరి వెంకట్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ వ్యవహారం చాలా అక్రమాలతో కూడుకున్నదన్నారు. ఇప్పటికే ఈ అంశంలో కాంగ్రెస్ వీధి పోరాటాలు, రాజకీయ ఉద్యమాలు, న్యాయపోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు పోరాటంచేస్తామన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి మాట్లాడుతూ 30లక్షల మంది యువతకు సంబందించిన ఈ పేపర్ లీకేజీ విషయంలో ప్రభుత్వం వైఖరి చాలా నిర్లక్ష్యంగా, అసహనంగా ఉందన్నారు. సిట్ విచారణలో ఎలాంటి న్యాయం జరగదని, ఏ విషయంలో సిబిఐ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు. ఛైర్మన్ జనార్థన్‌రెడ్డిని సస్పెండ్ చేయాలన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారం బయటకు వచ్చి నెల రోజులు అవుతున్నా, ఇంత వరకు ఎలాంటి చర్యలు లేవన్నారు.



## టిఎస్‌పిఎస్‌సి కార్యాలయ ముట్టడికి యత్నం.. షర్మిల అరెస్టు
### లుక్‌అవుట్ నోటీసులు ఇవ్వడానికి నేనేమైనా క్రిమినల్‌నా?: వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి అరెస్టు అయ్యారు. గత కొద్ది రోజులుగా టిఎస్‌పిఎస్‌సి లీకేజీ వ్యవహారంపై మండిపడుతున్నారు. గత రెండు రోజులక్రితం ఉస్మానియా ఆసుపత్రికి సందర్శనకు ప్రయత్నిం చగా అరెస్టు చేయగా, శుక్రవారం టిఎస్‌పిఎస్‌సి ముట్టడికి యత్నించిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో పాటు పార్టీ నేతలను అరెస్టు చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ టిఎస్‌పిఎస్‌సి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించారు. పార్టీ శ్రేణులతో పాటు షర్మిల టిఎస్‌పిఎస్ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు యత్నించగా, అమెను అరెస్టు చేసి గోషామహల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఆమెను లోటస్‌పాండ్ నివాసానికి తరలించారు. ఈ సందర్భంగా షర్మిల ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీలో చిన్నవాళ్లను దోషులుగా చిత్రీకరిస్తున్నారని, పెద్ద వ్యక్తులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టిఎస్‌పిఎస్ ముందు ఆందోళన అంటే హౌజ్ అరెస్టు చేస్తున్నారన్నారు. నేను బయటకు వెళ్లాలంటే ఇతర కారణాలు చూపించి అరెస్టు చేస్తున్నారన్నారు. నిరుద్యోగులకు న్యాయం చేయాలని గురువారం రాత్రి ఇంటి నుంచి బయటకు వచ్చానని, ఒక హోటల్ రూంలో తలదాచుకుని ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. నాకు లుక్ అవుట్ ఆర్డర్ నోటీసులు ఇచ్చారని, నా ఇంటి చుట్టూ వందల మంది పోలీసులు పెట్టారన్నారు. నాకు లుక్ అవుట్ ఆర్డర్ ఇవ్వడానికి నేనే ఏమైనా క్రిమినల్‌నా అంటూ ప్రశ్నించారు.

# జూనియర్ కాలేజీల కాంట్రాక్ట్ లెక్చరర్లకు బదలీలు

### హెల్త్, స్పౌజ్, మెడికల్, మ్యూచివల్ బదలీలు చేసిన ఇంటర్ విద్య కమిషనర్
### బదలీ ఆదేశాలిచ్చిన ఆర్‌జెడి

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లకు బదలీలను చేస్తూ ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అయితే బదలీలను కేవలం హెల్త్, స్పౌజ్, మెడికల్, మ్యూచివల్ కోరుకున్న వారికి మాత్రమే చేశారు. ఎంతో కాలంగా కాంట్రాక్ట్ లెక్చరర్లు తమకు బదలీలు కావాలని కోరినప్పటికీ ప్రభుత్వం అనుమతించలేదు. దీంతో కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘాలు ప్రభుత్వానికి పలు దఫాలుగా విజ్ఞప్తులు చేయగా.. కాంట్రాక్ట్ లెక్చరర్లు అందరికీ బదలీలకు అవకాశం కల్పించకుండా ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి, భార్యభర్తలు వేరు జిల్లాల్లో పనిచేస్తున్న వారికి, వితంతువులకు, అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి, వీరితోపాటు పరస్పర బదలీలు కావాలనుకున్న వారికి బదలీలను చేయడానికి అనుమతిస్తూ ఇంటర్ విద్య కమిషనర్ ఫిబ్రవరిలో ఆదేశాలు ఇచ్చారు.

బదలీలు కావాలనకునే వారు ఏప్రిల్ 1 నుంచి కొత్త ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుందని ఆర్డర్స్‌లో పేర్కొన్నారు. ఇటువంటి వాటి కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో వాస్తవంగా అటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారు ఎవరనేది దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారుల(డీఐఈవో) నుంచి సమాచారాన్ని సేకరించిన అనంతరం బదలీలకు ఇంటర్ విద్య కమిషనర్ అనుమతించారు. అయితే బదలీల ఆర్డర్‌ను ఇచ్చే అధికారం రీజినల్ జాయింట్ డైరక్టర్(ఆర్‌జేడీ) జయప్రదబాయికి అప్పగించారు. దీంతో హెల్త్, స్పౌజ్, మెడికల్, మ్యూచివల్ బదలీలకు సంబంధించిన ఆర్డర్లను ఆర్‌జేడీ శుక్రవారం జారీ చేశారు.

**స్పాట్‌లో ఉన్నవారు యధావిధిగా**
**కొనసాగవచ్చు: ఆర్‌జేడీ జయప్రదబాయి**

హెల్త్, స్పౌజ్, మెడికల్, వీడో, మ్యూచివల్ బదలీలు పొందిన వారు ప్రస్తుతం పనిచేస్తున్న కాలేజీలో ఏప్రిల్ 1 తరువాత రిలీవ్ అయి.. వారికి కేటాయించిన కాలేజీలో చేరాలని సూచించారు. అయితే ఇప్పటికే శుక్రవారం నుంచి ప్రారంభమైన ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్‌లో ఉండి బదలీలు అయిన వారు యధావిధిగా స్పాట్ విధుల్లోనే కొనసాగవచ్చని ఆర్‌జేడీ జయప్రదబాయి స్పష్టం చేశారు. స్పాట్‌లో లేని వారు మాత్రం బదలీల్లో చేరాలని సూచించారు. స్పాట్‌లో ఉన్న వారు వాల్యుయేషన్ పూర్తి అయిన తరువాత పాత కాలేజీలో రిలీవ్ అయి.. కొత్త కాలేజీలో చేరాలని సూచించారు. స్పాట్‌లో ఉండి.. బదలీలు పొందిన వారు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.



## కౌన్సిల్ సమావేశానికి పెట్రోలు బాటిల్‌తో కౌన్సిలర్ సురేష్‌బాబు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలో తన వార్డు నుంచి ఎన్నికైన రెండేళ్ళు అవుతున్నా ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగలేదని, పలు పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చేయకపోవడంతో నిరసనగా తాను ఆత్మహత్య చేసుకుంటానని అధికార పక్షానికి చెందిన తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ సంకు సురేష్‌బాబు పెట్రోలు బాటిల్‌తో ఆత్మహత్యాయత్నం చేయ డం సమావేశంలో కలకలం రేపింది. సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. తాను వైసీపీ పార్టీకి చెందిన వాడి నని, పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అవుతోందని, మున్సిపల్ కౌన్సి లర్‌గా తాను ఎన్నికై రెండేళ్ళు అవుతున్నా తాను ప్రధానంగా ప్రజల కోసం కోరిన కల్వర్టు డ్రెయినేజీ, పైపు లైన్, రోడ్లు వేయకపోవడంతో ప్రజలు ముం దుకెళ్ళలేకపోతున్నానని ఆవేదనతో కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన పక్కనే కూర్చున్న జనసేన పార్టీకి చెందిన నాల్గవ వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీ ఆ పెట్రోలు బాటిల్‌ను తీసుకొనడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కౌన్సిలర్ల ఈ సంఘటనతో నిశ్రేష్టులయ్యారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, సహకరిస్తామని ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, కమిషనర్ దుర్గాప్రసాద్ హామీనివ్వడంతో కౌన్సిలర్ సురేష్‌బాబు శాంతించారు.

# టిటిడి యాజమాన్య పద్ధతులపై ఐఐటి ప్రొఫెసర్లు పుస్తక వివరణ

**తిరుమల,మార్చి 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయం గురించి ,ఇక్కడ భక్తులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలపై రచయితలు లక్నో అహ్మదాబాద్‌కు చెందిన ఐఐఎం ప్రొఫెసర్లు ఎస్.రవిచంద్రన్, వెంకటరమణయ్య చక్కగా పుస్తకంలో వివరించారని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అభినందించారు. ఈ పుస్తకాన్ని శుక్రవారం ఉదయం పద్మావతి విశ్రాంతి గృహంలో రచయితలు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మతోకలసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ 2017వసంవత్సరంనుంచి 2021 వరకు టిటిడి యాజమాన్య నిర్వహణ, భక్తుల రద్దీ నిర్వహణ, దర్శనం, అన్నప్రసాద వితరణ, లడ్డూల తయారీ, పంపిణీ, వసతి కల్పన అన్ని అంశాల్లో టిటిడి యాజమాన్య పద్ధతుల గురించి పరిశీలన చేసి చక్కగా పొందుపరిచారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కల్యాణకట్ట నిర్వహణ విధానం, మహిళ భక్తులు తలనీలాలు సమర్పించడానికి మహిళా క్షురకులను నియమించిన విషయాలు చక్కగా వివరించారని చెప్పారు. కల్యాణకట్ట, ప్రసాదాల పంపిణీ, సామాజిక సేవా కార్యక్రమాలు, ఆన్‌లైన్‌లో గదులు, దర్శనం టిక్కెట్లు బుక్‌చేసుకోవడం ,విరాళాలు తీసుకోవడం వంటి విషయాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని టిటిడి ఎలా వాడుకుంటుందో చక్కగా రాశారని చెప్పారు. ఎంతో శ్రద్ధతో, ఓపికతో పుస్తకం రాసిన రచయితలు ఎస్.రవిచంద్రన్, వెంకటరమణయ్య లను ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి అభినందించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2021 తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ధార్మిక, సేవా కార్యక్రమాలు, ప్రకృతి సేంద్రీయ గో ఆధారిత వ్యవసాయంతో పండించిన ఉత్పత్తులతో శ్రీవారికి నైవేద్యాలు తయారీ, వెంకన్న ఆస్తులు పరిరక్షణ, బం గారం డిపాజిట్లు, శ్వేతపత్రం, పదిరోజుల వైకుంఠద్వార దర్శనం, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం తదితర విషయాలను ఛైర్మన్ సుబ్బారెడ్డి రచయితలకు వివరించారు.

## సిపిఆర్ చేస్తున్న వారిని అభినందించిన మంత్రి హరీశ్‌రావు
### రియల్ హీరోలంటూ ట్విట్టర్‌లో పోస్టు

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** అత్యవసర సమయంలో సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడుతున్న రియల్ హీరోలను వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అభినందించారు. ప్రాణాలను కాపాడుతున్న వారికి మంత్రి ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలిపారు. కుకునూర్ మండలం, చిన్న కిష్టాపురానికి చెందిన రాజు అనే యువకుడి ప్రాణాలను 108 సిబ్బంది మహేందర్, రమేష్ కాపాడగా.. హైదరాబాద్ హాయత్‌నగర్‌లో కారు నడుపుతూ గుండెపోటుకు గురైన వ్యక్తికి సీపీఆర్ చేసి రాచకొండ పరిధిలోని రామన్నపేట సీఐ మోతిరాం మానవత్వం చాటుకున్నారని ట్విట్టర్‌లో మంత్రి పేర్కొన్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి సీపీఆర్ చేసి ప్రాణాలు నిలబెడుతున్న వారందరూ కనిపించే దేవుళ్లన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సీపీఆర్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన పెరిగితే ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తన ట్విట్టర్‌లో మంత్రి హరీష్ పేర్కొన్నారు.

# ఆలస్యం కానున్న నీట్, జెఇఇ , ఎంసెట్ ఉచిత కోచింగ్!

### ఆన్‌లైనా? ఆఫ్‌లైనా? అనేదానిపై కొనసాగుతున్న సందిగ్ధత
### ఇంటర్ మూల్యాంకనం కొనసాగుతున్న నేపథ్యంలో ఆఫ్‌లైన్‌పై సందిగ్ధం
### ఇప్పటికే విద్యార్థులను ఎంపిక చేసిన డిఐఇఒలు

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు ఇవ్వనున్న నీట్, జేఈఈ, ఎంసెట్ ఉచిత కోచింగ్ ఆలస్యం కానుంది. ఎప్పటి నుంచి ప్రారంభం అవుతుందనేది అధికారులు ప్రకటించలేదు. వాస్తవంగా అయితే ఏప్రిల్ 1 నుంచి ప్రారంభిస్తామని గతంలో ఇంటర్ విద్య అధికారులు ప్రకటించారు. అయితే ఈ ఏడాది ఉచిత కోచింగ్‌ను ఆఫ్‌లైన్‌లో ఇస్తారా? లేక ఆన్‌లైన్‌లో ఇస్తారా? అనేది కూడా సందిగ్ధంగా ఉంది. ఎందుకంటే ఇప్పటికే ఇంటర్ వార్షిక పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనం ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు కోచింగ్ ఇవ్వాల్సిన లెక్చరర్లు మూలాంకనం(స్పాట్)లో పనిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో వారిని ఉచిత కోచింగ్ కోసం వినియోగిస్తే మూల్యాంకనం కొనసాగే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో జేఈఈ, నీట్, ఎంసెట్ ఉచిత కోచింగ్‌ను ఆన్‌లైన్‌లో కొనసాగించాలా? లేకపోతే ఆఫ్‌లైన్‌లో కొనసాగించాలా? అనే అంశంపై అధికారులు ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. దీనిపై అధికారులు రెండు, మూడు రోజుల్లో నిర్ణయించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు ఉచితంగా నీట్, జేఈఈ, ఎంసెట్ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇవ్వాలని ఇంటర్ విద్య అధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ఎంపీసీ, బైపీసీ విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులను ఎంపిక చేయాలని ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులు(డీఐఈవో) నోడల్ ఆఫీసర్లను ఆదేశిస్తూ డిసెంబర్‌లోనే ప్రొసిడింగ్స్ జారీ చేశారు. 2023లో నీట్, జేఈఈ, ఎంసెట్ పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న విద్యార్థుల ఎంపిక ప్రక్రియను విద్యార్థులకు ప్రవేశ పరీక్షను నిర్వహించి ప్రతి జిల్లాల్లో నుంచి,, గ్రూప్ వారీగా 50 మంది బాలికలు.. మరో 50 మంది బాలురను ఇప్పటికే ఎంపిక చేసినట్టు సమాచారం. ఎంపిక చేసి వారికి రెసిడెన్షియల్ విధానంలో ఇంటెన్సివ్ రెసిడెన్షియల్ సమ్మర్ కోచింగ్ పేరుతో ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించారు. ఉచిత శిక్షణను రెసిడెన్షియల్ విధానంలో ఇవ్వనున్న నేపథ్యంలో మోడల్ స్కూల్స్‌లో గానీ లేదంటే ప్రభుత్వ జనరల్ రెసిడెన్షియల్ కాలేజీల్లోగానీ మైనారిటీ గురుకులాల్లోగానీ ఇవ్వాలని అధికారులు గతంలో నిర్ణయించారు.

# వంద కోట్లిస్తే కెటిఆర్‌ను బూతులు తిట్టవచ్చా?

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కె.తారకరామారావుకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. వంద కోట్లు ఇస్తే కెటిఆర్‌ను బూతులు తిట్టవచ్చా అంటూ ప్రశ్నించారు. అసలు మంత్రి కెటిఆర్‌కు పరువు ఉందా? కెటిఆర్ పరువు రూ.100కోట్లఉ అని ఎలా నిర్ణయించుకున్నాడని ఎద్దేవా చేశారు. మంత్రి కెటిఆర్‌కు నిజంగా పరువుంటే టిఎస్‌పిఎస్‌సీ పేపర్ లీకు కేసును సిబిఐకి గానీ, సిట్టింగ్ జడ్జితోగానీ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పేపర్‌లీకేజీ కేసు వ్యవహారంపై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బృందం ఈడి అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పేపర్ లీకేజీ కేసులో నిందితులకు మంత్రి కెటిఆర్‌కు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. అసలు కెటిఆర్‌కు ఎగ్జామ్ డేటా ఎలా వచ్చిందని ప్రశ్నించారు. అధికారులు ఇవ్వలేదని చెబుతున్నారు, మరి దొంగలు ఇచ్చారా? ఆ దొంగలకు కెటిఆర్‌కు సంబంధం ఏమిటని నిలదీశారు. కెటిఆర్‌కు ఈడి ఎవరిచ్చారో, ఈడి విచారణ జరపాలన్నారు. కమిషన్ వెల్లడించకుండా, పబ్లిక్ డొమైన్‌లో లేకుండా కటాఫ్ మార్కులు ఎంతో కెటిఆర్‌కు ఎలా తెలిసిందని రేవంత్ ప్రశ్నించారు. 415 మంది జగిత్యాల నుంచి గ్రూప్ 1 పరీక్ష రాశారని కెటిఆర్ ఎలా చెప్పారన్నారు. విచారణను మంత్రి కెటిఆర్ నియంత్రిస్తున్నారని, మంత్రి చెప్పించే సిట్ అధికారులు చేస్తున్నారని, దీనిపై ఈడి విచారణ జరపాలని కోరామన్నారు.

రాష్ట్రంలో విద్యార్థులు చనిపోతున్న కల్వకుంట్ల కుటుంబానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, ఆధారాలు బయట పెడితే తిరిగి మా మీద కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. శంకర్‌లక్ష్మి నుంచి నేరం మొదలైతే ఆమెను సాక్షిగా పెట్టారన్నారు. పేపర్ లీకేజీ కేసులో ఏ1గా ఉన్న శంకర్‌లక్ష్మి, ఏ2గా

### టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజి సిబిఐకైనా, సిట్టింగ్ జడ్జితోగానీ విచారణ జరిపించండి
### ఇడికి ఫిర్యాదు చేసిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

ఛైర్మన్, సెక్రటరీలను చేర్చాలని డిమాండ్ చేశారు. శంకర్‌లక్ష్మికి తెలియకుండా ఏం జరగదన్నారు. ఈకేసులో ప్రభుత్వ పెద్దలకు సంబంధాలు ఉన్నాయని, దాన్ని కప్పి పెట్టడానికి సిట్ ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం ఇరుకున్న పడ్డప్పుడల్లా సిట్‌ను ఏర్పాలు చేస్తున్నారన్నారు. ఈ కేసులో కావాల్సిన వారిని కాపాడి డిగువస్థాయి ఉద్యోగులను బలిపశువులు చేస్తున్నారన్నారు. ఈ కేసులో కోట్ల రూపాయల లావాదేవీలు నగదు రూపంలో జరిగాయన్నారు ఇందులో విదేశాల్లో ఉన్న వారితో హవాలా రూపంలో నగదు చేతులు మారాయన్నారు. సిట్ కొద్ది మందిని విచారించి, కొంత మందిని వదిలేస్తుందన్నారు. ఆర్థికపరమైన నేరారోపణలున్నప్పుడు కేసును ఈడితో విచారణనజరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో సిట్ ఇప్పటి వరకు సీజ్ చేసిన వాటిని ఈడి తీసుకోవాలన్నారు.

టిఎస్‌పిఎస్‌సి దొంగలు, దోపిడి దారులు అడ్డాగా మారిందని, అనర్హులను సభ్యులుగా నియమించారని రేవంత్‌రెడ్డి అన్నారు. టిఎస్‌పిఎస్‌సి ఘటనపై ప్రభుత్వ కోర్టులో విచారణ ఎదుర్కొంటుందన్నారు. ఈ అంశంపై మేం ఇప్పటికే కోర్టును ఆశ్రయించాం. కోర్టులో కేసు విచారణ జరుగుతోంది, పరీక్ష పత్రాలను అమ్ముకుంటుంటే ప్రభుత్వం మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వం పెద్దలకు అమర వీరుల స్థూపం వద్ద ఉరి తీసినా తప్పులేదన్నారు. ప్రభుత్వ పెద్దలకను అమరవీరుల స్థూపం వద్ద ఉరి తీసినా తప్పులేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రెండువేల మంది విద్యార్థులు మరణించారన్నారు. లక్షల మంది నిరుద్యోగులతో చెలగాటమాడొద్దని రేవంత్‌కోరారు. ఇంత జరిగినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల ఉసులు తీయొద్దు, వాళ్ల ఉసురు తగిలితే సర్వనాశనం అయిపోతారు. ఆధారాలు బయటపెట్టిన, ప్రతిపక్షాలకు సిట్ నోటీలివ్వడేమిటన్నారు. ఆందోళన చేస్తే అరెస్టు చేస్తున్నారని చెప్పారు. పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.



# విజయదశమికి ఆయుధ పూజ

గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి క్రేజీమాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఎన్‌బికె 108.. తగినంత ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో రూపొందుతోంది.. డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహుగారపాటి, హరీష్ పెద్ది భారీఎత్తున నిర్మిస్తున్నారు.. ఉగాది సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా దసరాకి ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నా మని ప్రకటించారు.. విజయదశమికి ఆయుధ పూజ అని అనౌన్స్ చేశారు..అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో బాలకృష్ణ చాలా ఇంటెన్స్ లుక్‌లోకన్పిస్తున్నారు.. పోస్టర్‌లో కాళీమాత విగ్రహం కూడ ఉంది.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది.. ఈచిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. ఎన్‌బికె 108 కి థమన్ సంగీతం అందిస్తున్నారు.

# శ్రీరామ నవమి వైభవాన్ని చాటిన 'ఆదిపురుష్' పోస్టర్

ఇండియన్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జంటగా నటించిన సినిమా ఆదిపురుష్,.. ఓమ్‌రౌత్ దర్శకత్వంలోరామాయణ ఇతిహాస నేపథ్యంలో రూపొందిన ఈచిత్రంలో సైఫ్ ఆలీఖాన్ రావణుడు పాత్రలో, హనుమంతుడి పాత్రలో సన్నీసింగ్ నటిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఈచిత్రం నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు.. ఈ పోస్టర్‌లోరాముడిగా ప్రభాస్, జానకిగా కృతిసనన్, శేష్‌గా సన్నీసింగ్, భజరంజ్‌గా దేవదత్తా నాగే వారికి నమస్కరిస్తున్నట్టు ఉంది.. శ్రీరామ ధర్మాని మరోసారి చాటిచెప్పేలా ఈచిత్రాన్ని రూపొందించారు.. అందుకు తగ్గట్టుగానే శ్రీరాముడి



నైజాలైన ధర్మం, ధైర్యం, త్యాగం వంటి అంశాలు పోస్టర్‌లో కన్పించాయి.. శ్రీరామ నవమి అంటే శ్రీరాముని జన్మదినం, వివాహ మహోత్సవం.. ఆయన మంచితనానికిన ప్రారంభంగా ఆ రోజును జరుపుకుంటున్నారు.. అందుకే అధర్మాన్ని ఓడించి, ధర్మస్థాపన చేసిన రాముడిగా ప్రభాస్ లుక్‌ను డిజైన్ చేశారు. ఇకరీసెంట్‌గా వైష్ణోదేవి ఆలయంలో ఆశీస్సులు అందుకుని మూవీ ప్రమోషన్స్‌ను ఈ శ్రీరామనవమి నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు. అందుకు తగ్గట్టుగానే ఈ పోస్టర్‌తో అభిమానుల్లో ఆనందాన్ని నింపారు. త్వలరో మరింత అగ్రెసివ్‌గా ప్రమోషన్స్ స్టార్ట్ కాబోతున్నాయి.. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఆదిపురుష్ చిత్రాన్ని మూవీ క్రియేషన్స్‌కు చెంది వంశీ, ప్రమోద్‌లతో కలిసి టిసిరీస్ భూషణ్ కుమార్ , క్రిషన్ కుమార్, ఓంరౌత్, ప్రసాద్ సుతార్, రెట్రో ఫైల్స్ రాజేష్ నాయర్ నిర్మించారు. అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందిన ఆదిపురుష్ ఏడాది జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# అతీంద్రియ శక్తుల నేపథ్యంలో



అతీంద్రియ శక్తుల నేపథ్యంలో ది పోప్స్ ఎక్సార్సిస్ట్ చిత్రం రూపొందింది.. ఈ చిత్రానికి జూలి యస్ అవేర్ దర్శకత్వం వహించారు. అమెరికన్ అతీంద్రియ భయానక చిత్రం ఇది.. పోప్ యొక్క భూతవైద్యుడు ఫాదర్ గాబ్రియెల్ అమోర్త్‌గా రస్సెల్ క్రోవ్ నటించారు. ఈచిత్రంలో డేనియర్ జోనట్టో , అలెక్స్ ఎస్సో , ఫ్రాంకో నీరో కూడ నటించారు. సోని పిక్చర్స్ ద్వారా ఇంగ్లీషు, తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏప్రిల్ 7న రాబోతోంది.. కథగా చెప్పాలంటే తండ్రి గాబ్రియేల్ ఒక యువకుడిని భయంకరమైన పరిశోధనను ట్రైనింగ్ ఇస్తాడు.. అపుడు వాటికన్ శతాబ్దాల నాటి కుట్రను వెతికి తీస్తాడు.. ఆ క్రమంలో ఒక ప్రొఫెషనల్ ఇన్వెస్టిగేటర్ దెయ్యంపట్టిన ఒకరిని బయటకు పంపటానికి ప్రయత్నిసాడు.. అపుడు అస్థిరమైన దెయ్యాల నివాసం, శతాబ్దాల నాటి రహస్యం వెనుక చాలా పెద్దకుట్ర వెలుగులోకి వస్తుంది.. వాటికన్ నుంచి హెచ్చరికలు ఉన్నప్పటికీ కథనం సాగుతున్న కొద్దీ, మరిన్ని ఆశ్చర్యకరమైనవిగా అన్పిస్తాయి.. వాటికన్‌లో జరిగిన ఓ సంఘటన ఆధారంగా సినిమా తెరకెక్కింది..

# 'శాకుంతలం' నుంచి మల్లికా మల్లికా సాంగ్



సమంత టైటిల్ పాత్రలో నటించిన సినిమా శాకుంతలం.. దిల్ రాజు సమర్పిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై రూపొందుతోంది.. గుణటీమ్ వర్క్స్ నిర్మించింది.. ఏప్రిల్ 14న ఈచిత్రం విడుదల కానుంది.. నీలిమ గుణ నిర్మాత. గుణశేఖర్ రచించి దర్శకత్వం వహించారు.. తాజాగా ఈచిత్రం నుంచి మల్లికా మల్లికా వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఈసందర భ్ంగా సమంత మాట్లాడారు.. శాకుంతలం చూశాను. అత్యంత అద్భుతంగా అన్పించింది. ఆ క్షణం నుంచి వీడియో సాంగ్స్ విడుదల చేసేద్దామా అన్నంత ఆతృతగా ఉంది.. ఈ విషయాన్ని గుణశేఖర్‌గారితో పంచుకున్నాను. సినిమాలో నాకు అత్యంత ఇష్టమైన పాట మల్లికా మల్లికా... ఇపుడువీడియోలో చూడటం చాలా ఆనందంగాఉందన్నారు.. చైతన్య ప్రసాద్ సాహిత్యం అందించారు. మణిశర్మ సంగీతం అందించారు. గుణశేఖర్ మాట్లాడుతూ, ఈ పాటకుయూనిట్‌లోనూస్పెషల్ అభిమానులున్నారని అన్నారు. సమంతగారికి ఈ పాట ఇష్టమని ఆమె ఇటీవల ఇంటర్వ్యూల్లో చెప్పారని అన్నారు. రికార్డింగ్ సమయంతో ఎంతగా ఆస్వాదించామో, ఈ పాటను తెరమీద చూస్తున్నపుడు అంతే సంతోషం కల్గిందన్నారు. నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ, యూత్‌కి బాగా నచ్చే పాట అనానరు.. రమ్య బెహర అద్భుతంగా ఆలపించారని అన్నారు.. విన్న ప్రతిఒక్కరూ బాగుందన్నారు. ఇపుడువీడియో సాంగ్‌కు మంచి స్పందన వస్తోందన్నారు.. సినిమాలో ఈ పాట ఇంకా గొప్పగా ఉంటుందన్నారు. ఏప్రిల్ 14న విడుదల కానుందని తెలిపారు.

# 'ఊరు పేరు భైరవకోన'

సందీప్ కిషన్, దర్శకుడు విఐ ఆనంద్ రెండోసారి మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు ఊరు పేరు భైరవకోన.. కోసం జతకట్టారు. ఫాంటసీ అడ్వెంచర్‌గా రూపొందుతున్న ఈచిత్రానిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఏకెఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర



సమర్పిస్తున్నారు.. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత.. సందీప్ పుట్టినరోజు సంరద్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కుమంచి స ్పందన వచ్చింది..తాజాగా మేకర్స్ మొదటిసింగిల్ నిజమే నే చెబుతున్నా.. ను విడుదలచేశారు. సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మపై ఈపాటనుచిత్రీకరించారు. హీరో, హీరోయిన్లు చాలా అందంగా కన్పించారు. కాగా కావ్య థపర్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది..

# వెంకటేష్ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం



విక్టరీ వెంకటేష్, ల్యాండ్ మార్క్ 75వ చిత్రం సైంధవ్.. టాలెంటెడ్ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఈ షూట్‌లోవెంకటేష్, ఇతర తారా గణం పాల్గొన్నారు.. ఈసినిమా నిర్మాణ దశలో ఉన్నప్పటికీ, నిర్మాతలు సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు.. సైంధవ్ డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తం గా గ్రాండ్ రిలీజ్ కానుంది.. డిసెంబర్ 25న క్రిస్మస్ మొదటి సోమవారం సెలవుదినం కాబట్టి, సినిమా లాంగ్ వీకెండ్నుఇ ఎంజాయ్ చేయనుంది.. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో వెంకటేష్ చేతిలో మెషిన్ గన్ పట్టుకుని కంటైనర్ పైన కూర్చొవటం కన్పిస్తుంది.. కంటైనర్‌లో కొన్ని పేలు డు పదార్థాలను గమనించ వచ్చు.. పోస్టర్‌లో వెంకటేష సీరియస్‌గా కన్పిస్తున్నారు. మేకర్స్ ఇదివరమే విడుదల చేసిన టైటిల్ పోస్టర్, గ్లింప్స్‌లో వెంకటేష్ ఇంటెన్స్ అవతారంలో కన్పించారు. సైంధవ్ భారీ బడ్జెట్‌తో రూపొందు తోంది.. వెంకటేష్ కెరీర్‌లో ఇది ఖరీదైన మూవీ.. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు.. సంతోష్ నారాయణ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని అన్ని దక్షిణాది భాషలు, హిందీలో కూడ విడుదల కానుంది.

# 'అన్నీ మంచి శకునములే'



ఫీల్‌గుడ్ ఎమోషన్స్‌తో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనరన్లు అన్నివర్గాల ప్రేక్షకులకు, ముఖ్యంగా కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూడాలనుకునేవారికి ప్రైమ్ ఛాయిస్.. ఈ వేసవిలో పూర్తి వినోదాన్ని అందించటానికి సంతోష్ శోభన్, మాళవిక నాయర్ నటిస్తున్న అన్నీ మంచి శకునములే.. థియేటర్లలోకి వస్తోంది.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్ చాలా ఆకర్షణీయంగా ఉంది.. టీజర్, టైటిల్ సాంగ్ సినిమాపై ఆసక్తిని రేకెత్తించాయి.. శ్రీరామ నవమి సందర్భంగా మేకర్స్ రెండోసింగిల్ సీతా కళ్యాణం పాటను విడుల చేశారు.. శ్రీరామ నవమి వేడుకకు తగిన పాట సీతా కళ్యాణ వైభోగమే. పాటంతా ఒక పండగలా ఉంది.. ఈసీజన్‌లోపెళ్లి పాటగా అలరించబోతుంది.. విజువల్స్ వివాహ వేడుకలను అద్భుతంగా చూపించాయి.. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు.. రాజేంద్రప్రసాద , రావు రమేష్, నరేష్, గౌతమి,షావుకారు జానకి, వాసుకి తదితరులు నటిసు న్నారు. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు.. దివ్య విజయ్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది మే 18న వేసవి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# వెండి'తెర' పెద్దయ్య చిత్తూరు నాగయ్య

తెలుగు సినిమా తొలితరం సీనియర్ నటుడు నాగయ్యజీవితం సందేశాత్మకమని ఎపి హైకోర్టు పూర్వన్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. శుక్రవారం వనస్థలిపురం హిల్‌కాలనీలో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో సీనియర్‌నటుడు చిత్తూరు నాగయ్య 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్‌చంద్రకుమార్ నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం ఆయన మాట్లాడారు. నటుడిగా,




గాయకుడిగా, సంగీత దర్శకుడిగా నిర్మాత, దర్శకుడుగా బహుముఖ ప్రతిభాశాలి అన్నారు. ఒక త్యాగయ్యగా, పోతనగా, భక్తరామదాసుగా ఆయాపాత్రల్లో పరకాయప్రవేశం చేశారన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ కవి, దర్శకుడు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, సెన్సార్ బోర్డు సభ్యుడు సిరిపురం అప్పారావు, తె.వి కీర్తి పురస్కార గ్రహీత ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రెడీ టూ సర్వ్ ప్రతినిధి శంకర్, మదర్‌థెరిసా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ చేపూరి శంకర్ పాల్గొన్నారు.




# థియేటర్లలో రఫ్ఫాడించేస్తుంది:



టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన మాస్ ఎంటర్‌టైనర్ మీటర్.. నూతన దర్శకుడు రమేష్‌కడూరి దర్శకత్వం వహిస్తున్నారు ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, రవి శంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి. హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. ఆతుల్య రవి హీరోయిన్‌గా నటిస్తోంది.. సమ్మర్ స్పె షల్‌గా ఏప్రిల్ 7న సినిమా గ్రాండ్‌గా విడు దల కానున్న నేపథ్యంలో దర్శకుడురమేష్ కడూరి ఈచిత్రం విశేషాలను తెలిపారు.ఆయన మాటల్లోనే..రచయిత శ్రీకాంత్ విస్సా మైత్రీ మూవీ మేకర్స్‌కి రిఫర్ చేశారు.తర్వాత బాబీగారు, గోపీచంద్ మలినేనిగారి ప్రోత్సా హంతో ఈజీ అయ్యింది. కరోనా లాక్ డౌన్ తర్వాత ప్రాజెక్టు ఒకే అయ్యింది.మీటర్ అంటే కొలత.. ఇందులో హీరోయిజానికి సంబం దించిన ఒక కొలత. ఎమోషన్, ప్రేమకు సం బంధించిన ఒక కొలత.. కిరణ్ అబ్బవరంకు ఇది డిఫరెంట్‌గా ఉంటుంది. ఇందులో తన పాత్ర ఒక డిఫరెంట్ పోలీసు ఆఫీసర్‌గా ఉంటుంది..

# నా కల నెరవేరింది..

**రవితేజ మోస్ట్ ఎవైటెడ్ క్రైమ్ యాక్షన్ మూవీ రావణాసుర.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టీ టీమ్ వర్క్స్ అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మించారు.. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో ద్వయం సంగీతం అందించారు. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్ ఈచిత్రం రాబోతోంది.. ఈనేపథ్యంలో సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ మీడియాతో మాట్లాడారు.**



**ఈచిత్రం జర్నీ ఎలా సాగింది?**
అభిషేక్ గారి ప్రొడక్షన్‌లో డెవిల్ సినిమా చేస్తున్నాను. అభిషేక్ గారు ఒక రోజు కాల్ చేసి రావణాసుర టైటిల్ ఎలా ఉందని అడిగారు. చాలా వపర్‌ఫుల్ టైటిల్ అని చెప్పాను.. దీనికి థీమ్ సాంగ్ కావాలని కొన్ని వివరాలు చెప్పారు. ఒక ట్యూన్ చేసి పంపాను.. కొన్ని రోజుల తర్వాత ఒక రోజుస్టూడియోకి అభిషేక్‌గారు, సుధీర్‌వర్మగారు వచ్చారు. రావణా సురకి నువ్వే మ్యూజిక్ చేస్తున్నావని అన్నారు. నాకు చాలా సర్‌ప్రైజింగ్ అన్పించింది.. వెంటనే మరో సర్‌ప్రైజ్ ఇచ్చారు.. ఇందులో రవితేజగారు హీరో అని చెప్పారు.. నా మైండ్ బ్లాంక్ అయ్యింది.. రవితేజగారికి పెద్దఫ్యాన్‌ని. ఆయన సినిమాకు పనిచేయటం డ్రీమ్ కం ట్రూ మూమెంట్

**ఈచిత్రానికి ఇద్దరు సంగీతదర్శకులు పనిచేశారు కదా.. వర్క్‌ని ఎలా డివైడ్ చేసుకున్నారు?**
నేను రావణాసురలో నాలుగు పాటలుతో పాటు నేపథ్య సంగీతం చేశాను. భీమ్స్ గారు ఒక ఐటెం సాంగ్ ఏశారు.

**రావణాసురకి స్పెషల్ మ్యూజిక్ వర్క్ ఉందా?**
రావణాసుర సినిమా మొత్తం స్పెషల్‌గా ఉంటుంది.. సుధీర్ వర్మగా డిఫరెంట్‌గా ఆలోచిస్తారు. సౌండింగ్ కొత్తగా ఉండాలని ఎదురుచూస్తున్నారు.. రావణాసురకి వర్క్‌చేయటం ఛాలెంజింగ్‌గా అన్పించింది. సాంగ్స్, నేపథ్య సంగీతం చాలా కొత్తగా చేయటం జరిగింది.. ప్రేక్షకులు కచ్చితంగా ఇష్టపడతారు.

**రవితేజతోపనిచేయటం ఎలా అన్పించింది?**
రవితేజగారితో పనిచేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ . ఆయన ఇచ్చే సలహాలు సూచనలు చాలా ఇన్నోవేటివ్‌గా ఉంటాయి.. వెయ్యినొక్క జిల్లా వరకు రీమిక్స్ చేసినపుడు ఒక చోట స్ట్రింగ్ వాయిద్యం వాడాను.. రవితేజగారు అక్కడ విజిల్ సౌండ్ వాడితే బావుంటుందని చెప్పారు. నిజంగా అది చాలా బాగా వర్కవుట్ అయ్యింది..

**కొత్తగాచేస్తున్న సినిమాలు?**
కళ్యాణ్‌రామ్‌గారి డెవిల్, సందీప్‌గారి యానిమల్ సినిమాలకు పనిచేస్తున్నా.



# ఎందరికో ఉపాధి కల్పిస్తూ..

'నీకేమైనా పిచ్చా బంగారం లాంటి ఉద్యోగం వదిలి ఊరికొస్తానంటున్నావ్' సుష్మ నిర్ణయం విన్నాక ప్రతి ఒక్కరూ అన్న మాట ఇదే. వేల మైళ్ల దూరంలో లక్షల జీతం కోసం పని చేయడం కంటే.. ఉన్న ఊళ్లో ఆర్థిక భరోసా సాధించడమే ముఖ్యమనుకున్నారామె. ఉద్యోగాన్ని వదిలి వచ్చిన ఆవిడ ఇప్పుడు కోటి రూపాయల టర్నోవర్‌ని సాధించారు. మరెందరికో ఉపాధినీ కల్పిస్తున్నారు. ఆ స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం.

కర్ణాటకలోని సూరత్‌కల్ ఎన్ఐటిలో ఎంటెక్ చేసి కొన్నాళ్లు ఉద్యోగం చేశా. పెళ్లయ్యాక మా ఇద్దరికీ మలేషియాలో పనిచేసే అవకాశం వచ్చింది. విదేశంలో ఉద్యోగం కాబట్టి అక్కడ కొన్నాళ్లు పనిచేస్తే కొంత డబ్బు వెనకేసుకోవచ్చు. ఆ మొత్తంతో వ్యాపారం చేయాలన్నది నా ఆలోచన. అందుకు తగ్గట్టే.. 2017లో మలేషియాలో క్రూడాయిల్, పామాయిల్ ధరలు పడిపోవడంతో ఆ దేశంలో ఆర్థిక మాంద్యం ఏర్పడింది. ఉద్యోగాలు పోతాయనే భయం.. మమ్మల్ని ఆలోచనల్లో పడేసింది. ఇప్పుడైనా రిస్క్ తీసుకోకపోతే ఇక ఎప్పటికీ ముందుకు వెళ్లలేమన్నది నా ఆలోచన. అందుకే, నేనే ఉద్యోగం మానేసి మా సొంతూరు కడప జిల్లా వేంపల్లె వచ్చేశా.

జీతం వదిలేసి ఈ పల్లెటూళ్లో టైలర్ దుకాణం పెట్టుకున్నావా అంటూ హేళన చేశారు. అడుగు వేయకుండానే ఈ మాటలకు భయపడి వెనకడుగు వేస్తే.. సాధించలేనేమో అన్న భయంతో అవేవీ చెవికెక్కించుకోలేదు.

స్థానిక మహిళల కోసం.. బొటిక్ ప్రారంభించిన కొద్ది రోజులకే గిరాకీ పెరిగింది. వ్యాపారమున్నాక లాభనష్టాలు ఉండనే ఉంటాయి. పైగా ఈ వ్యాపారంలో పోటీ ఎక్కువ. నేను బొటిక్ ప్రారంభించినప్పుడు పోటీగా మరొకరు వ్యాపారం

ఎన్నో చేయాలనుకున్నా.. ఊరికైతే తిరిగి వచ్చా కానీ.. ఏం చేయాలన్నదానిపై స్పష్టత లేదు. మొదట సేంద్రియ వ్యవసాయం చేసి ఆర్గానిక్ ఉత్పత్తులు పండించాలనుకున్నా. తర్వాత సిబిఎస్ఇ సిలబస్‌తో ఓ పాఠశాల నిర్వహించాలనుకున్నా. ఇలా చాలా ఐడియాలు ప్రారంభ దశలోనే ఆగిపోయాయి. కొత్త ఆలోచనల కోసం ప్రతిదీ నిశితంగా గమనించే తత్వం. ఫ్యాషన్ పోకడలపైనా కాస్త పట్టుంది. అందరూ డిజైనర్ దుస్తులపై పెంచుకుంటోన్న మక్కువ. నన్ను బొటిక్ ఏర్పాటు దిశగా అడుగులు వేసేలా చేసింది. ఎప్పుడో నేర్చుకున్న మగ్గం వర్క్, పిల్లలకు అప్పుడప్పుడూ గౌన్లు కుట్టడం మాత్రమే నాకు తెలుసు. ఆ అవగాహన సరిపోదనుకున్నా. అందుకే వినియోగదారుల అవసరాలనూ, మారిన టెక్నాలజీ వంటి విషయాల్లోనూ అవగాహన తెచ్చుకున్నా. చివరికి 2017లో ఒక దర్జీ సాయంతో బొటిక్‌ని ఏర్పాటు చేశా. ఇదంతా చూసి బంధుమిత్రులు ఉద్యోగం మానేసి ఈ పిచ్చి పనులేంటి అన్నారు. విదేశాల్లో ఉద్యోగం, లక్షల

మొదలుపెట్టారు. నా దగ్గర పనివాళ్లను వారి వైపు తిప్పుకొన్నారు. అప్పుడు ఒకేసారి ఆరుగురు మానేయడంతో కొంత ఇబ్బంది ఎదుర్కొన్నా. ఊహించని పరిణామంతో కొంత కంగారు పడానా.. ధైర్యం తెచ్చుకుని నిలబడ్డా. స్థానిక దర్జీలను ఉపయోగించుకుందామంటే వారి నైపుణ్యం చాలలేదు. దాంతో ఓ స్నేహితురాలి సాయంతో కుట్టుపనిలో నిష్ణాతులైన బెంగాల్ టైలర్‌ను వేంపల్లెకు రప్పించా. దీంతో పనిలో వైవిధ్యం పెరిగి.. మంచి ప్రచారమై వచ్చింది. అతని సాయంతో మరో పది మందినీ పిలిపించా. ఇక, ఎన్నాళ్లని ఎక్కడి నుంచో టైలర్లు వస్తారు. వాళ్లూ మానేస్తే అన్న ఆలోచన వచ్చి తర్వాత నుంచి స్థానిక మహిళలకే శిక్షణ ఇప్పించి.. ఉపయోగించుకుంటున్నా. దీనివల్ల వారంతా ఇరవై ఐదు నుంచి నలభైవేల రూపాయల జీతాన్ని అందుకుంటూ ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం మా సుమంగళి బొటిక్‌లో 25 మంది టైలర్లు పనిచేస్తున్నారు. వేంపల్లెతో పాటూ దేశవ్యాప్తంగానూ, నెదర్లాండ్, అమెరికా, ఆస్ట్రేలియా వంటి వివిధ దేశాల్లోనూ మా సంస్థకు వినియోగదారులున్నారు. సంస్థ టర్నోవర్ కోటి రూపాయలకు చేరుకుంది. ఆడపిల్ల ఏం పని ఇస్తుంది. నాలుగు రోజులు పోతే చేయడానికి



తనకే ఏ పనీ ఉండదనే వారు. మా బొటిక్ వద్దకు వినియోగదారులను రానిచ్చే వారు కాదు. వాటన్నింటినీ తట్టుకుంటూ ఒక్కో అడుగు జాగ్రత్తగా వేసుకుంటూ ముందుకు వెళ్లా. నలుగురికి ఉపాధినిస్తూ.. నేను స్వతంత్రంగా పని చేసుకోవడం ఎంతో సంతృప్తిగా ఉంది. ❑

# ఎండల్లో శిశువుల భద్రమిలా..



**ఎండలు తెచ్చే తంటాలు అన్నీ ఇన్నీ కావు. చిరాకు, చెమట, చర్మ సంబంధిత సమస్యలు ఉఫ్.. ఒకటా రెండా చెబుతుంటే ఓ పెద్ద జాబి తానే తయారవుతుంది. మరి మనమే అపసోపాలు పడితే చిన్నారుల పరిస్థితేంటి అంటారా? వారికి ఉపశమనం అందించే సూచనలివిగో...**

**పలుచటి దుస్తులే మేలు...** దుస్తులకు ఎన్ని లేయర్స్ ఉంటే శిశువులు అంత బొద్దుగా, అందంగా కనిపిస్తారని భావించేవారు పెరిగారు. ఇలా ఫ్యాషన్‌లకి పెద్ద పీట వేసే ఈ తరం తల్లులకు ఈ కాలంలో కాస్త పగ్గాలు అవసరం. ఎండలు పెరుగుతున్నప్పుడు గాలి బాగా తగిలే, పలుచటి దుస్తులను మాత్రమే వేయాలి. అప్పుడే వారు ఉక్కిరిబిక్కిరి కాకుండా ఉంటారు.

**డైపర్స్ తగ్గించండి...** సౌకర్యమని చెబుతూ.. రోజంతా పిల్లలకు డైపర్లు వేసి ఉంచేయొద్దు. వీటిని ప్లాస్టిక్‌తో తయారుచేయడం వల్ల గాలి తగలక ఇన్‌ఫెక్షన్లు పొక్కులు వచ్చే ప్రమాదం ఉంది. బదులుగా కాటన్ లంగోటీలను వాడితే సరి. వీటిని కూడా ఎప్పటికప్పుడు మార్చడమూ ముఖ్యమే.

**ద్రవ పదార్థాలు ఇవ్వాలి. ..** పెదలు ఎండిపోయే సమస్యలు మనకే కాదు. పిల్లల్లోనూ ఎక్కువే నీళ్లతో పాటూ కొబ్బరి, బార్లీ వంటి వాటిని దరచూ ఇవ్వండి ఇవి డీ హైడ్రేషన్‌ని దరి చేరనివ్వవు.

**అతి వద్దు...** ఎండలు ముండి పోతున్నాయని పసివాళ్లని రోజంతా ఎసి గదుల్లో ఉంచుతున్నారా? అలా తరచూ చేస్తే.. వాతావరణంలో హెచ్చు తగ్గులు వారికి మరిన్ని సమస్యలు తెచ్చిపెడతాయన్న సంగతి మరవొద్దు.

**రెండు సార్లు స్నానం...** అమ్మో బుజ్జాయిలకు స్నానం చేయించడమంటే పెద్ద పని, అలాగని వదిలేయకండి. ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా నీళ్ల పోయండి. కుదరని రోజు తడి వస్త్రంతో అయినా తుడవండి. అప్పుడే వేసవి చికాకులకు దూరంగా ఉంటారు. ❑

# అదిరే అసిమెట్రిక్ అందాలు !

సింపుల్‌గా ఉంటూనే స్టైలిష్ లుక్‌లో అదరగొట్టేయాలనుకునే నేటితరం యువత మనసు దోచేస్తున్నాయి. అసిమెట్రికల్ డిజైనర్ దుస్తులు. టీషర్ట్‌ల నుంచి లెహంగాల వరకు అన్నింటా ఇదే శైలి. గుండ్రంగా ఉండాల్సిన దుస్తుల అంచులు ఎగుడు దిగుడుగా ఉండటమే దీని పత్యేకత. ధరించిన వారికి కొత్తదనాన్ని తెచ్చి పెట్టే ఈ దుస్తులపై మీరూ ఓ లుక్కేయండి.









**చెలి చిట్కా**

లెదర్ బ్యాగు లను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# ఆరోగ్య భాగ్యం

# ఆస్త్మా-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**రకాలు :** కారణాన్ని బట్టి రెండు రకాలు

**ఎ. ఎలర్జిక్ ఆస్త్మా :** దీన్నే బాహ్య రకం ఆస్త్మా అంటారు. ఇది సర్వసాధారణమైనవి. 70-80% మందిలో 3 దశల వారిగా వస్తుంది. 0-4 సంవత్సరాలు, 5-11 సం. 12-27 సంవత్సరాలు మధ్య వచ్చి యుక్త వయస్సులో తగ్గుతుంది. పెద్దయిన తర్వాత తిరిగి వచ్చే అవకాశముంది. పెద్దవారిలో వచ్చే ఆస్త్మాని అడల్ట్‌హ్యాడ్ ఆస్త్మా అంటారు. ఇన్ఫెక్షన్స్, ఎలర్జీన్ ముక్కు, చర్మం ఊపిరితిత్తుల్లో ఉంటుంది. కొన్ని ప్రత్యేక సీజన్స్‌లో వచ్చే ఆస్త్మా ఎటాక్స్‌నే సీజనల్ ఆస్త్మా అంటారు. వంశపారంపర్యంగా, జెనిటిక్‌గా వచ్చే ఆస్త్మానే హెరిడిటరీ ఆస్త్మా అంటారు.

**నాన్ ఎలర్జిక్ ఆస్త్మా :** దీన్నే అంతర్గత ఆస్త్మా అంటారు. 36 సంవత్సరాలు పైబడ్డా తర్వాత వస్తుంది. ఎలర్జీలతో సంబంధం కల్గి ఉండదు. స్త్రీలలో ఎక్కువ స్థూలకాయులు, శ్వాసకోశ రోగుల్లో చికిత్స కష్టం. దీర్ఘకాలంగా ఏడాది పొడవుగా వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. కొందరిలో ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు, పొడి వాతావరణంలో ఆస్త్మా కన్పిస్తే ఎక్సర్‌సైజ్ వల్ల వచ్చే ఆస్త్మా అంటారు. వృత్తి పనివారిలో కన్పించే ఆస్త్మాని అక్యూపేషనల్ ఆస్త్మా, సిఓపిడి, గుండె జబ్బులతో వచ్చే ఆస్త్మానే పల్మోనరీ ఆస్త్మా అంటారు. పొగ, ఘాటైన వాసనలు, డిటర్జెంట్స్, సెంట్స్, రసాయనాల వల్ల శరీరానికి పడని ఇరిటెంట్స్ వల్ల వచ్చే ఆస్త్మాని ఇరిటెంట్ ఆస్త్మా అంటారు.

**ఆస్త్మా స్టేజ్ : స్టేజ్ 1:** లో వ్యాధి లక్షణాలు కొద్దిగా ఆగి ఆగి వారానికి రెండు సార్లు రావడం. **స్టేజ్ 2:** వ్యాధి లక్షణాలు కొద్దిగా కంటిన్యూగా ఉండడం. **స్టేజ్ 3:** వ్యాధి తీవ్రత కొంచెం తక్కువగా ఉండి ప్రతి రోజూ ఉండడం. **స్టేజ్ 4:** వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉండడం.

**వ్యాధి లక్షణాలు :** తరుచు దగ్గు రావడం, మెడ, ఛాతీ కండరాలు పట్టేసినట్లుండడం, ఛాతీలో అనీజీ, ఆయాసం, పిల్లికూతలు, గురక ఊపిరి తీస్తున్నప్పుడు ఉండడం, దద్దుర్లు, విరేచనాలు, వికారం, వాంతులు, కడుపులో అనీజీ, కడుపునొప్పి, పెదవులు, నాలుక, గొంతు వాపు దురదలు, ముక్కు, కండ్లు దురద లు, నీళ్ల కారడం, పిల్లలు పాలు త్రాగడానికి, తిన దానికి ఇబ్బంది. కంటి చుట్టూ నల్లని వలయాలు, కఫం పడడం, లోబిపి, కన్ ఫ్యూజన్, ఊపిరాడక పోవడం, పల్స్, హార్ట్‌రేటులో తేడా ఉంటుంది.

**రిస్క్ ఫ్యాక్టరీ :** స్మోకర్స్, పొల్యూషన్, పేదరికం, స్థూలకాయంలు, న్యూమోనియా, జలుబు, సైనసైటిస్, గ్యాస్ట్రిక్ రోగులు, నాసల్ ఎలర్జీస్, నెలలు నిండకుండా, బరువు తక్కువగా పుట్టిన పిల్లలు, రసాయనాలు, మందులు.

**కాంప్లికేషన్స్ :** సిస్టిక్ ఫైబ్రోసిస్, సిఓపిడి, నిస్సత్తువ, లంగ్ ఫంక్షన్స్ తగ్గిపోవడం, సయోనోసిస్, డిప్రెషన్ ఎదుగుదల లోపం, చదువులో, ఆటపాటల్లో, పనిలో వెనుకబడి ఉండడం, అలసట, ఆందోళన అధిక శ్రమ వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**నిర్ధారణ :** రక్త పరీక్షలు, ఎలర్జీటెస్ట్స్, ఎక్స్ రే, స్పైరోమెట్రీ, పల్మోనరీ ఫంక్షన్స్ టెస్ట్స్, ఫిజికల్ ఎగ్జామినేషన్ స్కానింగ్ ద్వారా వ్యాధిని గుర్తించవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** బ్రాంకో డైలేటర్స్, ఇన్‌హేలర్స్, నుబ్యులైజర్, నాన్ ఇన్‌ఫ్లమేటరీ స్టీరాయిడ్స్, ఆంటి హిస్టమిన్స్, హ్యుమిడిఫైయిర్స్ వ్యాధి తీవ్రతను బట్టి వాడాలి. ఇల్లు, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత అవసరం. దుమ్ము, ధూళి, చల్లని వస్తువులకి దూరంగా ఉండాలి. బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు, ధ్యానం, యోగ చేయాలి. తేలికపాటి వ్యాయామాల వల్ల రక్త ప్రసరణ పెరిగి, కేలరీలు వినియోగం బరువు తగ్గడం, వ్యాధి తీవ్రత తగ్గుతుంది. దానిమ్మ, ఆపిల్, బొప్పాయి, ఉసిరి, ఫైనాపిల్, కమల, నారింజ, కాప్సికం, బీన్స్, అల్లరి, టయోటాలు, సూప్స్ ఆహారంలో వాడాలి. హోమియోలో బ్లాటా, ఎరీలియా, ఆంటిమ్ టార్ట్, ఎలాంథియన్, పల్స్, ఇపికాక్ మందుల్ని వాడాల్సి ఉంటుంది. ❑



# వ్యాస వాల్మీకులు

**భారతీయ వేదాంత పురాణేతి** హాస గగనంలో అత్యంత తేజస్సుతో వెలిగి యావద్భారత జాతికి వెలుగు ను ప్రసరించిన దివ్యతారలు వ్యాస వ్యాల్మీకులు. గగన పథంలోని తారలు ఏనాటికైనా రాలిపోవచ్చునేమో కానీ భారతీ య స్మృతి పథం నుండి వ్యాస వాల్మీకులు రాలిపోరు. 'వ్యాసుడు' వాల్మీకి' అనునవి ప్రత్యేక వ్యక్తుల పేర్లు కావని, ఎందరో వ్యాసులు, వాల్మీకులు ఉండేవారని పండితులంటారు. 'వేదాంత సూత్రకర్త అయిన వ్యాసుడూ, మహాభారత కర్తఐన వ్యాసుడూ ఒక్కరేనా అను విషయంలో అభిప్రాయభేదం ఉంది. 'వేదవ్యాస అను పేరుగల వ్యక్తులు పలువురు ఉండేవారని అంటారు స్వామి వివేకానంద. 'వారిలో గీతాకారుడెవరు? బాదరా యణ వ్యాసుడా లేక ద్వైపాయన వ్యాసుడా? వ్యాసుడనేది ఒక బిరుదు మాత్రమే. కొత్త పురాణాన్ని రచించిన వ్యక్తిని వ్యాసుడంటారు 'విక్రమాదిత్య' నామం మాదిరి 'వ్యాస' నామంకూడా వర్గ నామమే' అంటారు వివేకానంద స్వామి. ఇక కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారు జనక మహారాజు అంటే కేవలం ఒక వ్యక్తి కాదంటారు. 'ఎందరో జనకులుండారు. నిమి వంశానికి చెందిన వారిని జనకులంటారు. వారు మిథిలా నగరాన్ని రాజధానిగా చేసుకొని విదేహ రాజ్యాన్ని పరిపాలిస్తూ ఉండేవారు. సీత తండ్రిపేరు సీరధ్వజుడు', అని పరమా చార్యులవారు అంటారు. ఇవన్నీ వింటే మనసుకు ఆందోళన కల్గుతుందంటారు సామాన్యులు. మనలో మానసిక ఆందోళన కల్గించటానికి కాదు ఆ మహానీయులు చెప్పేది, ఆలోచనను రేకెత్తించటానికి ప్రశ్నించే గుణము, పరిశీలించే తత్త్వము, పరిశోధించే అలవాటును మనలో నాటటానికి వారు కృషి చేస్తారు నిరంతరం. ఒక్కొక్క మహాయుగానికి ఒక్కొక్క వ్యాసుడుంటాడని అట్టే 24వ మహాయుగానికి వాల్మీకి మహర్షియే వ్యాసుడని విష్ణు వివరాణం చెబుతోంది. మనకు తెలిసినదేమో రామాయణాన్ని రచించినది వాల్మీకి, భాగవతాన్ని రచించినది వేద వ్యాసుడు. తమసానదిలో స్నానంచేసి వస్తున్న వాల్మీకి మహర్షికి ఒక బోయవాడు తన బాణంతో క్రౌంచపక్షిని చంపే దృశ్యం కనబడింది. వెంటనే ఆయన నోటి వెంట ఆ ప్రయత్నంగా ఛందో బద్ధమైన సమానాక్షరాలతో కూడి శ్లోకం వెలువడింది. ఆ శ్లోక వృత్తంతో రామాయణ కావ్యాన్ని రచించాడు ఆయన. అది పవిత్రగ్రంథమై తరతరాలుగా మన జాతికి జ్ఞానోపదేశం చేసింది. ఇక మనలో భక్తిని ప్రేరేపించే భాగవతాన్ని మనకు అందించటమే కాక వ్యాసుల వారు 'ఓం నమో భగవతే వాసు దేవాయ' అను మంత్రంలోని 12 అక్షరాలతో 12 శ్లోకాలు గల 'శ్రీవాసుదేవ ద్వాద శాక్షరీ మంత్ర స్తోత్రాన్ని అందించారు. ❑

ఆధ్యాత్మికం

# మహిళలకే జ్ఞాపకశక్తి ఎక్కువట !

నా కళ్లద్దాలెక్కడున్నాయ్ అంటూ భర్త అరుపు, అమ్మా నా హోంవర్క్ పుస్తకం ఎక్కడుంది అని చింటూ కేకలు. పొయిపై వంట చేస్తేనే ఇంట్లో అందరి అవసరాలు, వస్తువులనూ గుర్తుపెట్టుకొని మరీ అందిస్తుంది మహిళ. ఒకేసారి నాలుగైదు పనులను బాధ్యతగా పూర్తి చేయగల సామర్థ్యమూ మనదే అని చాలా అధ్యయనాలు ఇప్పటికే చెప్పాయి. తాజా సర్వేలో జ్ఞాపక శక్తిలోనూ మగవారికన్నా మహిళలే ముందని తేలింది.



పురుషులకన్నా ఆడవారే ఎక్కువ పదాలను గుర్తు పెట్టుకుంటారట. బెర్జెన్ నార్వే విశ్వవిద్యాలయం పరిశోధకులు మెటా-అనాలిసిస్ పేరుతో అధ్యయనం నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 3,50,000 మంది శాస్త్రవేత్తల పిహెచ్‌డి, మాస్టర్ థీసిస్, సైంటిఫిక్ జర్నల్స్‌లో ప్రచురితమైన అధ్యయనాలను విశ్లేషించారు. ఈ మెటా-అనాలిసిస్‌లో దాదాపు 500 రకాల కొలమానాలను తీసుకొని పరిశీలించగా మగవారి నివేదికల్లో కన్నా మహిళా శాస్త్రవేత్తల థీసిస్ నివేదికల్లో ఎక్కువ మహిళా ప్రయోజనాలను తీసుకొని పరిశోధన చేపట్టి వాటి గురించి పొందుపరచడం గుర్తించారు. మేధో సంబంధిత నైపుణ్యాలు, పనితీరును గమనిస్తే మగవారికి, మహిళలకు మధ్య గణనీయమైన తేడా కనిపించింది. కొన్ని రకాల అంశాల్లో చేసిన పరిశోధనలను పరిశీలించగా ఇరువురిలో మహిళ శాస్త్రవేత్తలు ఎక్కువ ఛాలెంజ్‌గా పనిచేసినట్లు తేలింది. ఎక్కువ అంశాలు, పదాలు గుర్తించడంలోనే కాకుండా, వాటిని మరవకుండా పొందుపరచడంలోనూ. మెరుగైన జ్ఞాపకశక్తి ప్రదర్శించడంలోనూ మహిళలే ముందు ఉన్నట్లు ఈ సర్వే తేల్చి చెప్పింది. ❑

# సత్తువనిచ్చే కొబ్బరి నీళ్లు..

సూర్యుడు అప్పుడే తన ప్రభావం చూపించడం మొదలు పెట్టాడు. దీంతో డీహైడ్రేషన్ సమస్య. ఇలాంటప్పుడు ఒంట్లో సత్తువా తగ్గిపోతుంది. దీనికి చక్కటి ఔషధం కొబ్బరినీళ్లు. మరి దాని ప్రయోనాలేంటో చూద్దామా !

- గర్భిణులకు కొబ్బరి నీళ్లు ఎంతో మంచి చేస్తాయి. ఇందులో ఉండే విటమిన్ బి9 కడుపులో బిడ్డ ఎదుగుదలకు దోహద పడుతుంది. ఈ సమయంలో వచ్చే జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. కొబ్బరి నీళ్ల లారిక్ యాసిడ్‌ని ఉత్తత్తి చేయడం వల్ల తల్లిపాలు సమృద్ధిగా పడతాయి.
- కొబ్బరి నీళ్లల్లో దాహాన్ని తీర్చే గుణం మాత్రమే ఉంటుందనుకుంటే పొరపాటు. పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, సోడియం, వంటి ఖనిజ లవణాలు రక్తపోటుని అదుపులో ఉంచుతాయి. ఇందులోని ఎలక్ట్రోలైట్స్ తక్షణ శక్తిని అందించి ఆరోగ్యంగా మారుస్తాయి.

3. తక్కువ కొవ్వులు ఉండే కొబ్బరి నీళ్ల లారిక్ యాసిడ్‌ని ఉత్పత్తి చేయడం వల్ల తల్లిపాలు సమృద్ధిగా పడతాయి.



- కొబ్బరి నీళ్లల్లో దాహాన్ని తీర్చే గుణం మాత్రమే ఉంటుందనుకుంటే పొరపాటు. పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, సోడియం.. వంటి ఖనిజ లవణాలు రక్తపోటుని అదుపులో ఉంచుతాయి. ఇందులోని ఎలక్ట్రోలైట్ తక్షణ శక్తిని అందించి ఆరోగ్యంగా మారుస్తాయి.
- తక్కువ కొవ్వులు ఉండే కొబ్బరినీళ్లను రోజూ తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. శరీరానికి కావలసిన పోషకాలూ అందుతాయి. ముఖ్యంగా డీ హైడ్రేషన్ సమస్య ఎదురుకాదు. ❑



## ముంబయి ఇండియన్స్‌కు సందీప్‌వారియర్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ అట్టహాసంగా ప్రారంభం అయిన తరుణంలో కొన్ని జట్లలో కొంతమంది కీలక క్రికెటర్లస్థానంలో కొత్తవారిని తీసుకున్నారు. ఢిల్లీకేపిటల్స్ రిషబ్‌పంత్ స్థానంలో అభిషేక్‌పోరెల్‌ను తీసుకుంది. ముంబయి ఇండియన్స్ జస్‌ప్రీత్‌బుమ్రా స్థానంలో సందీప్ వారియర్‌ను తీసుకుంది. పంత్ ఢిల్లీనుంచి డెహ్రాడూన్ వెళుతూ రోడ్డుప్రమాదంలో గాయపడి ఇప్పటికీ చికిత్సలోనే ఉన్నాడు. ఆసియాకప్, టి20 ప్రపంచ కప్‌కుకూడా బుమ్రా దూరం అయ్యాడు. వికెట్‌కీపర్ బ్యాటర్ అయిన అభిషేక్‌పోరెల్ బెంగాల్‌తరపున మూడు లిస్ట్‌ఎ మ్యాచ్‌తోపాటు 17 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు టి20లుకూడా ఆడాడు.
గతంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడాడు. పోరెల్‌ను ఢిల్లీ 20 లక్షలకు కొనుగోలుచేస్తే సందీప్ వారియర్‌ను ముంబయి ఇండియన్స్ 50 లక్షలకు సొంతంచేసుకుంది. ఏప్రిల్ రెండున బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ తలపడనుంది.

## అట్టహాసంగా ప్రారంభమైన ఐపిఎల్-2023



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ ప్రారంభ వేడుకలు నగరంలోని మోతేరా స్టేడియంలో అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. సాయంత్రం ఆరుగంటలనుంచే వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఈ ఈవెంట్‌లో పాన్ ఇండియా హీరోయిన్స్ రష్మిక మందన, తమన్నా భాటియాలు నృత్యాలతో అలరించారు. ప్రముఖ సింగర్ అరిజిత్‌సింగ్ లైవ్ షో చేస్తున్నాడు. కొన్ని సాంస్కృతిక ప్రదర్శనలు కూడా జరిగాయి. 2019 సీజన్‌కు కూడా ఆరంభ వేడుకలు సిద్ధంచేసినా పుల్వామా దాడిలో భారత సైనికులు ప్రాణాలు కోల్పోవడంతో ఆరంభ వేడుకలు రద్దుచేసి ఆఖర్చుని సైనికుల కుటుంబాలకు బిసిసిఐ అందించింది. తర్వాత 2020, 2022వరకూ కరోనాకారణంగా వేడుకలు నిర్వహించలేదు. తొలిమ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో చెన్నై సూపర్‌కింగ్స్ తలపడేందుకు బరిలోకి దిగింది. వేలాదిమంది ప్రేక్షకుల హర్షధ్వానాలమధ్య తొలి మ్యాచ్‌ప్రారంభం అయింది. ఆరంభ వేడుకలకు బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి అమిత్‌షా సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఇతర క్రికెట్‌రంగానికి చెందినప్రముఖులు పలువురు హాజరయ్యారు. బాలివుడ్‌నటి మందిరాబేడి ఐపిఎల్ యాంకర్‌గా మళ్లీ తళుక్కుమని మెరిసింది. బాలివుడ్‌సింగర్ అర్జిత్‌సింగ్‌తన గానా బజానాతో అభిమానులను అలరిం చాడు. తమన్నా టమ్‌టమ్ అంటూ పాటకు స్టెప్పులేసిన తమన్నా, ఊ అంటావా మామా అంటూ ఉర్రూతలూగించింది. పుష్ప క్రేజ్‌తో పానిండియా లెవెల్లో సత్తాచాటుతున్న రష్మిక మందన్నా సామీసామీ అంటూ ప్రేక్షకులకు వినోదం పంచింది. శ్రీవల్లి పాటతోపాటు గంగూబాయ్ కతియావాడిలోని డోలీడా పాటకు అదరగొట్టే స్టెప్పులేసింది.




## ముకేష్ ఔట్, ఆకాష్ ఇన్
### తొలిమ్యాచ్‌లోనే సిఎస్కేకు షాక్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌కు తొలిమ్యాచ్‌ముందే సిఎస్కే జట్టుకు షాక్ తగిలింది. ఆ జట్టు కీలక పేసర్ ముకేష్ చౌదరి గాయం కారణంగా ఈ ఏడాది ఐపిఎల్ టోర్నీ మొత్తానికి దూరం అయ్యాడు. రంజీల్లో ఆడుతూ గత ఏడాదిచివరిలో గాయపడిన ముకేష్ చౌదరి బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందాడు. అనంతరం ఫిట్‌నెస్ సాధించి ఐపిఎల్ 2023కోసం సిఎస్కే జట్టుతోచేరాడు. అయితే నెట్స్‌లో బౌలింగ్‌చేసిన ముకేష్ చౌదరి గాయం తిరగబెట్టినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే ఆతడు ఈ ఏడాది ఐపిఎల్ మొత్తానికి దూరం అయ్యాడు. గత ఏడాది సీజన్‌లో సిఎస్కే తరపున ముకేష్ అద్భుత ప్రదర్శన చేసాడు. 13 మ్యాచ్‌లు ఆడిన ఈ లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్‌బౌలర్ 16 వికెట్లు తీసాడు. కాగా గాయపడిన ముకేష్ స్థానంలో రాజస్థాన్ యువపేసర్ ఆకాష్‌సింగ్‌ను సిఎస్కే మేనేజ్‌మెంట్ భర్తీచేసింది. ఆకాష్‌సింగ్‌ను 20 లక్షల కనీసధరకు చెన్నై కొనుగోలు చేసింది. గతంలో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆకాష్ ఐపిఎల్ అరంగేట్రంచేసాడు. 2020 భారత అండర్19 ప్రపంచకప్ జట్టులోకూడా ఆకాష్ భాగం అయ్యాడు. ఇకదేశవాళీ క్రికెట్‌లో 23మ్యాచ్‌లు ఆడిన ఆతడు 31 వికెట్లుతీసాడు.

## రిషబ్‌పంత్‌కోసం ఢిల్లీ స్టేడియంలో ప్రత్యేక ర్యాంప్



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ మాజీ కెప్టెన్ రిషబ్‌పంత్ ఆటకు దూరం అయిన సంగతి తెలిసిందే. పంత్‌స్థానంలోకి ఎవ్వరినీ ఢిల్లీ కేపిటల్స్ తీసుకోలేదు. ఢిల్లీకేపిటల్స్ టీమ్ ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా ఈ ఏడాది ఏడు మ్యాచ్‌లు ఆడుతుంది. ఈమ్యాచ్‌ల్ని వీక్షించేందుకు రిషబ్‌పంత్ స్టేడియానికి వస్తున్నట్లు సమాచారం. ఈమేరకు ఢిల్లీ జిల్లాక్రికెట్ అసోసియేషన్ ఏర్పాట్లు చేసింది. మ్యాచ్‌లు ఆడకపోయినా రిషబ్‌పంత్ ఢిల్లీ టీమ్ డగౌట్‌లో కూర్చున్నా చాలని ఆట్టు కోచ్‌రిక్కీ పాంటింగ్ ఇటీవల చెప్పినసంగతి తెలిసిందే. దాంతో డిడిసిఎ డైరెక్టర్ శ్యామ్‌శర్మ స్టేడియంలోకి వచ్చేందుకు రిషబ్‌పంత్ ఒకేఅంటే మేం అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని, ఆతడిని ఇంటిదగ్గర పిక్‌చేసుకోవడం నుంచి తిరిగి మళ్లీ ఇంటివద్ద డ్రాప్‌చేసేంతవరకూ మాదే బాధ్యత అన్నాడు. ఢిల్లీకేపిటల్స్ టీమ్ అనుమతిస్తే రిషబ్‌పంత్ ఆ టీమ్ డగౌట్‌కు చేరుకునేలా ప్రత్యేక ర్యాంప్ ఏర్పాటుచేస్తామని చెప్పాడు. గత ఏడాదిసీజన్‌ముగిసిన తర్వాత ఢిల్లీనుంచి ఉత్తరాఖండ్ బయలు దేరిన రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదంలో లిప్తపాటులో ప్రాణాపాయంనుంచి తప్పించుకున్నాడు.

## పోకర్‌గేమ్‌లో నెయ్‌మర్‌కు 8 కోట్లు లాస్




**బ్రాసిలియా:** బ్రెజిల్ దిగ్గజ ఫుట్‌బాలర్ జూనియర్ నెయిమర్ ఆన్‌లైన్ సోకర్ గేమ్‌లో కోట్లు నష్టపోయాడు. ఒక మిలియన్ యూరోలు అంటే భారత కరెన్సీప్రకారం సుమారు ఎనిమిది కోట్లకుపైగా నష్టపోయినట్లుతేలింది. గాయంతో మూడునెలలు సాకర్‌కు దూరంగా ఉన్న నెయ్‌మర్ ఒక మిలియన్ యూరోలు పోవడంతో కన్నీటి పర్యంతం అయ్యాడు. ఈ విడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.
నెయ్‌మర్ ఇంట్లో ఉండి పోకర్‌గేమ్ ఆడి ఎనిమిది కోట్లు పోగొట్టుకున్నాడు. ఫ్రాన్స్ కేంద్రంగా నడుస్తున్న ఆన్‌లైన్ పోకర్‌గేమ్‌లో సభ్యుడుగా ఉన్న నెయిమర్ పేకాట ఆడాడు. అయితే గేమ్‌లో ఓడిపోవడంతో మిలియన్ యూరోలు కట్టాల్సివచ్చింది. డబ్బులు పోవడంతో నెయిమర్ ఏడుస్తుండగా వెనకాల మ్యూజిక్‌ను వినిపించారు. అయితే తర్వాత తేరుకుని కేవలంసరదాకోసమే ఇలాచేసా అంటూ చెప్పాడు. పోకర్‌గేమ్‌లో డబ్బులు రావడం పోవడం కామన్ అనాడు. నెయ్‌మర్ ఎనిమిదికోట్లు పోయినా భయపడకుండామళ్లీ పోగొట్టుకున్న సొమ్మును తిరిగి సొంతంచేసుకున్నాడు.

## ఐపిఎల్ టైటిల్ ఆ జట్టుదే..
### ఎబిడి, క్రిస్‌గేల్ అంచనాలు




**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 టైటిల్‌ను రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు గెలుచుకుంటుందని ఆజట్టు మాజీ ప్లేయర్ దక్షిణాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఎబిడివిలియర్స్ అన్నాడు. జియో వ్యాఖ్యాతగా ఉన్న క్రిస్‌గేల్; ఎబిడి ఐపిఎల్ 2023 సీజన్‌కు ముందు తమ అంచనాలు ప్రకటించారు.
ముందుగా ఎబిడివిలియర్స్‌ప్లే ఆఫ్స్ జట్లనను అంచనావేసాడు. ఆర్సీబీ టైటిల్ కొడుతుందని చెప్పిన ఎబిడి ఆజట్టుతోపాటు సిఎస్కే, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్‌చేరతాయని అంచనావేసాడు. ఈ నాలుగుజట్లు చాలా బలంగా ఉనానయన్నాడు. అయితే సక్సెస్‌టీమ్‌ముంబయి ఇండియన్స్‌పేరును ఎబిడిప్రస్తావించలేదు. క్రిస్‌గేల్‌మాత్రం ఈసీజన్ టైటిల్‌ముంబయి ఇండియన్స్‌దేనని అన్నాడు. ముంబయితోపాటు లక్నో సూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ ప్లేఆఫ్స్ చేరతాయన్నాడు. తన మాజీ జట్టు ఆర్సీబీ పేరును క్రిస్‌గేల్‌ప్రస్తావించలేదు. ఇపుడు జియోసినిమా వ్యాఖ్యాతలుగా ఎబిడి, క్రిస్‌గేల్‌తోపాటు అనిల్ కుంబ్లే, గ్రేమ్‌స్వాన్, రాబిన్ ఊతప్ప, ఇయాన్‌మోర్గాన్, బ్రెట్‌లీ, స్కాట్ స్టైరీస్‌లు వ్యవహరిస్తున్నారు. వ్యాఖ్యానంతోపాటు వారు మ్యాచ్‌లపై విశ్లేషణలు కూడా అందిస్తారు.

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 31:** ఆర్థిక సంవత్సరం చివరి రోజైన శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లు పరుగులు పెట్టాయి. ఉదయమే ఉత్సాహంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా ఆ జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు మద్దతునిచ్చాయి. అయితే బ్యాంకింగ్ రంగ సంక్షోభంవల్ల నెలకొన్న ఆందోళనలు క్రమంగా తొలగిపోతున్నాయి. ఆయా దేశాలు బ్యాంకింగ్ రంగాన్ని ఆదుకునేందుకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లలో సెంటిమెంటు బలపడుతోంది. ఆసియా-పసిఫిక్ సూచీలు కూడా లాభాల్లోనే పయనించాయి. గత కొన్ని రోజుల ట్రెండ్‌కు భిన్నంగా విదేశీ ఇన్వెస్టర్లు గురువారం భారీఎత్తున భారత ఈక్విటీలను కొనుగోలు చేశారు. శుక్రవారం కూడా అదే కొనసాగింది. ఆర్థిక సేవల వ్యాపారాన్ని రిలయన్స్ వేరు చేసే యోచనలో ఉంది. ఈ మేరకు మే 2న రుణదాతలు, షేర్‌హోల్డర్లతో సమావేశం నిర్వహించనుంది. వేరు చేసిన తర్వాత రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ షేర్లను జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ పేరిట లిస్ట్‌చేయనుంది. ఈ నేపథ్యంలో ఈ షేరు 4శాతానికిపైగా పెరిగింది. చివరికి సెన్సెక్స్ 1031.43 పాయింట్లు పెరిగి 58,991వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 279.05 పాయింట్లు పెరిగి 17,359.75 పాయింట్ల వద్ద ముగిసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, టైటాన్ కంపెనీ వంటిషేర్లు నష్టాల్లో ముగిసాయి. గత యేడాది వ్యవధిలో ఎంఫసిస్ షేరు దాదాపు సగానికి పడిపోయింది. దీంతో కనిష్టాల వద్ద ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఆసక్తిచూపడంతో శుక్రవారం కంపెనీషేరు ఏకంగా 4.43శాతంపెరిగి రూ.1794.25 వద్ద నిలిచింది. భారత్‌కు చెందిన కేపిటల్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను కొనుగోలు చేసేందుకు నెస్లేఎస్ఎ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. దీంతో నెస్లే ఇండియా షేరు శుక్రవారం 3.29శాతం పెరిగి రూ.19,680 వద్ద నిలిచింది.




## ఎయిరిండియాకు టాటా భారీ ప్రక్షాళన

**న్యూఢిల్లీ, మార్చి 31:** టాటాల చేతికి వచ్చిన తర్వాత ఎయిరిండియా లీడింగ్ విమానయాన సంస్థగా ఎదిగేందుకు సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తోంది. అనేక విధాలుగా తనను తాను రూపాంతరం చేసుకుంటూ మార్కెట్ లీడర్‌గా మారేందుకు ముందడుగులు వేస్తోంది. ఇటీవలి వరకు విమాన ఛార్జీలను సెట్ చేసేటప్పుడు ఎయిరిండియా పాత కాలం నాటి మాన్యువల్ ధరల వ్యవస్థను అనుకరించింది. అయితే ప్రత్యర్థి సంస్థలు మరింత ఆదాయాన్ని పొందేందుకు వీలుగా సాంకేతిక అల్గారిథమ్ ఆధారిత సాఫ్ట్‌వేర్‌కు వినియోగించే వారు. ఇప్పుడు ఎయిరిండియా కూడా ఇదే పద్ధతిలోకి మారిపోయింది. దీని ద్వారా వీలైనంత ఎక్కువ ఆదాయం పొందేందుకు వీలుకలగనుంది. పేపర్ ఆధారిత పద్ధతులకు బదులుగా ఎయిరిండియా ప్రసిద్ధ ఓపెన్ఎఐ చాట్‌బాట్ అయిన చాట్‌జిపిటిని పరీక్షిస్తోంది. దశాబ్దాల పాటు ప్రభుత్వ బ్యూరోక్రాటిక్ విధానాలను తొలగించి దేశీయమార్కెట్లో ప్రత్యర్థి అయిన ఇండిగో నుంచి కస్టమర్లను తిరిగి చేజిక్కించుకునేందుకు టాటా ఎయిరిండియా తన 2.0 ప్రయాణాన్ని ప్రారంభించింది. ఇందుకోసం భారీగా ఆధునీకరణను ప్రారంభించింది. టాటాలకు ఉన్న అన్ని విమానయాన కంపెనీలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా తక్కువ ధరల శ్రేణిలో ప్రయాణికులకు సేవలను అందించాలని, తద్వారా ఖర్చులను కూడా తగ్గించాలని టాటాలు యోచిస్తున్నారు. మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా మోడరన్ రెవెన్యూ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ ప్రయాణికుల బడ్జెట్, ఎక్కువగా ప్రయాణించాలనుకుంటున్న డెస్టినేషన్లను గుర్తించి ప్రయోజనాన్ని పొందేలా ఎయిర్ ఇండియాకు సహకరించనుంది. కంపెనీ నిర్వహణలో ఉన్న గజిబిజి గందరగోళం పెద్ద శాపంగా మారిన తరుణంలో టాటాలు భారీ మార్పులకు శ్రీకారం చుట్టారు.




## జెస్ట్‌మనీ కొనుగోలు రద్దు చేసుకున్న ఫోన్ పే!

**ముంబై, మార్చి 31:** డిజిటల్ చెల్లింపులు, నగదు రహిత లావాదేవీలు నిర్వహించేందుకు దేశంలో ఎక్కువ మంది ఫోన్‌పేను వినియోగిస్తుంటారు. మార్కెట్ షేర్‌పరంగానూ ఇతర సంస్థలు కనీసం దరిదాపుల్లోనూ లేకుండా ఉన్నతస్థాయికి ఎదిగింది. వివిధ కంపెనీల నుంచి పెట్టుబడులను ఆకర్షిస్తూ, మరిన్ని సేవలను కస్టమర్లకు అందించడానికి అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా జెస్ట్‌మనీని కూడా కొనుగోలు చేయడానికి సిద్ధమైంది. బై-నౌ-పే-లేటర్ (బిఎన్‌పిఎల్) ప్లాట్‌ఫారం 'జెస్ట్‌మనీ' ని కొను గోలు చేసే ప్రణాళికను ఫిన్‌టెక్ దిగ్గజం 'ఫోన్ పే' రద్దు చేసుకున్నట్లు సమాచారం. దాని ప్రకారం ఈ మేరకు కంపెనీ బోర్డు సభ్యులు, పెట్టుబడిదారులకు ఫోన్ ఫే సమాచారం అందించింది. నెలల తరబడి పరిశీలన తర్వాత ఈ డీల్‌పై ముందుకు వెళ్లకూడదని నిర్ణయించినట్లు వెల్లడించింది. వ్యాపారంపై తగిన శ్రద్ధ లేకపోవడం, వాల్యుయేషన్‌పై భిన్నాభిప్రాయాలు, బిజినెస్ సుస్థిరతతో పాటు జెస్ట్ మనీ షేర్ హోల్డింగ్ నిర్మాణమూ, ఈ డాల్ రద్దు కావడానికి ప్రధాన కారణమని కూడా వెల్లడించింది. జెస్ట్ మనీని ఆపరేట్‌చేస్తున్న దాని మాతృ సంస్థ ప్రింరోస్ హిల్ వెంచర్స్ పాత్ర కూడా ఉన్నట్లు భావిస్తోంది. వీటికి తోడు ఈ కొనుగోలు ద్వారా 200-300 మిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌ను జెస్ట్‌మనీ ఆశించడం, ఒప్పందం ఖరారు కాకపోవడానికి మరొక కారణం కావచ్చని తెలిపింది.




## వాణిజ్యం

## బంగారంపై ఇక హాల్‌మార్క్ తప్పనిసరి

**న్యూఢిల్లీ, మార్చి 31:** దేశంలో బంగారు ఆభరణాలు, నాణేల కొనుగోలుకు సంబంధించి ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తున్నాయి. కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం బంగారు ఆభరణాలు, ఇతర బంగారు వస్తువులపై ఆరు అంకెల ఆల్ఫాన్యూమరిక్ హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్-హెచ్‌యుఐడి (హెచ్‌యుఐడి)ని తప్పనిసరి చేసింది. దీని ప్రకారం, ఈ హెచ్‌యుఐడి ఉన్న బంగారు ఆభరణాలనే కొనాలి లేదా అమ్మాలి. భారతదేశంలో బంగారు ఆభరణాలను అలంకరణ కోసమే కాకుండా పెట్టుబడి సాధనంగా కూడా కొనుగోలు చేస్తుంటారు. చాలా వరకు బంగారాన్ని ఆభరణాలు లేదా నాణేల రూపంలో కొనుగోలు చేస్తారు. వీటికి ఇప్పటి వరకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) లోగో, బంగారం స్వచ్ఛత, వ్యాపారి లోగో, అస్సేయింగ్, హాల్‌మార్కింగ్ సెంటర్ వివరాలతో కూడిన హాల్‌మార్కింగ్ ఉండేది. గోల్డ్ హాల్‌మార్కింగ్ అనేది బంగారం స్వచ్ఛతను ధృవీకరిస్తూ ఇచ్చే గుర్తింపు. ఇది 2021 జూన్ 16 వరకు స్వచ్ఛందంగా ఉండేది. అంటే తప్పనిసరి కాదు. ఆ తర్వాత 2021 జులై 1 నుంచి ఆరు అంకెల ఆల్ఫాన్యూమరిక్ హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ హెచ్‌యుఐడిని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పాత్ హాల్‌మార్కింగ్‌లో నాలుగు అంశాలు ఉండేవి. అవి బిఐఎస్ లోగో, ఆభరణం స్వచ్ఛత, నగల వ్యాపారికి సంబంధించిన లోగో, అస్సేయింగ్, హాల్‌మార్కింగ్ సెంటర్. హెచ్‌యుఐడి హాల్‌మార్కింగ్‌లో మూడు అంశాలు ఉంటాయి. అవి బిఐఎస్ లోగో, ఆభరణం స్వచ్ఛత, ఆరు అంకెల ఆల్ఫాన్యూమరిక్ హెచ్‌యుఐడి. ఒక్కో ఆభరణానికి ఒక్కో రకమైన విశిష్ట సంఖ్య ఉంటుంది. అయితే తమ వద్ద పాత బంగారు ఆభర ణాల సంగతేంటని విని యోగదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. వినియోగదారుల వద్ద ఇప్పటికే ఉన్న పాత హాల్‌మార్కింగ్ ఆభరణాలు కూడా చెల్లుబాటు అవుతాయని కేంద్ర వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.



## రూ.8.21 లక్షల కోట్లకు మొబైల్ ఎగుమతులు

**న్యూఢిల్లీ, మార్చి 31:** వచ్చే ఐదేళ్ల కాలంలో మొబైల్ ఫోన్ల ఎగుమతులను రూ.82 వేల కోట్ల నుంచి రూ.8.21 లక్షల కోట్లకు పెరుగుతాయని ప్రముఖ డిక్సన్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, చైర్మన్ సునీల్ వచాని తెలిపారు. దేశీయ పరిశ్రమలో ఉన్న రూ.9.85 లక్షల కోట్ల విలువైన డిమాండ్‌లో రూ.7.40 లక్షలకోట్ల విలువైన ఉత్పత్తులు దేశీయంగానే తయారవుతున్నాయి. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీకి సంబంధించి భారత్ ప్రత్యామ్నాయంగా మారే అవకాశాలున్నాయి. దీని కోసం భారత్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో నాణ్యమైన బ్రాండ్లను సృష్టించేందుకు డిజైన్ ఆధారిత తయారీ, ఎంఎస్ఎంఇ పెట్టుబడులు అవసరమని సునీల్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో డిజైన్ లీడ్ మాన్యుఫాక్చరింగ్ కోసం అభివృద్ధి జరగాలి. దీని వల్ల దేశీయ బ్రాండ్లు ఉనికిలోకి వస్తాయి. ఎంఎస్ఎంఇలు తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ విభాగంలో వృద్ధి చెందాలి. తయారీని పెంచేం దుకు డిజైన్ ఆధారిత తయారీ కీలకమని ఆయనవెల్లడించారు. గ్లోబల్‌మార్కెట్లకు భారత్ ఒక తయారీ కేంద్రంగా మారేందుకు ఇది సరైన సమయమని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.



## ఐపిఒకు గో డిజిట్ ఇన్సూరెన్స్

**ముంబై, మార్చి 31:** కొత్త సంవత్సరం మళ్లీ భారత స్టాక్ మార్కెట్లో ఐపిఒల రాక చిన్నగా ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు అస్థిరతల్లో కొనసాగుతున్నప్పటికీ, ప్రముఖ క్రికెటర్ కోహ్లి మద్దతు కలిగిన కంపెనీ ఐపిఒ కోసం మార్కెట్లోకి రాబోతోంది. రెగ్యులేటర్ ఆందోళనల తర్వాత విరాట్ కోహ్లి మద్దతు కలిగిన 'గో డిజిట్ ఇన్సూరెన్స్' తన ఐపిఒను తీసుకొచ్చేందుకు అవసరమైన పత్రాలను మళ్లీ ఫైల్ చేసింది. ఉద్యోగుల స్టాక్ ప్లాన్‌కు సంబంధించి రెగ్యులేటరీ సమస్యలను పరిష్కరించిన తర్వాత ఈ చర్య వచ్చింది. ఈ సంస్థ ఐపిఒ ద్వారా 440 మిలియన్ డాలర్లను సమీకరించాలని నిర్ణయించింది. తాజా ఐపిఒలో 152.1 మిలియన్ డాలర్ల ఫ్రెష్ షేర్ల ఇష్యూ ఉండగా, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 109.4 మిలియన్ షేర్లను మార్కెట్లో విక్రయించనుందని ప్రాస్పెక్టస్‌లో అందించిన సమాచారం ద్వారా తెలుస్తోంది. దీనికి ముందు తొలిసారిగా గత ఆగస్టులో కంపెనీ ఐపిఒను తీసుకురావడం కోసం ప్రయత్నించింది. జనరల్ ఇన్సూరెన్స్ వ్యాపారంలో ఉన్న డిజిట్ సంస్థకు కెనడా బిలియనీర్ ప్రేమ్ వాట్సాకు చెందిన ఫెయిర్ ఫాక్స్ గ్రూప్, భారత దేశానికి చెందిన టివిఎస్ కేపిటల్ సపోర్ట్ చేస్తున్నాయి. ఉద్యోగుల స్టాక్ ప్లాన్‌లకు సంబంధించిన కొన్ని సమ్మతి సమస్యలను సెబి ప్రైవేట్ లెటర్‌లో లేవనెత్తడంతో ఈ యేడాది జనవరిలో ఐపిఒ మరో ఎదురుదెబ్బను ఎదుర్కొంది.




## హీరో మోటోకార్ప్ కొత్త సిఇఒగా నిరంజన్ గుప్తా

**ముంబై, మార్చి 31:** ప్రపంచంలోనే అతిపెద్ద మోటార్‌సైకిల్ స్కూటర్ తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ కొత్త సిఇఒను ప్రకటించింది. ప్రస్తుతం సిఎఫ్ఒగా ఉన్న నిరంజన్ గుప్తాకు ప్రమోషన్ ఇచ్చి మరీ సిఇఒగా నియమించింది. గుప్తా నియామకం 2023 మే 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారని కంపెనీ ప్రకటించింది. అయితే కొత్త సిఎఫ్ఒ ఎవరు అనేది ఇంకా ప్రకటించలేదు. ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం, హార్లే డేవిడ్‌సన్, జీరో మోటార్ సైకిల్స్ వంటి గ్లోబల్ బ్రాండ్‌లతో హీరోమోటోకార్ప్ భాగస్వామ్యంలో నిరంజన్ కీలక పాత్ర పోషించారు. గుప్తా ఏథర్ ఎనర్జీ, హెచ్ఎంసిఎల్ కొలంబియా, హెచ్ఎంసి ఎంఎం ఆటో ప్రైవేట్ లిమిటెడ్ బోర్డులలో కూడా సేవలందిస్తున్నారు. నిరంజన్ హీరో మోటోకార్ప్‌లో చేరడానికి ముందు మూడేళ్ల వేదాంతలో, 20 సంవత్సరాలు యూనిలీవర్‌లో పనిచేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.